Pubilshed from Ananthapuramu
PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 04 | సంచిక : 69 | ఆదివారం | సెప్టెంబర్ 20, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ
Vol.No : 04 | Issue No : 69 | Sunday | 20 SEPTEMBER 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



# వీరు పోలీసులా..?

## నాగరాజుకంటే ...కాట్రాజు అంటే..

- సర్కిల్ ఇన్స్పెక్టర్ కంటే కసాయివాడని అనొచ్చునేమో..!
- సాయి కృష్ణ ను చంపేశారు..
- శవాన్ని కూడా దహనం చేశారు..
- నేరం చేస్తే ఇంత కిరాతకంగా చంపుతారా..
- కస్టడీలో తనను హింసిస్తారని సిఐ నాగరాజు సిట్ పై కోర్టు కు వెళ్ళచ్చు..
- అతని హింస కు ఇతరులు చావచ్చు..
- ఇతగాడిదొ క్కడిదే ప్రాణమా..
- సామాన్యుల ప్రాణాలంటే అంత చులకనా..
- చట్టాలుండే దెందుకు చాపకింద మడిచి పెట్టుకోవడానికా..
- ఇదేమి నీతి మాలిన ధర్మం..పనికిమాలిన న్యాయం..
- ఇలాంటి అధికారికి ఏ శిక్ష వేస్తారో..
- ప్రభుత్వాలు ఇలాంటి వారిని ఏమి చేస్తాయి..
- చట్టాలు చేసే వారు ఈ క్రూర మృగాలను కఠినంగా శిక్షిస్తారా..
- ఇంత జరుగుతుంటే ఉన్నతాధికారులు ఊరికే ఉన్నారా..
- నిఘా వ్యవస్థలు నిద్ర పోయాయా..నిద్ర పోయినట్లు నటించాయా..
- టాస్క్ పోర్స్ వారి మాటేమిటి..
- డాక్టర్,యాక్టర్ ఓకే టాస్క్ పోర్స్ పుణ్యం చేసిందా..
- సింగ్ నగర్లో సానుభూతి పరులు అండ ఒకటి..
- కోటా బియ్యం కొట్టేసే వాడు , బ్రాందీ అమ్ముకునే వారు ధర్నాలు మరీను..
- అగ్ని సినిమాలో సాయి కుమారంత కవరేజ్..
- ఈ ఖాకీలను కూడా ఇలానే చేస్తే..?

(రామమోహన్ రెడ్డి) :

నవ్యాంధ్రప్రదేశ్ లో గత కొన్ని నెలల క్రితం తీవ్ర చర్చనీయాంశంగా మారి అధికార ప్రతిపక్ష పార్టీల నేతలు మధ్య జరిగిన మాటల యుద్ధం, అధికార పార్టీ కి శాంతి భద్రతల విషయంలో ఎదురైన పరిణామం,విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్ గాదె సాయికృష్ణ మొదట మిస్సింగ్ కేసు, ఆపై చంపేశాడనే ఆరోపణల నేపథ్యం లో కీలక నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబు నాయుడు సిట్ విచారణ కు ఆదేశించడం సిట్ విచారణ చేపట్టిన తర్వాత సీఐ నాగరాజు అరెస్ట్ ఆ తర్వాత జరిగిన పరిణామాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న విషయాలు చూస్తుంటే అసలు వీరు పోలీసులా నరరూప రాక్షసులా అనడం కంటే అతి క్రూరమైన మృగాల కంటే దారుణ మైన వ్యక్తులుగా పరిగణించినా తప్పేమి కాదనే భావన వ్యక్తం అవుతోంది.ఒక వ్యక్తి నేరగాడు కావచ్చు,ఆ నేరాలు సభ్య సమాజం జీర్ణించుకోలేక పోవచ్చు అయితే అందుకు చట్టం న్యాయం అనేవి ఇంకా బ్రతికే ఉన్నాయి.పూర్తిగా చచ్చిపోలేదు.ఒక వేళ న్యాయం అన్నది అంగడిలో సరుకు అయినప్పటికీ చట్టం అయిన వారికి చుట్టం అయినప్పటికీ కానీ వారికి మరణ శాసనం అన్నది ఈ భారతీయ ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఇంకా అమలులోకి రాలేనందున క్రూరంగా కొట్టి చంపే విధానాలు అనేవి అత్యంత దుర్మార్గమైనవి గా పరిగణించాల్సిన అవసరం ఎంతయినా ఉంది.ఇలా ఎందుకు చెప్పాల్సి వస్తుందంటే ఈ సమాజానికి ఎలాంటి ప్రమాదం జరగకుండా సగటు మనిషి ప్రశాంతంగా జీవించడానికి కొన్ని రక్షణ వ్యవస్థలు ఏర్పాటు కాబడీ ఉన్నాయి.వాటిలో పనిచేసే వారు కూడా మనుషులే అన్న విషయం మరువకూడదు.సమాజ భద్రత పట్ల పోలీసు శాఖ కొంత కఠిన వైఖరిని అవలబించక తప్పదు అట్లని కాటికి పంపే వైఖరి అన్నది సరైన విధానం కాదు.అయితే ప్రస్తుతం రోజు రోజుకు మలుపు తిరుగుతున్న రౌడీ షీటర్ గాదె సాయి కృష్ణ ఉదంతం యావత్ రాష్ట్ర ప్రజానీకాన్ని ఆలోచింప చేయడంతో పాటు ఖాకీలు కళ్ళు నెత్తికెక్కి కొట్టుకున్న తీరు ను చూసి కొంత భయాందోనలలు

వివరాలు 2లో..

# పశ్చాత్తాపములో కూడా పరిహాసమా..!

## ఏమిటమ్మ ఎమ్మెల్యే మిరియాల శిరీషా గారు...



- నోరు పారేసుకున్నారు అది నిజమే...
- మళ్ళీ తప్పు అనుకుని క్షమాపణలు చెప్పారు ఓకే...
- ఇందులో వైసీపీ కుట్ర ఎక్కడ ఉంది...
- ఒక సోషియల్ మీడియాలోనే కాదు... అన్ని మీడియాలలో కోడై కూస్తుంది...
- మీ తిట్ల దండకం లోకమంతా తిరుగుతూనే ఉంది...
- మీరు ఎమ్మెల్యే అన్న స్పృహ ఆ క్షణం కోల్పోయారు...
- అదే మీకు పెద్ద మైనస్ అయ్యింది...అవుతూ ఉంది...
- అడ్డతీగల ఎవరి అడ్డా అయినా.. మన అడ్డా అనుకోవాలిగా..
- అనంతబాబు వర్గమూ ఉంటుంది...
- అతనేమీ సామాన్యుడు కాదుగా...
- శవాన్నే డోర్ డెలివరీ చేసిన వాడు...
- మరి రాజకీయ పాఠశాలలో చదువులు వేరే ఉంటాయిగా శిరీషా దేవి గారు...
- లోపం మొత్తం మన మఠం లోనే ఉందటగా...
- మన మఠమే మన కొంపముంచుతున్నాడటగా
- మారండి మిరియాల శిరీషా దేవి గారు...
- ఈ మార్పు మంచిదేనా...



(రామమోహన్ రెడ్డి) :

పశ్చాతాపంకు మించిన ప్రాయశ్చిత్తం లేదు అంటారు.మనం చేసిన తప్పును తెలుసుకుని, మనస్ఫూర్తిగా బాధపడటమే (పశ్చాతాపం) అన్నిటికంటే పెద్ద శిక్ష మరియు శ్రేష్ఠమైన ప్రాయశ్చిత్తం. మనుషులుగా మనం తెలియకో, తెలిసో కొన్ని తప్పులు చేయడం సహజం. అయితే, ఆ తప్పును దాచాలని చూడకుండా, మనస్ఫూర్తిగా మన తప్పును మనం తెలుసుకోవడమే పశ్చాతాపం అయితే ఈ ప్రస్తావన ఇక్కడ ఎందుకయ్యా అంటే గత నాలుగు రోజులుగా సామాజిక మాధ్యమాలు,ప్రధాన మీడియాలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి తన సొంత పార్టీ నేతలపై అడ్డతీగల మండలంలో చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. అవన్నీ పార్టీ హైకమాండ్ దృష్టికి పోవడం తో పాటు రాష్ట్ర రాజకీయాల్లో ఒక చర్చ గా నడిచి ప్రతిపక్ష పార్టీ కి తమకు తామే ఒక ఆయుధాన్ని అందించనంత పని అయ్యింది.

2 — మిగతా :

# హెచ్-1బీ వీసాలపై అమెరికా ప్రభుత్వ నిఘా పెంపు



వాషింగ్టన్: హెచ్-1బీ వీసా దరఖాస్తులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం మరింత కఠిన పరిశీలనకు ఆదేశించింది. హెచ్-1బీ ఉద్యోగులను స్పాన్సర్ చేసే సంస్థలు గత ఏడాదిలో అమెరికా ఉద్యోగులను తొలగించాయా? భవిష్యత్తులోనూ ఇలాంటి ఉద్యోగ కోతలకు ప్రణాళికలు ఉన్నాయా? అనే అంశాలను దరఖాస్తుల పరిశీలనలో పరిగణనలోకి తీసుకోవాలని సంబంధిత శాఖలను ఆదేశించింది. అమెరికా కార్మిక, విదేశాంగ, హోంల్యాండ్ సెక్యూరిటీ శాఖలు ఇతర ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గతంలో దాఖలైన లేబర్ కండిషన్ అప్లికేషన్లను కూడా 30 రోజుల్లో సమీక్షించాలని కార్మిక శాఖను ఆదేశించారు.

2 లో..

# స్టార్టప్ లే భారత యువత సత్తాకు నిదర్శనం

## ప్రధానమంత్రి నరేంద్ర మోడి



న్యూఢిల్లీ : దేశ యువత ప్రతిభ, సామర్థ్యాలకు భారత స్టార్టప్ వ్యవస్థే నిదర్శనమని ప్రధానమంత్రి నరేంద్ర మోడి అన్నారు. ఒకప్పుడు పెద్ద నగరాలకే పరిమితమైన స్టార్టప్‌లు ప్రస్తుతం చిన్న పట్టణాలు, నగరాలకూ విస్తరించాయని తెలిపారు.

- మిగతా 2లో..

# అమిత్‌షా కు అస్వస్థత

## అధికారిక కార్యక్రమాలు రద్దు



న్యూఢిల్లీ : కేంద్ర హోం మంత్రి అమిత్ షా అనారోగ్యానికి గురవ్వడంతో కర్నాటక, మహారాష్ట్రలో అధికారిక కార్యక్రమాలు రద్దయ్యాయి.

- మిగతా 2లో..

# ఎక్కడా పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు

## సూక్ష్మ సేద్యం, ప్రకృతి సాగుకు అత్యధిక ప్రాధాన్యత

- తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ
- త్వరలో కరువు మండలాల ప్రకటన
- రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై సమీక్షలో సీఎం చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేసి... అక్టోబర్ 1న కరువు మండలాలను ప్రకటించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కరువు మండలాలను గుర్తించడంతో పాటు ఎక్కడా పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై ప్రతీ నెలా కేంద్రానికి నివేదికలు పంపించాలని నిర్దేశించారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, కరువు ప్రభావం, వ్యవసాయ-ఉద్యాన పంటల పరిస్థితి, రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులు, పంటలను కాపాడేందుకు తీసుకోవాల్సిన తక్షణ చర్యలు, తాగునీటి సరఫరాపై క్యాంపు ఆఫసులో శనివారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

2 లో

# ఇంటర్ బోర్డులో డిజిటలైజేషన్, రిటైర్మెంట్ వయోపరిమితి పెంపు

## మంత్రి లోకేశ్ నిర్ణయాలు

- లోకేశ్ నివాసంలో ఇంటర్ బోర్డు పాలకవర్గం సమావేశం
- 1978 నుంచి జారీ చేసిన ఇంటర్ సర్టిఫికెట్లను డిజిటలైజ్ చేయాలని నిర్ణయం
- ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు 60 నుంచి 62కి పెంచాలని తీర్మానం



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యారంగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా వైవిధ్యమైన సంస్కరణలకు తెరలేపారు. ఉండవల్లిలోని తన నివాసంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధ్యక్షతన జరిగిన ఇంటర్ బోర్డు 78వ పాలకవర్గ సమావేశంలో విద్యార్థుల భవిష్యత్తుతో పాటు ఉద్యోగుల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకుంటూ అనేక కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేశారు.

2 పేజీలో..



# జలపాతంలోకి దూసుకెళ్లిన కారు

## 8 మంది మృతి

భువనేశ్వర్ : కారు అదుపుతప్పి జలపాతంలోనికి దూసుకెళ్లడంతో 8 మంది మృతి చెందిన ఘోర ఘటన శనివారం మధ్యప్రదేశ్ రాష్ట్రం అగర్ మాల్వా జిల్లా నల్కేద వద్ద జరిగింది. ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లోని జయదేవ్ విహారకు చెందిన ఎనిమిది మంది ఉజ్జయిని బగళాముఖి అమ్మవారి దర్శనానికి కారులో బయలు దేరారు. మార్గంమధ్యలో వీరు ప్రయాణిస్తున్న కారు.. నల్కేద వద్ద అదుపుతప్పి జలపాతంలోకి దూసుకెళ్లింది.

2 పేజీలో..



## ఇంటర్ బోర్డులో డిజిటలైజేషన్, రిటైర్మెంట్ వయోపరిమితి పెంపు

నకిలీ సర్టిఫికెట్ల అక్రమాలకు శాశ్వతంగా ముగింపు పలకాలనే దృఢ సంకల్పంతో 1978 నుంచి జారీ చేసిన ఇంటర్మీడియట్ విద్యార్హత పత్రాలన్నింటినీ సమగ్రంగా డిజిటలైజ్ చేయాలని ప్రతిపాదించారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు ఈ రికార్డులను అత్యాధునిక 'బ్లాక్‌చైన్ టెక్నాలజీ'తో అనుసంధానించనున్నారు. విద్యా పునర్నిర్మాణంతో పాటు ఇంటర్మీడియట్ బోర్డు పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి తీపి కబురు అందిస్తూ వారి పదవీ విరమణ వయోపరిమితిని 60 సంవత్సరాల నుంచి 62 ఏళ్లకు పెంచుతూ తుది తీర్మానం చేశారు. దీనికితోడు పరీక్షల నిర్వహణ ప్రక్రియను వేగవంతం చేసే క్రమంలో ఇన్విజిలేటర్లు, మూల్యాంకనదారుల శ్రమను గుర్తించి వారు అందుకునే భత్యాలను ఏకంగా 25 శాతం వరకు పెంచే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. పరీక్షల్లో విద్యార్థుల సౌకర్యార్థం థియరీ సబ్జెక్టులకు 32 పేజీల బుక్‌లెట్లను అందించనున్నారు. మూల్యాంకనంలో ఏమాత్రం అలసత్వం వహించినా లేదా తీవ్రమైన తప్పులకు పాల్పడినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసింది.

## జలపాతంలోకి దూసుకెళ్లిన కారు

ఈ దుర్ఘటనలో ఎనిమిదిమంది మృతి చెందారు.

ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారుగా గుర్తించారు. మరణించిన వారిలో ఇద్దరు మహిళలు, ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై మధ్యప్రదేశ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## హెచ్-1బీ వీసాలపై అమెరికా ప్రభుత్వ నిఘా పెంపు

అయితే అమెరికా ఉద్యోగులను తొలగించిన సంస్థల హెచ్-1బీ దరఖాస్తులను తప్పనిసరిగా తిరస్కరించాలని ఉత్తర్వుల్లో పేర్కొనలేదు. ఉద్యోగ కోతలను దరఖాస్తుల పరిశీలనలో ఒక అంశంగా పరిగణించాలని మాత్రమే ఆదేశించారు. ఇదే సమయంలో కొన్ని హెచ్-1బీ దరఖాస్తులకు 1 లక్ష డాలర్ల చెల్లింపు నిబంధనను మరో 12 నెలలు కొనసాగిస్తూ ట్రంప్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిబంధన 2026 సెప్టెంబర్ 21 నుంచి అమల్లోకి రానుంది.

## స్టార్టప్ లే భారత యువత సత్తాకు నిదర్శనం

20 వ రోజ్‌గార్ మేళా సందర్భంగా ... శనివారం ఆయన ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన యువతను ఉద్దేశించి ప్రసంగించారు.

దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో 51 వేల మందికి పైగా యువతకు నియామక పత్రాలను అందజేశారు. భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా ఎదిగిందని, గుర్తింపు పొందిన స్టార్టప్‌లలో దాదాపు సగం టైర్-2, టైర్-3 నగరాల్లోనే ఉన్నాయని మోడి తెలిపారు. చిన్న పట్టణాల యువత సొంత ఆలోచనలతో సంస్థలను నెలకొల్పుతూ ఇతరులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు సుమారు రూ.లక్ష కోట్లతో 'ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన' ను ప్రారంభించినట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా దాదాపు రెండు కోట్ల మంది యువత తొలిసారి ఉద్యోగ రంగంలోకి ప్రవేశించే అవకాశం ఉందన్నారు. మొదటిసారి ఉద్యోగంలో చేరేవారికి రూ.15 వేల వరకు ప్రోత్సాహకం అందించడంతో పాటు కొత్త ఉద్యోగాలను సృష్టించే సంస్థలకు కూడా ప్రోత్సాహకాలు ఉంటాయని వివరించారు. కొత్తగా ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరే వారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకుని సేవలందించాలని ప్రధాని సూచించారు. నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవడం, నైపుణ్యాలను పెంచుకోవడం, సాంకేతికతను అందిపుచ్చుకోవడం అవసరమన్నారు. ఇందుకోసం 'మిషన్ కర్మయోగి' ను రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే 1.70 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు 'ఐగాట్ కర్మయోగి' వేదికలో చేరారని, కొత్త ఉద్యోగుల కోసం 'కర్మయోగి ప్రారంభ్' కార్యక్రమాన్ని సిద్ధం చేసినట్లు మోడి వెల్లడించారు.

## అమిత్‌షా కు అస్వస్థత

షెడ్యూల్ ప్రకారం శనివారం ఆయన కర్నాటకలోని హుబ్బళ్లిలో రూ.700 కోట్లతో నిర్మించిన కేఎల్ఈ జగద్గురు గంగాధర్ మహాస్వామిగళు మూరుసావిరమఠ్ మెడికల్ కళాశాల నూతన భవనంతోపాటు, 1,200 పడకల కేఎల్ఈ హాస్పిటల్ అండ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్‌ను ప్రారంభించాల్సి ఉంది. ఈ క్రమంలో, శుక్రవారం రాత్రే ఆయన హుబ్బళ్లిలోని హోటల్‌కు చేరుకున్నారు. అక్కడ అస్వస్థతకు గురికావడంతో డాక్టర్ల సూచన మేరకు కార్యక్రమానికి హాజరుకాకుండా హోటల్‌లోనే ఉండిపోయారు. అమిత్ షా గైర్హాజరైన నేపథ్యంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్నాటక వైద్య విద్యాశాఖ మంత్రి శరణ్ ప్రకాశ్ పాటిల్, మాజీ సిఎం బసవరాజ్ బొమ్మై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కేఎల్‌సీ సొసైటీ ఛైర్మన్, రాజ్యసభ మాజీ ఎంపీ ప్రభాకర్ కోరే మాట్లాడుతూ ... ఈ చరిత్రాత్మక కార్యక్రమానికి అమిత్ షా హాజరు కావాల్సి ఉన్నప్పటికీ.. ఆరోగ్య కారణాల రీత్యా దూరంగా ఉన్నారని వెల్లడించారు. ఇక ... వైద్యుల సూచన మేరకు విశ్రాంతి కోసం అమిత్ షా హుబ్బళ్లి నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. కొల్హాపూర్ పర్యటన కూడా రద్దు చేశారు.

# పశ్చాత్తాపములో కూడా పరిహాసమా...!

**"కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన ।మా కర్మఫలహేతుర్భూః మా తే సంగో?స్త్వ అకర్మణి"**

**కర్మలోనే అధికారం:** మన కర్తవ్యాన్ని, బాధ్యతను శ్రద్ధగా నిర్వర్తించడం మాత్రమే మన చేతిలో ఉంటుంది.ఫలితం మీద నియంత్రణ లేదు: ఆ పని వల్ల వచ్చే ఫలితం మన అజంషీలో ఉండదు, కాబట్టి ఫలితాన్ని ఆశించి పని చేయకూడదని గీతలో చెప్పబడింది. సరిగ్గా ఇక్కడ కూడా ఎమ్మెల్యే ఆ గీతను అనుసరించి ఉంటే పలితం అనేది దానంతట అదే వచ్చేది.కానీ ఆమె ,ఆమె భార్య భర్త మఠం విజయ్ భాస్కర్ వ్యవహారం సొంత పార్టీ లోనే కింది స్థాయి కార్యకర్తలకు ఇబ్బందిగా మారడంతో పార్టీ పెద్దల దృష్టికి తీసుక వెళ్ళడం జరిగింది.అది జీర్ణించుకోలేని ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది.అయితే జరిగిన తప్పిదాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం లో బాగంగా మీడియా వేదికగా తాను క్షమాపణలు కోరడం ఉత్తమ సంస్కారం.అయితే తాను చేసిన వ్యాఖ్యలు ప్రతిపక్ష పార్టీ వక్రీకరించి కొన్ని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయించారని అనడంలోనే ఆమె వ్యవహార శైలి పై సొంత పార్టీలోనే అంతర్గత చర్చలు నడుస్తూ ఉన్నాయి.ఆమె అన్నది నిజం...తప్పు ఒప్పుకుని క్షమాపణలు చెప్పడం వరకు పర్వాలేదు కానీ అడ్డతీగల మండలంలో వైసీపీ బహిష్కృత ఎమ్మెల్సీ అనంతబాబు,మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి వర్గీయులు ద్వారా కొన్ని వర్గాలుగా విడిపోయి ఉన్నాయనేది రాజకీయ పరమైన అంశం.దానికి టీడీపీ కార్యకర్తలకు ముడిపెట్టడం అనేది ఇక్కడ ఇప్పుడు కొత్త చర్చకు దారితీస్తుంది. భవిష్యత్ లో పోలవరం జిల్లా రెండు నియోజక వర్గాలుగా విభజన జరిగితే ఇంకో నియోజక వర్గంలో కూడా వెనుకబడిన తరగతి వర్గానికే సీటు కేటాయింపు అనేది ఖాయం.అయితే ప్రస్తుత ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి తీరు వలన టీడీపీ అధిష్టానం కూడా ఇంకో సీటు కేటాయింపు లో ఆలోచన ధోరణి లో మార్పు రావడం సహజం అన్న వాదన వినిపిస్తోంది.

అదియును కాక ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి భర్త మఠం విజయ్ భాస్కర్ అక్కడి వైసీపీ నాయకులతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండి కొన్ని రకాల్ వ్యాపార లావాదేవీలు , కాంట్రాక్టు పనులు,ఇతర విషయాలలో కలిసి మెలిసి చేస్తున్నట్లు కూడా అక్కడ ప్రచారం జోరుగా సాగుతోంది.ఈ నేపథ్యంలో వైసీపీ కి చెందిన వారి జాబితా పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుక వెళ్ళడం జరిగినట్లు కింది స్థాయి కార్యకర్తలు చెప్పుక వస్తున్నారు.

ఇంకో ముఖ్యమైన విషయం ఏమిటంటే ఎమ్మెల్సీ అనంతబాబు ప్రస్తుతం జైలులో ఉండటం మూలం వైసీపీ క్యాడర్ లో కొంత నిరుత్సాహం ఉందనేది అక్కడి ప్రజల ద్వారా తెలుస్తోంది. అనంతబాబు డ్రైవర్ సుబ్రమణ్యం ను హత్యచేసి డోర్ డెలివరీ కేసులో లోపల ఉన్నా ఆయన క్యాడర్ గురించి కంగారు పడే ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి నిజంగా అనంతబాబు శవాన్ని డోర్ డెలివరీ చేయకుండా ఉండి ఉంటే పోలవరం జిల్లాలో రాజకీయ పరమైన విషయాలలో గట్టి పోటీ ఇచ్చే అవకాశాలు లేకపోలేదన్నది యదార్థం.ఇవన్నీ తెలిసి కూడా కూటమి ప్రభుత్వంకు సొంత పార్టీలో వేరు కుంపట్లు,కూటమిలో భాగస్వామ్య పక్షం నుంచి అంతర్గత విభేదాలు లోలోపల ఉన్నాయనేది జగమెరిగిన సత్యం.ఎప్పుడు అంతర్గత విభేదాలు బగ్గుమంటాయో తెలియని వైచిత్రి ఉన్న ఈ తరుణంలో మొదటి సారీ ఎమ్మెల్యే అయిన మిరియాల శిరీషా దేవి తన రాజకీయ భవిష్యత్ కోసం ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉండగా ఇలా తమకు తానే ఇలా నోరు పారేసుకోవడం సరైన పద్దతి కాదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.అయితే ఇప్పుడు ఆమె తన వ్యాఖ్యల పట్ల దిద్దుబాటు చర్యలు చేపట్టినది మంచి శుభపరిణామం అయినా భవిష్యత్ రాజకీయాలు ఎలా ఉండబోతున్నాయనేది స్థానిక సమరం తర్వాత పలితం వెల్లడి అయ్యే అవకాశాలు ఉన్నాయని మేధావి వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# వీరు పోలీసులా..?

చోటుచేసుకుంటున్నాయని చెప్పక తప్పడం లేదు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలలోకి వెళితే...ఒళ్ళు గగుర్పాటు చెందే విషయాలు బహిర్గతం అవుతున్నాయి. విజయవాడ కృష్ణలంక మాజీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.ఎస్.వి.వి. నాగరాజు ప్రస్తుతం తీవ్రమైన కస్టోడియల్ మరణం , హత్యారోపణల కేసుల్లో ప్రధాన ముద్దాయిగా ఉన్నారు. గాదె సాయికృష్ణ అనే యువకుడిని అక్రమంగా నిర్బంధించి, చిత్రహింసలు పెట్టి హత్య చేశారనే ఆరోపణలపై జూన్ 2026లో నాగరాజును పోలీస్ శాఖ సస్పెండ్ చేసి, అనంతరం అరెస్ట్ చేసింది. ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) 2026 సెప్టెంబరులో కీలక నివేదికను వెల్లడించింది. సాయికృష్ణ మరణం పోలీస్ స్టేషన్‌లో జరగలేదని, కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని రాణిగారితోటలోని ఒక పాడుబడిన బంగ్లాలో సీఐ నాగరాజు మరియు ఇతర సిబ్బంది సాయికృష్ణను దారుణంగా చిత్రహింసలు పెట్టి చంపినట్లు సిట్ తేల్చింది.ఈ ఘాతుకాన్ని కప్పిపుచ్చడానికి కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లోని సిసిటివి ఫుటేజీలు, హార్డ్ డిస్క్‌లను మే 1 నుండి జూన్ 1 మధ్య కాలానికి గాను డిలీట్ చేసి మార్చారని దర్యాప్తులో వెల్లడైంది. మృతదేహాన్ని కూడా మాయం చేశారనే ఆరోపణలు ఉన్నాయి.సాక్ష్యాలను మాయం చేసేందుకు, మృతుడి కుటుంబ సభ్యులు హైకోర్టులో వేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను వెనక్కి తీసుకునేలా బెదిరించేందుకు మధ్యవర్తిగా వ్యవహరించిన రియల్ ఎస్టేట్ వ్యాపారి సురేష్‌ను (ఏ4) కూడా పోలీసులు ఇటీవల అరెస్ట్ చేశారు .సాయికృష్ణ కేసుతో పాటు, క్రాంతి కుమార్ అనే మరో యువకుడు ఆత్మహత్య చేసుకుంటూ తీసుకున్న సెల్ఫీ వీడియోలో సీఐ నాగరాజు వేధింపులే కారణమని పేర్కొనడంతో, నాగరాజుపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ మరియు ఆత్మహత్యకు ప్రేరేపించినందుకు అదనంగా మరో కేసు నమోదైంది.ప్రస్తుతం మాజీ సీఐ నాగరాజు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో జుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

అయితే సిట్ (SIT) కోర్టుకు సమర్పించిన తాజా రిమాండ్ రిపోర్ట్ ప్రకారం, కేసును తప్పుదోవ పట్టించడానికి నిందితులు చేసిన తీవ్రమైన ప్రయత్నాలు వెలుగులోకి వచ్చాయి. మే 31న, సీఐ నాగరాజు ఆదేశాల మేరకు ఏ4 నిందితుడైన సురేశ్, కృష్ణలంక పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి సాయికృష్ణ మేనమామ (ముళ్ళపూడి నవరంగ్) ఇంటికి వెళ్ళి హైకోర్టులో వేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను వెనక్కి తీసుకుంటే భారీ మొత్తంలో పరిహారం (డబ్బు) ఇస్తామని బాధితుడి కుటుంబానికి ఆఫర్ చేశాడని. అయితే, సాయికృష్ణ కుటుంబ సభ్యులు ఆ ప్రతిపాదనను మరియు డబ్బును పూర్తిగా తిరస్కరించారని సిట్ తన నివేదికలో పేర్కొంది.

అంతకు ముందు మే 12-13 మధ్య అర్ధరాత్రి సమయంలో సాయికృష్ణ చనిపోగా, అతని మృతదేహాన్ని ఒక దుప్పటిలో చుట్టి, మోటార్ సైకిల్‌పై 'స్వర్గపురి' శ్మశానవాటికకు తరలించి . సీఐ నాగరాజు, అశోక్, సురేశ్‌లు శవం పూర్తిగా బూడిదయ్యే వరకు శ్మశానంలోనే ఉండి కాల్చేశారని ,మే 18న ఆధారాలు ఏమైనా మిగిలాయేమో చూడటానికి సురేశ్ మళ్లీ శ్మశానానికి వెళ్లారని నేడు లొంగిపోయిన సురేశ్ ద్వారా ఈ కేసులో కొత్త కోణాన్ని సిట్ తన దర్యాప్తు నివేదిక ను కోర్టుకు సమర్పించగా నిందితుడు సురేష్ కు సెప్టెంబర్ 24 వరకు జుడీషియల్ రిమాండ్‌కు పంపడంతో, అతనిని ప్రస్తుతం నూజివీడు జైలుకు తరలించారు.

ఇప్పటివరకు సాయికృష్ణ మృతదేహం ఆనవాళ్లు లేవని భావించిన సిట్ అధికారులకు విజయవాడలోని 'స్వర్గపురి' శ్మశానవాటికను క్షుణ్ణంగా పరిశీలించగా సాయికృష్ణ మృతదేహాన్ని రహస్యంగా దహనం చేయడానికి ఉపయోగించిన సిమెంట్ ప్లాట్‌ఫామ్ నంబర్ 16 ను సిట్ గుర్తించింది. అక్కడ లభించిన బూడిద, ఎముకల ముక్కలను స్వాధీనం చేసుకుని, తదుపరి ల్యాబ్ పరీక్షల కోసం పంపినట్లు తెలుస్తోంది.దర్యాప్తును తప్పుదోవ పట్టించేందుకు ఏ4 సురేశ్ తన మొబైల్ ఫోన్‌ను సైతం పూర్తిగా నాశనం చేసి పరారయ్యాడని కోర్టుకు సిట్ నివేదిక ఇచ్చినట్లు వివరించారు.అయితే కీలక నిందితుడు ఏ4 సురేశ్ సెప్టెంబర్ 17న లొంగిపోయిన తర్వాత, శనివారం కోర్టుకు సమర్పించిన రిమాండ్ నివేదికలో సిట్ తన పాత దర్యాప్తు కథనాన్ని మార్చింది.



గతంలో సాయికృష్ణ కృష్ణలంక పోలీస్ స్టేషన్ లోపలే మరణించాడని భావించగా, తాజా నివేదిక ప్రకారం సీఐ నాగరాజు, హెడ్ కానిస్టేబుళ్లు అశోక్, నానిలు సాయికృష్ణను పోలీస్ స్టేషన్ ఆవరణలో కాకుండా కృష్ణలంకలోని ఒక పాడుబడిన/ఖాళీ భవనంలో ఉంచి విచక్షణారహితంగా కొట్టారని, ఆ హింస భరించలేకే అతను అక్కడే మరణించాడని సిట్ స్పష్టం చేసింది.దీంతో సాయికృష్ణ కేసులో కీలక సాక్ష్యాలు సిట్ కు లభించినట్లయిందని అనుకోవాలి. సాయికృష్ణ కేసు కేవలం ఖాకీల వరకే పరిమితం కాకుండా ఇదొక రాజకీయ పరమైన అంశంగా మారడం ఇదే సిఐ నాగరాజు కు సంబంధించి మరో మరణం కూడా బైటికి రావడం పెను దుమారం రేపిన క్రాంతి కుమార్ కేసు తో నాగరాజు మరియు అతని నేరమయ సామ్రాజ్యం లో పాలు పంచుకున్న వారికి మరింత ఉచ్చుబిగిస్తోందని చెప్పాలి.

రౌడీషీటర్ అయిన గాదె సాయికృష్ణ ను మే 6, 2026 న మార్కాపురం నుండి టాస్క్‌ఫోర్స్ మరియు కృష్ణలంక పోలీసులు విజయవాడకు తీసుకువచ్చారు. సీఐ నాగరాజు ఆధ్వర్యంలో సాయికృష్ణను కోర్టులో ప్రవేశపెట్టకుండా, పోలీస్ స్టేషన్‌లో కాకుండా ఒక పాడుబడిన భవనంలో అక్రమంగా నిర్బంధించి తీవ్రంగా కస్టోడియల్ టార్చర్ (మూడో డిగ్రీ) చేసినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం నిర్ధారించింది.ఆ సంఘటన అలా ఉండగానే ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకుడు పేరుపోగు వెంకటేశ్వరరావు కుమారుడైన పేరుపోగు క్రాంతి కుమార్ అనే దళిత యువకుడి బలవన్మరణం ఈ కేసులో అత్యంత తీవ్రమైన మలుపుగా మారింది.క్రాంతి కుమార్ పురుగుల మందు తాగే ముందు రికార్డ్ చేసిన సెల్ఫీ వీడియో సోషల్ మీడియాలో కలకలం రేపింది. "నా చావుకు కృష్ణలంక సీఐ నాగరాజే కారణం. నేను మాదిగ సామాజిక వర్గానికి చెందడమే నేను చేసిన తప్పు. మూడు నెలలుగా నన్ను వేటాడి, వెంటాడి మరీ కొడుతున్నారు, తీవ్రంగా వేధిస్తున్నారు. నేనిక బతకలేను" అని క్రాంతి కుమార్ ఆ వీడియోలో కన్నీళ్లతో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ సూసైడ్ వీడియో ఆధారంగా జూలై 2026 లో పోలీసులు సీఐ నాగరాజుపై కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో మరో కొత్త కేసు నమోదు చేశారు. ఆయనపై ఆత్మహత్యకు ప్రేరేపించడం తో పాటు తీవ్రమైన ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద సెక్షన్లు జోడించి, ఆయన్ను ఈ కేసులో ఏ1 గా చేర్చారు.అయితే క్రాంతి కుమార్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు, ఆ సూసైడ్ వీడియో యొక్క డిజిటల్ విశ్వసనీయతను నిరూపించడానికి దానిని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (ఎఫ్ఎస్ఎల్) కు పంపించారు.క్రాంతి కుమార్ భార్య ప్రభావతి పోలీసులకు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో, తన భర్తను స్టేషన్‌కు పిలిచిన ప్రతిసారీ తాళ్లతో చేతులు కట్టి, ఒళ్లంతా కుళ్లబొడిచి తీవ్రంగా హింసించేవారని ఆరోపించారు. ఇవన్నీ కూడా గాదె సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసులో సీఐ నాగరాజుకు కుడిభుజంగా వ్యవహరించిన ప్రైవేట్ వ్యక్తి సురేశ్ (ఏ4) లొంగుబాటు తర్వాత సిట్ విచారణ వేగవంతమైంది.సాయికృష్ణ పోలీసుల టార్చర్‌కు చనిపోయిన తర్వాత, ఆ శవాన్ని విజయవాడ దాటించి రహస్య శ్మశానవాటికలో దహనం చేయడంలో, దానికి సంబంధించిన ఖర్చులను మరియు ఆధారాలను నడిపించడంలో సురేశ్ ప్రధాన సూత్రధారి అని సిట్ నిర్ధారించింది. సురేష్ అరెస్ట్ తర్వాత సిట్ అధికారులు కృష్ణలంక పరిధిలో సీఐ నాగరాజు చేసిన సెటిల్‌మెంట్లు, అక్రమ వసూళ్ల డబ్బు అంతా సురేశ్ ఖాతాల ద్వారానే చేతులు మారినట్లు గుర్తించింది. దీనిపై సురేశ్ బ్యాంక్ ఖాతాలను, కాల్ డేటాను అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు

అలాగే కృష్ణలంక సీఐగా పనిచేసిన కాలంలో నాగరాజు పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు, భూ దందాలకు మరియు సెటిల్‌మెంట్లకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి:ప్రాథమిక నివేదికల ప్రకారం, కోనసీమ ప్రాంతంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు చోట్ల నాగరాజు పేరిట, అతని బినామీల పేరిట దాదాపు ?100 కోట్ల విలువైన అక్రమ ఆస్తులు ఉన్నట్లు సమాచారం లభించినట్లు గా తెలుస్తోంది. బాధితులను బెదిరించి వసూలు చేసిన లంచాలు, సివిల్ సెటిల్‌మెంట్ల డబ్బును ఏ4 సురేశ్ ద్వారా రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లోకి మరియు ఇతర ఆస్తుల్లోకి నాగరాజు మళ్లించినట్లు యాంటీ కరప్షన్ బ్యూరో మరియు సిట్ సంయుక్తంగా ఆధారాలు సేకరిస్తున్నాయి.

దానితో పాటు క్రాంతి కుమార్ కేసులో ప్రభుత్వం కదలికదళిత యువకుడు క్రాంతి కుమార్ సీఐ వేధింపుల వల్లే ఆత్మహత్య చేసుకున్నాడనే దానికి బలమైన సాక్ష్యంగా ఉన్న సెల్ఫీ వీడియో ల్యాబ్ నివేదిక కోసం పోలీసులు వేచి చూస్తున్నారు. ఈ కేసులో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నిబంధనల ప్రకారం బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆర్థిక ఉపశమనం మరియు న్యాయ సహాయం అందించే ప్రక్రియ కూడా పరిశీలనలో ఉంది.ప్రస్తుతం ప్రధాన నిందితుడైన మాజీ సీఐ నాగరాజు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉండగా, దర్యాప్తు సంస్థలు డిజిటల్ సాక్ష్యాలు (డిలీట్ చేసిన ఫోటోలు, సీసీటీవీ ఫుటేజ్) రికవరీ చేయడంపై దృష్టి పెట్టాయి.

ఇక్కడ ప్రధానంగా చర్చకి దారి తీస్తున్న విషయాలు చూస్తే ఈ నేరగాళ్ళు తాము సుద్ద పూసలమని నిందితుడైన సీఐ నాగరాజును కేవలం రాజమండ్రి జైలులోనే విచారించాలని, ఆ ప్రక్రియను పూర్తిగా వీడియో, ఆడియో రికార్డింగ్ చేయాలని ఆదేశించేలా హైకోర్టు తీర్పు వచ్చేలా చేసుకొనగా దీనివల్ల నేరం జరిగిన ప్రదేశంలో సాక్ష్యాల సేకరణ కష్టమవుతుందని సిట్ భావించి దీనిపై సిట్ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సుప్రీం కోర్టు హైకోర్టు నిబంధనలను సడలిస్తూ, సీఐ నాగరాజును 7 రోజుల పాటు సిట్ కస్టడీకి అప్పగిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది.ఆ విచారణ జూలై చివరి వారంలో నాగరాజును రాజమండ్రి జైలు నుండి విజయవాడలోని సిట్ విచారణ కేంద్రానికి తరలించి, నేరం జరిగిన ప్రదేశాలకు తీసుకెళ్లి సుదీర్ఘంగా ప్రశ్నించగా అనేక సాక్ష్యాలు లభ్యమైనట్లు సిట్ అధికారుల ద్వారా స్పష్టం అవుతోంది.

అయితే ఈ కేసులో సీఐ నాగరాజుతో పాటు మరికొంతమంది పోలీసు సిబ్బంది, ప్రైవేట్ వ్యక్తుల పాత్రను సిట్ గుర్తించి కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు నాని, అశోక్ మరో ఇద్దరు కానిస్టేబుళ్లు, ఒక హోంగార్డు, మరియు తప్పుడు సర్టిఫికెట్ ఇచ్చిన ఒక వైద్యుడిని సిట్ ఇప్పటికే అరెస్ట్ చేసింది.సీఐ నాగరాజుకు అత్యంత సన్నిహితుడు, ఆర్థిక లావాదేవీలు చూసే సురేశ్ ( కోసం సిట్

లుకౌట్ నోటీసులు జారీ చేయగా, అతను సెప్టెంబర్ 17, 2026 న సిట్ అధికారుల ఎదుట లొంగిపోయాడు. సాయికృష్ణ మృతదేహాన్ని మాయం చేయడంలో, బాధితుడి కుటుంబంతో సెటిల్‌మెంట్ మాట్లాడటంలో ఇతనే కీలక పాత్ర పోషించినట్లు దర్యాప్తులో తేలింది.ఇదిలా ఉండగా నగర పోలీస్ కమిషనర్ పర్యవేక్షణ లేకుండా కాలు కదపని టాస్క్ పోర్స్ అధికారులు కూడా గాదె సాయి కృష్ణ మార్కాపురం నుంచి విజయవాడకు తీసుకువచ్చేందుకు సహకరించిన సంగతి తెలిసిందే.అయితే ఇంత మంది పాత్ర ఉన్నా సిట్ అధికారులు కొందరిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు.కానీ మొదటి నుంచి వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి,ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నట్లు టాస్క్ ఫోర్స్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని వారిని కూడా ఎందుకు అరెస్ట్ చేయలేదన్న భిన్నమైన ప్రశ్నలు తలెత్తున్నాయి.

ఇవన్నీ ఒక ఎత్తయితే నిందితుడు సి ఐ నాగరాజు అరెస్ట్ సందర్భంగా సింగ్ నగర్లో సానుభూతి పరులు ముసుగులో నాగరాజు అండగా నిలబడి నిరసన వ్యక్తం చేసి అక్కడ మీడియా కవరేజ్ ని నాగరాజు కు అనుకూలంగా మలుచుకునేందుకు అనేక రకాలుగా కష్ట పడ్డ అక్రమ రేషన్ రవాణా దారుడు,మద్యం బాటిళ్లతో మాయలు చేయాలని చూసిన వారి పై లోతైన విచారణ చేయాలని ప్రజల డిమాండ్ కూడా ఉంది. అక్రమ రేషన్ వ్యవహారం లో కోటా బియ్యం కొట్టేసి కోటి రూపాయల చిన్నోడిపై నగర కమిషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయనే ఆరోపణలు లేకపోలేదు.ఆ రేషన్ మాఫియా తో కానిస్టేబుల్ అశోక్ సత్సంబంధాలు పెట్టుకుని సీఐ నాగరాజు కు వాటాలు ఇప్పిస్తూ కృష్ణలంక ఏరియా నుంచి ఆటోలు లారీలలో రేషన్ తరలింపు కు మార్గం సుగమం చేశారన్న ఆరోపణలు బోలెడు వచ్చినా ఆదిశగా సిట్ అధికారులు వారిపై కూడా నిఘా ఉంచారని తెలుస్తోంది. త్వరలో వారి భరతం పట్టేందుకు సిట్ సిద్ధమైనట్లు తెలుస్తోంది.

# ఎక్కడా పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు

కరువు మండలాల గుర్తింపు ప్రక్రియలో భాగంగా ఆరు శాఖల నుంచి అందే సమాచారాన్ని పరిగణనలోకి తీసుకుని...వర్షపాతం, పంటల సాగు పరిస్థితి, భూగర్భ జలాలు, నేలలో తేమ శాతం, శాటిలైట్ చిత్రాలు, జలాశయాల్లో నీటి నిల్వలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలిస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

**513 మండలాల్లో కరువు ఛాయలు :** 2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ప్రాథమిక అంచనా ప్రకారం మొత్తం 513 మండలాల్లో కరువు నెలకొందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. వీటిలో 268 మండలాల్లో పరిస్థితి తీవ్రంగాను, 245 మండలాల్లో మోస్తరుగా ఉందన్నారు. కరువు పరిస్థితులపై క్షేత్రస్థాయి పరిశీలనను వ్యవసాయ శాఖ చేపడుతుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ల మార్గదర్శకత్వంలో క్షేత్ర స్థాయి బృందాలు పంట నష్టం, దిగుబడి నష్టాన్ని పరిశీలిస్తాయని, అనంతరం వ్యవసాయ శాఖ క్షేత్ర పరిశీలన నివేదికను జిల్లా కలెక్టర్లకు సమర్పిస్తుందని చెప్పారు. కరువు ప్రతిపాదనలను రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శాఖకు జిల్లా కలెక్టర్లు సమర్పించాల్సి ఉంటుందన్నారు. దీనికి సెప్టెంబర్ 24 చివరి తేదీగా నిర్ణయించినట్టు వెల్లడించారు. ఈ ప్రతిపాదనలను సెప్టెంబర్ 29న రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశంలో పరిశీలిస్తారని తెలిపారు.



**ఉద్యాన పంటలపై ఎల్‌నినో ప్రభావం :** ఉద్యాన పంటలు కాడటానికి ఇప్పటికే రూ.190 కోట్లు కేటాయించామని, వాటికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సమీక్షలో సీఎం అన్నారు. వర్షాభావ పరిస్థితులతో పాటు ఎల్‌నినో ప్రభావాన్ని కూడా అధికారులు వివరించారు. రాష్ట్రంలోని 21 జిల్లాల్లో 1,357 =ాఖల పరిధిలో ఉన్న పంటలు హై రిస్క్ కేటగిరీలో ఉన్నాయన్నారు. ఎల్‌నినోతో 17,916 హెక్టార్లలోని నారింజ, బత్తాయి, మామిడి, ఎర్ర మిరప, ఉల్లి, కూరగాయల పంటలు ప్రభావితం కానున్నాయని తెలిపారు. నీటి లభ్యత తగ్గుతున్న పరిస్థితుల్లో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణాన్ని కాపాడేందుకు మైక్రో ఇరిగేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ (ఏపీఎంఐపీ) కింద రైతులకు సంబంధించిన నాలుగు కీలక సేవలను 'మన మిత్ర' వాట్సప్ గవర్నెన్స్ కింద అందుబాటులోకి తెచ్చినట్టు చెప్పారు. సూక్ష్మ సేద్యంతో పాటు ప్రకృతి సేద్యం వైపు రైతులను మళ్లించేలా చూడాలని సీఎం నిర్దేశించారు.

**తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు :** రాష్ట్రంలో ఎక్కడా తాగునీటికి ప్రజలు ఇబ్బందిపడకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. తాగునీటికి బోర్లపైన ఆధారపడే ప్రాంతాలకు అవసరమైతే అదనంగా ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించేలా చూడాలన్నారు. విశాఖ తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటి నుంచే కార్యాచరణ చేపట్టాలన్నారు. ఇంజినీర్లు, కాంట్రాక్టర్లతో అత్యవసర సమావేశం నిర్వహించి విశాఖ తాగునీటి సరఫరా సంబంధిత పనులు చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. విశాఖ సమీపంలోని రిజర్వాయర్లు నింపేందుకు యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టే అవకాశాలను పరిశీలించాలన్నారు. మేఘాద్రిగడ్డకు పోలవరం ఎల్ఎంసీ నుంచి ప్యాకేజీ నెం.8 కింద పైపులైన్ ద్వారా నీటిని తరలించే పనుల్లో వేగం పెంచాలన్నారు. విశాఖ నగరానికి మరో 2 నెలలకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

## ఆయుర్వేదం ఒక వైద్య విధానమే కాదు

# అది ఒక అమృతధార

**ఆరోగ్య ఆంధ్ర నిర్మాణానికి ప్రాచీన విజ్ఞాన సంపద**

**ప్రతిఒక్కరూ ఆయుర్వేదం విశిష్టతను గుర్తించాలి**

**దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి**

**ఘనంగా 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:

ఆయుర్వేదం కేవలం ఒక వైద్య విధానం మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అందించే భారతదేశ ప్రాచీన విజ్ఞాన సంపద అని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర నిర్మాణానికి ఇది ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు.11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఆయుష్ శాఖ, డా. ఎన్ఆర్ఎస్ ప్రభుత్వ ఆయుర్వేదిక్ కళాశాల, డా. ఏఎల్ ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రి, జిల్లా ఆయుష్ విభాగం, అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ వద్ద ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా ఆరోగ్యకర భవితకు ఆయుర్వేదం ఇతివృత్తంతో ఏర్పాటుచేసిన ర్యాలీని కలెక్టర్ లక్ష్మీశ.. డా. ఎన్ఆర్ఎస్ ప్రభుత్వ ఆయుర్వేదిక్ కళాశాల ప్రిన్సిపల్ టి.బుల్లయ్య, డా. ఏఎల్ ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రి సూపరింటెండెంట్ పి.జగదీష్ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో వేల సంవత్సరాలుగా ఆయుర్వేదానికి ప్రత్యేక స్థానం ఉందని.. ఆయుర్వేద ప్రాథమిక సూత్రం సమగ్ర ఆరోగ్య సంరక్షణకు మార్గదర్శకంగా నిలుస్తోందని తెలిపారు. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స అందించడంతో పాటు, వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, సమతుల్య ఆహారం, క్రమబద్ధమైన జీవనశైలి, ప్రకృతితో అనుసంధానంగా జీవించడం వంటి అంశాలకు ఆయుర్వేదం ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో ఆరోగ్య పరిరక్షణపై ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం



ఉందని.. దుష్పరిణామాలు లేని ఆయుర్వేదంలోని ఆరోగ్య సంరక్షణ సూత్రాలు, ఆహార నియమాలు వంటి అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించవచ్చన్నారు. ఆరోగ్యవంతమైన ప్రజలు.. ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది అని, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ఆయుర్వేదం వంటి భారతీయ ప్రాచీన వైద్య విజ్ఞాన సంపదకు తగిన ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని.. ఇందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఆయుష్ అధికారి డా. వై.రత్న ప్రియదర్శిని, ఆయుర్వేద ఆసుపత్రుల సీనియర్ వైద్యాధికారులు, యూజీ, పీజీ విద్యార్థులు, సిబ్బంది, ఎన్టీఆర్ జిల్లా ఆయుష్ విభాగం వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన కళాకారులకీ త్వరలోనే ఐడీ కార్డులు అందిస్తాం: మంత్రి కందుల దుర్గేష్

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఏపీలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.ఏపీ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో శనివారం మహాకవి, పద్మభూషణ్ బోయి భీమన్న జయంతి వేడుకలు ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని పింగ ళి వెంకయ్య సమావేశ మందిరంలో అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్ర మానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కందుల దుర్గేష్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కలెక్టరేట్‌కు విచ్చే సి న మంత్రిలకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమ ప్రారం భంలో కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బోయి భీమన్న జీవిత ఛాయాచిత్రమాలికను మంత్రి దుర్గేష్ పరిశీలించారు. అనంతరం వేదికపై జ్యోతి ప్రజ్వలన చేసి, బోయి భీమన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.వేడుకలో భాగంగా లో గుంటూరు జిల్లాకు చెందిన ప్రముఖ రచయిత, సాహితీవేత్త భూసురపల్లి వెంకటేశ్వర్లుని 'బోయి భీమన్న అవార్డు-2026'తో పురస్కరించారు. ఆయనకు జ్ఞాపిక, శాలువాతో పాటు రూ. 2,00,000 నగదు పారితోషికం చెక్కును మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా అందజేసి ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లా డుతూ.."మహాకవి బోయి భీమన్న భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన రచనల ద్వారా అమరుడయ్యారు, ప్రాతఃస్మరణీయుడిగా నిలిచారు. ఆయన కవితాధోరణికి, ఉదాత్త భావజాలానికి నిజమైన అర్థాంగి, సర్వస్వం ఆయన సతీమణి హైమావతి. భీమన్న రచనలు సమాజంలో ఎంతో స్ఫృహను, చైతన్యాన్ని రగిలించాయి.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి పూర్తిగా కట్టుబడి ఉంది. నేటి తరానికి మహామహుల రచనలను అందించి సామాజిక వికాసానికి దోహదపడతాం. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో చర్చించి, ప్రస్తుతం తెలంగాణలో ఉన్న భీమన్న కళాపీఠాన్ని ఆంధ్రప్రదేశ్ లోని రాజమహేంద్రవరంలో ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకుంటాం. సాంస్కృతిక శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎస్ ఎస్ రావత్ తో మాట్లాడి అర్హులైన ప్రతి కళాకారునికి గుర్తింపు కార్డులు ఇప్పిస్తాం అన్నారు.. భాషా సాంస్కృతిక శాఖ పనితీరును శ్రీకృష్ణదేవరాయల భువనవిజయంలోని అష్టదిగ్గజాలతో పోల్చవచ్చని మంత్రి దుర్గేష్ చమత్కరించారు.బోయి భీమన్న సతీమణి బోయి హైమావతి మాట్లాడుతూ.. భీమన్న జయంతి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, మంత్రి దుర్గేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి దుర్గేష్ ప్రసంగ శైలిని, వాగ్ధాటిని ఈ సందర్భంగా ఆమె ప్రశంసించారు.

## అన్నప్రసాదం వడ్డిస్తున్న సింగ్ నగర్ ట్రాఫిక్ సిఐ ప్రభాకర్

**గణపతి కటాక్షం ప్రజలందరిపై ఉండాలి**

**శ్రీలక్ష్మి గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ సేవలపై ప్రశంసలు**



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

రాష్ట్ర ప్రజలకు గణపతి కటాక్షం ఉండాలని సింగ్ నగర్ ట్రాఫిక్ సిఐ ప్రభాకర్ అన్నారు. సెంట్రల్ నియోజకవర్గం 64వ డివిజన్ కండ్రికలో శ్రీ లక్ష్మీగణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో గణపతి మహోత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నారు.వినాయక చవితి నవరాత్రులు 6వ రోజు శనివారం శ్రీలక్ష్మి గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆర్గనైజర్ కాకోలు రవికుమార్ వరలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగ్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిఐ ఎం ప్రభాకర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ ఆర్గనైజర్ కాకోలు రవికుమార్, సభ్యులు సీఐ ప్రభాకర్ కు ఘన స్వాగతం పలికారు.అనంతరం కమిటీ సభ్యులతో కలసి ఘననాధునికి పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గణపతి ఉత్సవాలలో ప్రతిరోజు భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని కొనియాడారు. ప్రజలందరికీ గణపతి కటాక్షం ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ



కార్యక్రమంలో శ్రీలక్ష్మీదేవి ఫ్రెండ్స్ సర్కిల్ నిర్వాహకుడు కె. రవికుమార్, వరలక్ష్మి దంపతులతొ పాటు, సభ్యులు అల్లు మహేష్, పొలిశెట్టి చంద్ర శేఖర్, పల్లెల రవి, అల్లు నరేంద్ర,తోట సత్యనారాయణ,తోట వెంకట ప్రసాద్,పట్టేంశెట్టి నాగమణి,ఇ.హరికృష్ణ రెడ్డి,కె. హర్ష సాయి, కోమరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా కొత్తపేట ప్రధాన రహదారి నిర్మాణం

**రూ.55లక్షలతో నూతన రహదారి నిర్మాణం పనులు పరిశీలించిన మండలి వెంకట్రామ్**

**ఆరు గ్రామాల ప్రజలకు ప్రయోజనకరం ఈ రోడ్డు**

**ఎమ్మెల్యేకు ధన్యవాదములు తెలిపిన గ్రామ ప్రజలు**



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

చిరకాల స్వప్నం సాకారం అవుతోంది. సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న ప్రధాన రహదారి కళ్ళ ముందే పటిష్టవంతంగా నిర్మాణం జరుగుతోంది. అవనిగడ్డ శివారు కొత్తపేట ప్రజలు చిరకాలంగా కోరుకుంటున్న ప్రధాన రహ దారి నిర్మాణం కూటమి ప్రభు త్వం సాకారం చేసింది. రైతుల కు ముఖ్యంగా మోదుమూడి, అశ్వారావుపాలెం, కొత్తపేట, రామకోటిపురం, తిప్పపాలెం, రామచంద్రాపురం గ్రామాల ప్రజలకు ఈ రహదారి ప్రయోజనకరంగా ఉంటుంది. అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా మంజూరు చేసిన నాబార్డ్ నిధులు రూ.55లక్షలతో కొత్తపేటలోని స్వర్ణ గ్రామ కార్యాలయం వద్ద నుంచి కోడూరు ఆర్.అండ్.బీ రోడ్డు వరకూ నూతన ప్రధాన రహదారి నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. పంచాయతీరాజ్ ప్రాజెక్టు విభాగం డీఈఈ బీ.రవీంద్ర పర్యవేక్షణలో 484 మీటర్లు పొడవు 3.75 మీటర్లు వెడల్పుతో నాణ్యతా ప్రమాణాలతో నూతన ప్రధాన రహదారి నిర్మాణం పనులు దాదాపుగా పూర్తి కావచ్చాయి. ఈ సందర్భంగా శనివారం రోడ్డు నిర్మాణ పనులను నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలతో రహదారి నిర్మిస్తున్న పంచాయతీరాజ్ ప్రాజెక్టు విభాగం అధికారులను అభినందించారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో నియోజకవర్గంలో పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రధాన రహదారుల నిర్మాణం విస్తృత స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధికి, కనీసం మరమ్మతులకు కూడా నోచుకోని అనేక ప్రధాన రహదారులు, గ్రామీణ రహదారులను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అభివృద్ధి చేశారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంజూరు చేసిన గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ నియోజకవర్గంలో



పల్లె పండుగ-1 ద్వారా సీసీ రోడ్లు, పల్లె పండుగ-2 నిధులు, సాస్కి నిధులు, పీ.ఎం.జీ.ఎస్.వై. నిధులతో నూతన తారు రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. తాజాగా వీబీజీ-రాంజీ పథకం ద్వారా టీ.కొత్తపాలెం ప్రధాన రహదారికి నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. పల్లె పండుగ-3 ద్వారా రైతులకు అవసరమైన డొంక రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ బొప్పన భాను, గ్రామ పెద్దలు అన్నపరెడ్డి నాగ చెంచయ్య మాట్లాడుతూ కూటమి ప్రభు త్వంలో తమ గ్రామ ప్రజల సుదీర్ఘ కాల సమస్యను పరిష్కారం చేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదుకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు (చిన్నా), పంచాయతీరాజ్ ప్రాజెక్టు విభాగం డీఈఈ బీ.రవీంద్ర, నీటి సంఘం అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, జనసేన పార్టీ నాయకులు గరికపాటి శ్రీనివాసరావు, గరికపాటి హరిబాబు, యలవర్తి ఆది, దివి శ్రీను, యలవర్తి వాసు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 27న ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం

- జిల్లా పర్యాటక వైభవాన్ని చాటేందుకు యువతకు ప్రత్యేక అవకాశం
- విద్యార్థులు, యువత సృజనాత్మకతకు ప్రత్యేక వేదిక: జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 27వ తేదీ ఆదివారం ఎన్టీఆర్ జిల్లాలో ఘనంగా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ స్మృతి వనం, జిల్లా కలెక్టరేట్, రాఘవయ్య పార్క్‌లలో వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధిని ప్రోత్సహించడంతో పాటు విద్యార్థులు, యువతను పర్యాటక కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొనడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ కళారూపాల్లో తమ ప్రతిభను ప్రదర్శించేందుకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. సెప్టెంబర్ 24న ప్రతిభా ఎంపిక:సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ వస్త్రధారణ, ఇతర ప్రదర్శనల్లో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న విద్యార్థులు సెప్టెంబర్ 24వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు డా. బి.ఆర్. అంబేద్కర్ స్మృతి వనం వద్ద నిర్వహించే ఎంపిక కార్యక్రమానికి హాజరై తమ ప్రతిభను ప్రదర్శించాలని కోరారు. ఎంపిక కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన వారికి సెప్టెంబర్ 27న నిర్వహించే ప్రపంచ పర్యాటక దినోత్సవ ప్రధాన కార్యక్రమంలో ప్రదర్శనకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పర్యాటక ప్రాంతాలు, చారిత్రక ప్రదేశాలు, సాంస్కృతిక వారసత్వానికి సంబంధించిన చిత్రాలు, కళాఖండాలు, సంప్రదాయ వస్తువులు, పర్యాటక సమాచారాన్ని QR కోడ్‌లతో కూడిన స్టాళ్ల రూపంలో ప్రదర్శించేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులు, సంస్థలు పాల్గొనవచ్చని తెలిపారు.ఎన్టీఆర్ జిల్లా సంప్రదాయ ఆహార సంస్కృతిని ప్రోత్సహించే విధంగా సంప్రదాయ వంటకాల స్టాళ్లను ఏర్పాటు చేసి సందర్శకులకు పరిచయం చేసేందుకు ఆసక్తి ఉన్నవారు కూడా పాల్గొనవచ్చని జిల్లా పర్యాటక అధికారి డా. కొల్లేటి రమేష్ తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధిలో యువత, విద్యార్థులు, స్థానిక సమాజం భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా జిల్లాలోని ఆధ్యాత్మిక, చారిత్రక, సాంస్కృతిక, వారసత్వ పర్యాటక ప్రాంతాలకు మరింత ప్రచారం కల్పించవచ్చని పేర్కొన్నారు.



**పాలకాయతిప్ప తీరంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న అవనిగడ్డ టీడీపీ ఇంచార్జ్ విక్కుర్తి**

## సముద్ర తీరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

పర్యాటక ప్రాముఖ్యత కలిగిన సముద్ర తీర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం కోడూరు మండల పరిధిలోని పాలకాయతిప్ప సముద్రతీరంలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులతో కలిసి బీచ్ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం



లోని కూటమి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు, స్వచ్ఛతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పరిసరాల పరిశుభ్రత కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, పౌరులందరూ భాగస్వాములైనప్పుడే పరిపూర్ణ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కల నెరవేరుతుందని పేర్కొన్నారు.సముద్ర తీరాలు పరిశుభ్రంగా ఉంటేనే పర్యాటకం అభివృద్ధి చెంది, స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. చిన్నతనం నుంచే విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగా హన కల్పించడం ద్వారా స్వచ్ఛతపై బాధ్యతాయుతమైన భావన పెంపొందుతుందని తెలిపారు. నియోజకవర్గంలో స్వచ్ఛ భారత్ స్ఫూర్తిని ప్రతి గ్రామానికి తీసుకెళ్తామని విక్కుర్తి శ్రీనివాసరావు అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లంబోదర యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు



**గణనాధుని దర్శించుకుని మండలి వెంకట్రామ్ పూజలు**

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

కోడూరు ప్రధాన కూడలిలో లంబోదర యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం కమిటీ ప్రతినిధుల ఆహ్వానం మేరకు నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి గణనాధుని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు ఆయనను సత్కరించారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న యువకులను వెంకట్రామ్ అభినందించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన జరిగింది. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, సొసైటీ చైర్మన్ పూతబోయిన కరుణ కుమార్, జనసేన జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, మాజీ డీసీ వైస్ చైర్మన్ కాగిత రామారావు, పార్టీ నాయకులు బచ్చు వెంకటేష్, అప్పికట్ల వినోద్, బడే సాయిబాబు, బడే కృష్ణ, యలవర్తి చంటి, పరిసే వెంకటేశ్వరరావు, యలవర్తి ఆది, పెద్ద సంఖ్యలో జనసేన కార్యకర్తలు, యువకులు, కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పశ్చిమ నియోజకవర్గంలో ఘనంగా గణేష్ చతుర్థి వేడుకలు

**వినాయక మండపాలను సందర్శించిన ప్రముఖ బిల్డర్ పెద్ది రమేష్**



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో గణేష్ చతుర్థి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినా య క విగ్రహాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు, భజ నలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను జరుపుకుంటున్నారు.ఈ క్రమంలో శనివారం ప్రముఖ బిల్డర్ పెద్ది రమేష్ పశ్చిమ నియోజకవర్గంలోని పలు వినాయక చవితి పందిళ్లను విస్తృతంగా సందర్శించారు. ఆయా మండపాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నిర్వాహకులు, భక్తులతో మాట్లాడి ఉత్సవాల ఏర్పాట్లను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పెద్ది రమేష్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి నెలకొనాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు.పలు వినాయక మండపాల నిర్వాహకులు పెద్ది రమేష్‌ను సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. ఆయన వెంట స్థానిక నాయకులు, నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం

- స్వచ్ఛాంధ్రతో చెత్త నుంచి సంపద సృష్టికి ప్రాధాన్యం
- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

పరిశుభ్రమైన పరిసరాలతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు గ్రామంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు స్టీల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. మన ఇల్లు, కార్యాలయాన్ని శుభ్రంగా ఉంచుకున్నట్లే గ్రామాలు, పట్టణాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రోడ్లపై చెత్త పేరుకుపోయే వరకు వేచి చూడకుండా తమ పరిసరాలను



స్వచ్ఛంగా ఉంచేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**డ్రైనేజీల్లో చెత్త వేయొద్దు**

డ్రైనేజీల్లో చెత్త వేయడం వల్ల మురుగునీరు నిలిచి దోమలు వృద్ధి చెందడంతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్సకు ఖర్చు చేయడం కంటే ముందుగానే పరిశుభ్రత పాటించడం ఉత్తమమని సూచించారు.

**ప్లాస్టిక్ నియంత్రణతో పర్యావరణ పరిరక్షణ**

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పారేయకుండా తగిన విధంగా నిర్వహించాలని సూచించారు. మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని కోరారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండటంతో పాటు గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రజలు బాధ్యత తీసుకోవాలని అన్నారు.

**చెత్త నుంచి సంపద సృష్టి**

సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, ప్లాస్టిక్, గాజు, కాగితం వంటి వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ద్వారా చెత్తను సంపదగా మార్చవచ్చని ఎమ్మెల్యే వివరించారు. చెత్త నుంచి విద్యుత్, గ్యాస్, సేంద్రియ ఎరువుల తయారీని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాలకు అవసరమైన పరికరాలు, వనరులు అందిస్తూ పరిశుభ్రతను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. చెత్తను కిలోల వారీగా సేకరించి, వేరు చేసి, పునర్వినియోగం చేసే అలవాటును ప్రజలు పెంపొందించుకోవాలని సూచించారు. "పరిశుభ్రమైన ఇల్లు మాత్రమే కాదు, పరిశుభ్రమైన ఊరు కూడా మనందరి బాధ్యత" అని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు.

# ముందస్తు పరీక్షలతో వ్యాధులపై విజయం

-సేవా సంకల్ప అభియాన్‌లో గ్రామీణులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు





**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా ఆగిరిపల్లి మండలంలోని కొత్త ఈదర , నెక్కలం గొల్లగూడెం, కిష్టవరం గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. కొత్త ఎదారలో ఈదర ప్రాథమిక వైద్యశాల వైద్యులు డాక్టర్ నరేంద్ర కృష్ణ, డాక్టర్ జ్ఞాన సందీప్ ఆధ్వర్యంలో, నెక్కలం గొల్లగూడెంలో ఆగిరిపల్లి ప్రాథమిక వైద్యశాల వైద్యులు డాక్టర్ టీనా, డాక్టర్ మహిత ఆధ్వర్యంలో, కిష్టవరంలో సగ్గూరు ప్రాథమిక వైద్యశాల వైద్యులు డాక్టర్ మంజులాదేవి, డాక్టర్ సంధ్య ప్రియ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరాల్లో రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, క్యాన్సర్ తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వ్యాధుల నివారణ, ముందస్తు గుర్తింపు, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో వైద్యశాల సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. అనంతరం ఆరోగ్య పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు.

## లింగపాలెంలో వీఆర్ఏలు 4 రోజులుగా రిలే నిరాహార దీక్ష.

-తమ న్యాయమైన కోరిక తీర్చాలని డిమాండ్.

**ప్రజాభూమి ప్రతినిధి-లింగపాలెం.**

ఏలూరు జిల్లా లింగపాలెం మండలం మండల ప్రధాన కేంద్రం తాసిల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏలు నాలుగు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేపట్టారు.వీఆర్ఏలను ప్రమోషన్ పద్ధతిలో తీసుకోవాలి 26,000గా స్కేలుగా పెంచాలి నామినేలుగా పనిచేస్తున్న వీఆర్ఏలను పర్మినెంట్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తింపు ఇవ్వాలి పార్ట్ టైం జాబ్ గా చెప్పారు. ప్రస్తుతం 24 పనిచేస్తున్న సరైన గుర్తింపు లేదని, అయినా చాలి చాలని జీతాలతో కాలం వెల్లబోస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.మాకు వేతనాలు సరిలేక మా కుటుంబాలు పోషించుకోలేని విధంగా ఉన్నామన్నారు.కావున మా డిమాండ్లను పరిశీలించి మాకు 26,000 స్కేల్ను పెంచాలని మేము కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనియెడల మా రాష్ట్ర సిఐటియు నాయకుల ఆదేశాల అనుసారం విధులనుండి బహిష్కరించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## పరిశుభ్ర గ్రామాలతోనే ప్రజారోగ్యం

సగ్గూరులో రోడ్లు ఊడ్చిన మంత్రి పార్థసారథి

తాగునీటికి ప్రతి నియోజకవర్గానికి రూ.కోటి

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**



స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సగ్గూరు గ్రామంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి స్వయంగా రోడ్లు ఊడ్చి, మొక్కలు నాటి ప్రజలతో పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని, పారిశుధ్య సిబ్బంది అన్ని వర్గాల నివాస ప్రాంతాల్లో సమానంగా సేవలందించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి చెత్తను సేకరణ వాహనాలకు అందించాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. తాగునీటి ఇబ్బందులు ఉన్న ప్రాంతాల్లో సరఫరా కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రూ.కోటి కేటాయించారని తెలిపారు. పట్టిసీమ, పోలవరం ప్రాజెక్టుల ద్వారా నీటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. సబ్‌కలెక్టర్ బి.వినూత్న మాట్లాడుతూ పారిశుధ్య సమస్యలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తే పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎం ఆర్ ఓ పివిన్వి ప్రసాద్, ఎంపీడీవో అబ్దుల్ సలాం, ఖాజావలి, హౌసింగ్ ఏఈ సుందర్, తెదేపా మండల అధ్యక్షుడు నకనబోయిన వేణు, పామర్తి నరసింహారావు మరియు మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛతతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం

- అంకంపాలెంలో 'స్వచ్ఛతా హీ సేవా' - స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు.
- పారిశుధ్య కార్మికుల సమస్యలు తెలుసుకున్న డీడీఓ కె. సురేష్‌కుమార్.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

ఆత్రేయపురం మండలం అంకంపాలెం గ్రామంలో శుక్రవారం 'స్వచ్ఛతా హీ సేవా'తో పాటు 'స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తపేట డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి (డీడీఓ) కె. సురేష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. స్వచ్ఛత అనేది ఒక రోజు నిర్వహించే కార్యక్రమం మాత్రమే కాకుండా, ప్రతి రోజు పాటించాల్సిన జీవన విధానంగా మారాలని సూచించారు. ఇళ్లు, వీధులు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజలు అధికంగా వినియోగించే ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగించి పరిశుభ్రత చర్యలు నిర్వహించారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లోనే పారవేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

అనంతరం డీడీఓ కె. సురేష్‌కుమార్ పారిశుధ్య కార్మికులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ నిరంతరం కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన, ఆరోగ్య



కరమైన గ్రామాలను నిర్మించగలమని ఆయన అన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యం, సురక్షిత తాగునీటి వినియోగం, వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు స్వచ్ఛత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. తదనంతరం గ్రామస్థులతో కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెత్తను వేరు చేసి పారవేయడం, ఇతరులకు కూడా స్వచ్ఛతపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గ్రామంలో సంచరిస్తున్న 'స్వచ్ఛ రథం' పనితీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కోనసీమ డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్‌చైర్మన్ కరుటూరి నరసింహారావు, ఎంపీడీఓ పి.వి.ఆర్.కె. రాజు, డిప్యూటీ ఎంపీడీఓ కె. రమేష్‌బాబు, జిల్లా పంచాయతీ వనరుల వ్యక్తి (రిసోర్స్ పర్సన్) యు. చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి డి. భాను సత్యప్రకాశ్, గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ ఖాదర్ జిలానీ, గ్రామ సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవేకు వ్యతిరేకంగా రైతుల ధర్నా

**ఎకరాకు 40 నుంచి 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్.**

**ప్రజా భూమి ప్రతినిధి-లింగపాలెం**

లింగపాలెం మండలం ఆసన్నగూడెం గ్రామంలో గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వ్యతిరేకంగా రైతుల ధర్నా,ఎకరాకు రూ.40 నుంచి 50 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ భూమికి భూమి ఇవ్వాలని రైతుల విజ్ఞప్తితోటలకు వెళ్లేందుకు సర్వీస్ రోడ్లు, మార్గాలు ఏర్పాటు చేయాలని కోరిన రైతులు లింగపాలెం మండలం ఆసన్నగూడెం గ్రామంలో గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి సంబంధించి రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆసన్నగూడెం, వేములపల్లి, ముడిచెర్ల గ్రామాలకు చెందిన రైతులు శనివారం ఆసన్నగూడెం గ్రామంలో ధర్నా నిర్వహించి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఖరగ్‌పూర్ నుంచి అమరావతి మీదుగా వెళ్లే గ్రీన్‌ఫీల్డ్ హైవే తమ గ్రామాల పరిధి నుంచి వెళ్తుందని తెలుస్తోందని రైతులు తెలిపారు. ఇప్పటికే తమ వద్ద ఉన్న కొద్దిపాటి వ్యవసాయ భూముల్లో పామాయిల్, కోకో, కొబ్బరి, వరి, తదితర పంటలను సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నామని చెప్పారు ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రపోజల్ మ్యాప్ మారిస్తే బాగుంటుందని రైతులు తెలియపరిచారు.అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, అయితే తమ జీవనాధారమైన వ్యవసాయ భూములను ప్రభుత్వం సేకరిస్తే తమ కుటుంబాల జీవనోపాధి దెబ్బతింటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. భూములు సేకరించే పరిస్థితిలో రైతులకు ఎకరాకు రూ.40 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రత్యామ్నాయంగా భూమికి భూమి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వేములపల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ లేదా స్టేట్ ఫారెస్ట్ భూముల్లో సాగు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ సమస్యను పరిశీలించి న్యాయం చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు తాము అడ్డం కాదని, అయితే రైతుల జీవనాధారాన్ని కాపాడే విధంగా నష్టపరిహారం, ప్రత్యామ్నాయ భూమి విషయంలో న్యాయం చేయాలని కోరారు.అదేవిధంగా గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం పూర్తయిన తర్వాత తమ తోటలు, వ్యవసాయ భూములకు వెళ్లేందుకు సరైన మార్గాలు లేకపోతే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రేచర్ల గ్రామం సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం కారణంగా రైతులు తమ తోటలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని ఉదాహరణగా ప్రస్తావించారు.

అలాంటి పరిస్థితి తమ గ్రామాల్లో ఏర్పడకుండా హైవే నిర్మాణంలోనే రైతుల తోటలు, పొలాలకు వెళ్లేందుకు సర్వీస్ రోడ్లు, అవసరమైన రాకపోకల మార్గాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.తమ భూములు, జీవనోపాధి విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తుందని ఆశిస్తున్నామని రైతులు తెలిపారు.

## మంత్రి నిమ్మలకు అమెరికా ఆహ్వానం

- ఏపిటిఏకి ఆహ్వానించిన సుభాష్
- సానుకూలంగా స్పందించిన మంత్రి నిమ్మల

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

సెప్టెంబర్ 24, 25 తేదీల్లో అమెరికాలోని చార్లెట్ నగరంలో జరగనున్న అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (ఏపిటిఏ) 18వ వార్షికోత్సవానికి రావాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందజేశారు.ప్రముఖ పారిశ్రామికవేత్త రావూరి రంగారావు కుమారుడు, పాలకొల్లుకు చెందిన ప్రవాసాంధ్రుడు రావూరి చినబాబు సోదరుడు, ప్రముఖ వ్యాపారవేత్త, హీరో ఆటోమొబైల్ డీలర్ రావూరి పవన్ సుభాష్ మంత్రిని ఆహ్వానించారు.ఈ సందర్భంగా రావూరి పవన్ సుభాష్ కార్యక్రమాలను మంత్రికి వివరించారు. అమెరికాలో స్థిరపడిన సుభాష్ వ్యాపార రంగంలోనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని తెలిపారు. విద్య, వైద్య, సాంస్కృతిక రంగాల్లో పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించడం, స్టెమ్ సెల్ డోనర్ ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించడం, సంకురాత్రి ఫౌండేషన్ వంటి సేవా సంస్థలకు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.ఆహ్వానం అందుకున్న మంత్రి నిమ్మల సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



# కరువు మండలాల ప్రకటనలో జాప్యమెందుకు?

- రైతులకు ఎరువులు, సాగునీరు తక్షణమే అందించాలి: జగ్గిరెడ్డి.
- ఆక్వా రైతుల సమస్యలు, నిత్యావసర ధరలపై ప్రభుత్వ చర్యలు కోరిన వైఎస్సార్‌సీపీ.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కరువు ప్రభావిత మండలాలను వెంటనే ప్రకటించి రైతులకు ఉపశమన చర్యలు చేపట్టాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలోని వైఎస్సార్‌సీపీ క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ నాయకుడు చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం అనేక సమస్యలను ఎదుర్కొంటోందని, రైతులకు అవసరమైన సమయంలో ప్రభుత్వ సహాయం అందడం లేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వ అధికారిక వర్షపాత గణాంకాల ప్రకారం జూన్ 1 నుంచి సెప్టెంబర్ 18 వరకు రాష్ట్రంలో సాధారణం కంటే 50 శాతం వర్షపాతం లోటు నమోదైందని, కోనసీమ జిల్లాలో 41.9 శాతం లోటు నమోదైన నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు అత్యవసర చర్యలు అవసరమని అన్నారు.

**కరువు మండలాలను వెంటనే ప్రకటించాలి**

వర్షాభావ పరిస్థితులు తీవ్రంగా ఉన్న ప్రాంతాలను శాస్త్రీయంగా గుర్తించి కరువు మండలాలుగా ప్రకటించాలని జగ్గిరెడ్డి కోరారు. అలా చేస్తే అర్హులైన రైతులకు పంట రుణాల రీషెడ్యూల్, పంట నష్టపరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా వంటి ప్రభుత్వ ప్రయోజనాలు అందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వర్షపాతం, పంటల పరిస్థితి, సాగునీటి లభ్యత, పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి ఆలస్యం లేకుండా ఉపశమన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

**యూరియా కొరత నివారించాలి**

జిల్లాలో యూరియా, ఇతర ఎరువుల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. వరి, కొబ్బరి, కంద, కోకో, కూరగాయలు, పశుగ్రాస పంటలు సాగు చేస్తున్న చిన్న, సన్నకారు రైతులకు అవసరమైన మేర ఎరువులు అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రభుత్వ విక్రయ కేంద్రాల వద్ద రైతులు గంటల తరబడి వేచి ఉండే పరిస్థితి లేకుండా మండలాల వారీగా సరఫరా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. రైతులకు ప్రకటించిన అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద సకాలంలో ఆర్థిక సహాయం అందించడంతో పాటు, పంట నష్టాలు ఎదురైన ప్రాంతాల్లో అదనపు సహాయ చర్యలు చేపట్టాలని కోరారు.

**చివరి ఆయకట్టుకు సాగునీరు అందాలి**

ఖరీఫ్ సీజన్‌లో కాలువల చివరి ఆయకట్టు భూముల వరకు సాగునీరు చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాలువల నిర్వహణ, పూడికతీత పనులు, నీటి పంపిణీలో ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో చివరి భూముల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సాగునీటి పనుల్లో నాణ్యత, ఖర్చులు, బిల్లుల చెల్లింపుల్లో పూర్తి పారదర్శకత పాటించాలని కోరారు.

**ఆక్వా రైతులకు ఊరట కల్పించాలి**

ఆక్వా రంగంలో ఫీడ్, విద్యుత్, మందులు తదితర ఇన్‌పుట్ ఖర్చులు పెరగడంతో రైతులపై ఆర్థిక భారం అధికమైందని జగ్గిరెడ్డి అన్నారు.



రొయ్యల మార్కెట్ ధరలు, ఉత్పత్తి వ్యయం, ఫీడ్ ధరలపై ప్రభుత్వం రైతు సంఘాలతో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

**ఇసుక, మద్యం అక్రమాలపై చర్యలు**

జిల్లాలో ఇసుక సరఫరా, తవ్వకాలు, మద్యం విక్రయాల్లో నిబంధనల అమలుపై ప్రభుత్వం కఠిన పర్యవేక్షణ చేపట్టాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి స్వయంగా జిల్లాకు వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీల అమలును క్షేత్రస్థాయిలో సమీక్షించాలని డిమాండ్ చేశారు.

**నిత్యావసర ధరలపై పర్యవేక్షణ అవసరం**

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారిక ధరల పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి వినియోగదారులకు ఉపశమనం కల్పించాలని కోరారు. రైతులకు ఎరువులు, సాగునీరు, పంటల బీమా, రుణాల ఉపశమనం, ఇన్‌పుట్ సబ్సిడీ వంటి ప్రయోజనాలు సకాలంలో అందించడంతో పాటు, కరువు పరిస్థితులపై తక్షణ సమీక్ష నిర్వహించి అవసరమైన ప్రాంతాల్లో సహాయక చర్యలు ప్రకటించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

# పెన్షన్ దరఖాస్తుల గడువు పొడిగించాలి : సిపిఐ

ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు

ప్రభుత్వ పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే వారికి మరో కొద్ది రోజులు గడువు పెంచి అవకాశం కల్పించాలని సిపిఐ ప్రభుత్వాన్ని కోరింది. శనివారం వేలేరుపాడు సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం పిట్టా ప్రసాద్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో, సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము మాట్లాడుతూ, వేలేరుపాడు మండల పరిధిలో అర్హత కలిగిన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులు పెన్షన్ కోసం దంఖాస్తు చేసుకునే గడువును పొడిగించాలని కోరారు. వివిధ కారణాల వల్ల పలువురు ఇప్పటివరకు దరఖాస్తులు సమర్పించుకోలేకపోయారని చాలామంది వృద్ధులకి



వయసు ఎక్కువగా ఉన్నప్పటికీ అవగాహన లోపం వలన ఆధార్లో వయసు తక్కువగా ఉండటం వల్ల అలాగే వారు వయస్సు నిర్ధారణ చేసుకోవడానికి అప్పట్లో చదువుకోక పోవటం డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్లు లేకపోవడం వలన చాలామంది వృద్ధులు పెన్షన్ కి దూరం అవుతా ఉన్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేసి, ఎవరైతే వృద్ధులు ఉన్నారో వారిని స్థానిక ఎమ్మార్వో వీఆర్వోల శాత సర్టిఫికెట్ ఇప్పించి, వృద్ధులకి పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే భర్త వదిలేసినటువంటి ఒంటరి మహిళలు ఏ గిరిజన ప్రాంతాల్లో పెద్దమనుషుల పంచాయతీ ద్వారా గా చాలా మంది విడిపోయినటువంటి పరిస్థితి ఉంది అయితే వారు పెన్షన్ కి దరఖాస్తు చేసుకోవాలంటే తప్పనిసరిగా కోర్టుల ద్వారా పొందినటువంటి విడాకులు అడుగుతా ఉన్నారు కాబట్టి, వారికి కూడా ప్రభుత్వం ఎమ్మార్వో,వీఆర్వో ద్వారా గ్రామంలో ఉన్నటువంటి పెద్దమనుషుల సాక్షాలతో సర్టిఫికెట్ ఇచ్చి వారికి కూడా ఫంక్షను వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అలాగే . ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆధార్, బ్యాంకు వివరాలు, ఇతర ధృవపత్రాలు సమకూర్చుకోవడానికి సమయం పడుతోంది . గడువు తక్కువగా ఉండటంతో అర్హులైన వారు పెన్షన్ ప్రయోజనాన్ని కోల్పోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించేలా దరఖాస్తుల స్వీకరణ గడువును మరికొద్ది రోజులు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పోలవరం నియోజకవర్గ కార్యదర్శి కారం దారయ్య,నాయకులు కరటం వెంకటేశ్వరావు,సోడే ప్రసాద్, కురిమెళ్ళ వెంకటేశ్వరరావు, బంధం అర్జున్, తెల్ల మహేష్, పండ హుస్సేన్, తోడం మారయ్య,తోడం జోగారావు, సీతయ్య,సరియం నాగులు పాల్గొన్నారు.

# 150 ఏళ్లుగా వరదలకు గ్రామ ప్రజలకు రక్షణ కల్పిస్తున్న చేగొండి వారి పెద్ద పెంకుటిల్లు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పూర్వకాలం నుంచి అనగా గత 150 సంవత్సరాల నుంచి ఏటా గోదావరి వరదలు వచ్చినప్పుడు చుట్టుపక్కల ప్రజలకు ఎంతో రక్షణగా నిలుస్తోంది పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం మండలం దొడ్డిపట్ల గ్రామంలోని మామిడి తోట లో గల స్వర్గీయ చేగొండి బ్రహ్మయ్య అనే పెద్ద గారి పెంకుటిల్లు .పూర్వకాలంలో ఏటి గట్లు బాగా బలహీనంగా ఉండడంతో ఏటా వర్షాకాలం వచ్చినప్పుడల్లా గోదావరి పొంగి ఓకే పోవడంతో దొడ్డిపట్ల మెయిన్ రోడ్డు అవతల కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం ఏరియా మామిడి తోట ప్రాంతం బాగా పల్లంగా ఉండడంతో చాలా ఇల్లు మునిగిపోయి ఇళ్లలోకి నీరు చేరేదని, ఆ సమయంలో ఈ ఇల్లు బాగా ఉపయోగపడేదని పలువురు అంటున్నారు. ముఖ్యంగా 1986 వరదల్లో కూడా చాలా బాగా ఈ చుట్టుపక్క ప్రాంత ప్రజలకు ఉపయోగపడిందని ప్రజలు చెప్తున్నారు. మామిడి తోటలో వరదలకు తట్టుకునే పెద్ద ఎత్తేన అతి పెద్ద ఇల్లు ఇది ఒక్కటే కావడం , ఏవైనా గ్రామ సమస్యలు వచ్చినప్పుడు ప్రజలకు మంచి చెడ్డలు వివరించి తీర్పు చెప్పడం తో బ్రహ్మయ్యను అప్పట్లో 'పెద్ద 'గా ఆ గ్రామస్తులు సంబోధించేవారు. ఈ పెద్ద పెంకుటిల్లు గోదావరి ఏటిగట్టు పక్కనే 150 సంవత్సరాల క్రితం నిర్మించారు. ఈ ఇల్లు చుట్టుపక్కల ఇండ్ల కంటే అత్యంత ఎత్తైన పురాతన పెంకుటిల్లు కావడంతో ఏటా గోదావరి వరదలు వచ్చినప్పుడు అన్ని ఇండ్లలోకి నీరు చేరినప్ప టకి ఈ ఇంట్లోకి మాత్రం వచ్చేది



కాదు. దీంతో గోదావరి వరదలు వచ్చినప్పుడు పూర్వకాలంలో అన్ని ఇండ్ల నుంచి ప్రజలు ఇక్కడకు వచ్చి వరద తీసే వరకు తలదాచుకునేవారని ఆ ప్రాంత ప్రజలు తెలిపారు. బ్రహ్మయ్య కుమారుడు వెంకట సత్యనారాయణ ఈ ఇల్లు స్వరూపం మార్చుకూడదనే ఉద్దేశంతో కొత్త భవనానికి అయ్యే ఖర్చు అయినప్పటికీ ఈ పెంకుటిల్లుకు లక్ష లాది రూపాయలు వ్యయం చేసి చెక్కు చెదర కుండా సంరక్షిస్తున్నారు. సత్యనారాయణ కుమారులు బాబ్జి, రాంబాబు, కేశవ కూడా తండ్రికి సహకరిస్తూ ఇంటిని సంరక్షిస్తున్నారు. ఇప్పటికీ పెద్ద పెద్ద వరదలు వచ్చిన సమయంలో ఇంటి చుట్టుపక్క ప్రాంత ప్రజలకు ఎంతో రక్షణగా నిలుస్తున్న పెద్దగారిల్లు మామిడి తోటలో ఉండడం పట్ల ఆ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## 'సంకల్ప అభియాన్'లో భాగంగా ఈదర పీహెచ్‌సీలో మెగా వైద్య శిబిరం

**క్యాన్సర్, నేత్ర, దంత పరీక్షలతో పాటు ఉచిత వైద్య సేవలు**



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని 'సంకల్ప అభియాన్'లో భాగంగా మంగళవారం ఈదర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యులు డాక్టర్ నరేంద్ర కృష్ణ, డాక్టర్ జ్ఞాన సందీప్ తెలిపారు. ఏలూరులోని ఆశ్రమం ఆసుపత్రికి చెందిన నిపుణులైన వైద్యులు శిబిరంలో సేవలు అందిస్తారని తెలిపారు. మహిళలకు సంబంధించిన వైద్య పరీక్షలు, స్కానింగ్, ఎక్స్‌రే, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతో పాటు దంత, నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మానసిక వైద్యులు అందుబాటులో ఉండి అవసరమైన వారికి వైద్య సేవలు, మందులు అందిస్తారని, సాధారణ వ్యాధులకు వైద్యం చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఆగిరిపల్లి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు.

ప్రజా భూమి ప్రతినిధి-చాట్రాయి.

వ్యక్తులు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది, కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటే సమాజం, తద్వారా దేశం ఆరోగ్యంగా ఉంటుందని నూజివీడు నియోజక వర్గ తెలుగు రైతు అధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాస రావు అన్నారు.శనివారం చాట్రాయి మండలం, చనుబండ సచివాలయం 2 వద్ద, ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు జరిగే "సేవా సంకల్ప్ అభియాన్"పేరుతో ఉచిత వైద్య శిబిరం హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో, బుర్రి శ్రీకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం




లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మోరంపూడి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య పరిరక్షణ కు జాగ్రత్తలు తీసుకోవాలని మోరంపూడి కోరారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందని మోరంపూడి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కందుల కృష్ణ, నక్కరాము, డాక్టర్ దుర్గా ప్రసాద్, మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, నక్కా రత్నారావు, గవర వెంకటేశ్వర రావు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

### కాజులూరు కళాశాలలో

# డ్రగ్స్ వద్దు..మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు

## - కాకినాడ ఈగల్ టీం విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

కాజులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. ఎస్ . శ్రీనివాస్ ఆధ్వర్యంలో కళాశాలలో విద్యార్థులతో అవగాహన సదస్సు జరిగింది. కాకినాడ ఈగల్ టీం ఆఫీసర్స్ కే.ఆంజనేయులు, కే తేజ, సి.హెచ్ .సుబ్రహ్మణ్యం కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ వంటి పదార్థాలకు దూరంగా ఉండాలని ,చక్కని భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని విద్యార్థులకు సూచించా రు.ఆంజనేయులమాట్లాడుతూ సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు వివరిస్తూ యువత మత్తు




పదార్థాలు జోలికి వెళ్లకుండా, వాటి వల్ల జరిగే దుష్పరిమానాలను జరిగే నష్టాల్ని గురించి వివరించి, ఏ సమాచారం తెలిసినా ఎటువంటి ప్రలోభాలకు లొంగ కుండా 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని కోరారు. అలాగే మీమీ తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం,స్టాఫ్ కాకినాడ, కళాశాల సిబ్బంది , విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యుపిఐ లావాదేవీలపై అదనపు ఛార్జీలు ఉపసంహరించుకోవాలి

- ప్రజలపై కొత్త ఆర్థిక భారం మోపొద్దు
- సిపిఐ ఎంఎల్ లిబరేషన్

ప్రజా భూమి ప్రతినిధి-చాట్రాయి

యూపీఐ లావాదేవీల పై అదనపు ఛార్జీలు విధించే ప్రతిపాదన లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహ రించుకోవాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి దుర్గం పుల్లారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం చాట్రాయి లోఆయన ఒక ప్రకట న విడుదల చేశారు.నగదు రహిత లావా దేవీలను ప్రోత్సహిస్తూ ప్రజలను డిజిటల్ చెల్లింపుల వైపు తీసుకెళ్లిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు అదే వ్యవస్థపై అదన పుఛార్జీల భారంమోపాలని చూడటం సమంజసం కాదని పుల్లారావు అన్నారు. యూపీఐని ప్రజల సౌకర్యం కోసం విస్తృ తంగా వినియోగం లోకి




తీసుకువచ్చిన తర్వాత దానిపై రుసుములు విధించ డం ద్వారా ప్రజలపై కొత్త ఆర్థిక భారం మోపే ప్రయత్నం చేయడం సరికాదన్నారు.దేశవ్యాప్తంగా వ్యాపా రులు, కార్మికులు, రైతులు, ఉద్యోగులు, చిరు వ్యాపారులు, సామాన్య ప్రజలు రోజువారీ లావాదేవీల కోసం యూపీఐపై ఆధారపడుతున్నారని, చిన్న మొత్తాల చెల్లింపుల నుంచి నిత్యావసర వస్తువు ల కొనుగోళ్ల వరకు డిజిటల్ చెల్లింపు లు ప్రజల జీవితంలో భాగమయ్యాయని, ఇలాంటి పరిస్థితుల్లో అదనపు ఛార్జీలు విధిస్తే సామాన్య ప్రజలతో పాటు చిన్న వ్యాపారులపై కూడా ప్రభావంపడుతుందని పుల్లారావు తెలిపారు.చిన్న వ్యాపారులు ప్రతిరోజూ పెద్ద సంఖ్య లో డిజిటల్ లావాదే వీలునిర్వహిస్తుంటారని, ప్రతి లావాదేవీపై అదనపు రుసుము విధిస్తే వారి వ్యాపార నిర్వహణ ఖర్చులు పెరుగుతాయని పుల్లారావు ఆవేదన వ్యక్తం చేశారు.ఆ భారాన్ని చివరకు వినియోగదారులపైనే మోపే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందన్నారు. పెట్రోల్ బంకులు, రవాణారంగం,చిరు వ్యాపారాలు సహా అనేకరంగాల్లోయూపీఐ చెల్లింపులు విస్తృ తంగా జరుగుతున్నందున ఈ నిర్ణయం ప్రజలపై అదనపు బారం అవుతుందని, విస్తృత ప్రభావంచూపుతుందని తెలిపారు.యూపీఐ వ్యవస్థను ప్రజలకు సౌకర్యవంత మైన, వేగవంతమైన చెల్లింపు విధానంగా కొనసాగించాలే తప్ప ప్రైవేటు సంస్థలకు అదనపు లాభాల వనరుగా మార్చకూ దదని పుల్లారావు అన్నారు. డిజిటల్ చెల్లింపులను ప్రోత్స హించిన ప్రభుత్వమే ఇప్పుడు వాటిపై అదనపు భారాన్ని మోపడం ప్రజా ప్రయో జనాలకు విరుద్ధమన్నారు.యూపీఐ లావాదేవీ లపై అదనపు ఛార్జీలు విధించే ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని, ప్రజలు మరియు చిన్న వ్యాపారులపై ఎలాంటి కొత్త ఆర్థిక భారం పడకుండా చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ లిబరే షన్ ఏలూరు జిల్లా కార్యదర్శి దుర్గం పుల్లారావు డిమాండ్ చేశారు.

## భక్తిశ్రద్ధలతో గణనాథునికి పూజలు



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

వినాయక చవితి సందర్భంగా సగ్గూరులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతులు, యువత సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఎన్. వేణు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మందేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరమ్మ

**-బిగ్‌బాస్, ఆట ఫేమ్ నటరాజు దంపతుల ప్రత్యేక పూజలు.**



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం మందపల్లిలో వెలసిన శ్రీ మందేశ్వర స్వామి వారిని శనివారం పాడేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరమ్మ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి తైలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవస్థానం అర్చకులు, వేదపండితులు ఆమెకు వేదాశీర్వచనం చేసి, స్వామి వారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం 4 గంటలకు బిగ్‌బాస్, ఆట ఫేమ్ నటరాజు తన సతీమణి నీతుతో కలిసి శ్రీ మందేశ్వర స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి కూడా ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసా దాలు సమర్పించినట్లు దేవస్థానం సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి దారపురెడ్డి సురేష్‌బాబు తెలిపారు.

## పాలకొల్లు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సమస్యలను తక్షణం పరిష్కరించాలి.

**-సిపిఎం పార్టీజిల్లా కమిటీ సభ్యులు ఎ.రవి డిమాండ్**



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సమస్యలను తక్షణం పరిష్కరించాలని సిపిఎం పార్టీజిల్లా కమిటీ సభ్యులు ఎ. రవిలి డిమాండ్ చేశారుస్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను సిపిఎం పార్టీ బృందం పరిశీలించుట జరిగింది ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ హాస్పటల్ ఇన్ పేషెంట్లు ఉండేవార్డులు కానీ ఇతర విభాగాలు కానీ స్లాబ్ పెచ్చులు ఊడిపోవుట మరియు వైరింగ్ పాతది ఆగుటవలన లైట్లు వెలుగక ఫ్యాన్లు తిరగక ఇబ్బంది పడుతూ పైపెచ్చులు ఎప్పుడు ఊడి మామీద పడతాయా అని భయాందోళనలో పేషెంట్లు ఉన్నారు బాతురూములు కూడా చాలా అశుభ్రంగా ఉన్నాయిఏదైనా ప్రమాదంజరిగిన తర్వాత అధికారులు ప్రజాప్రతినిధులు ఆసమ స్యపై ఆందోళన చెంది చర్యలు తీసుకునేకంటే ప్రమాదం జరగకముందే ఇప్పటికే పూర్తయిన టువంటి ఆసుపత్రి కొత్త భవనంలోనికి పేషెంట్లను మార్చినట్లయితే సమస్య ఉండదని అధికారు లకు ప్రజాప్రతినిధులకు డిమాండ్ చేశారు స్పందించకుంటే పేషెంట్లతో కలసి ఆందోళన చేపడుతామని అన్నారు ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ బాతిరెడ్డి జార్జి చల్లా సోమేశ్వరరావు ఏ శ్యామల రాణి,బాసిన శ్యామల సత్తెమశెట్టి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## చదరంగంతో విద్యార్థుల్లో వ్యూహచాతుర్యం, పట్టుదల



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

విద్యార్థుల్లో మేధస్సు, పట్టుదల, పోరాటపటిమ, వ్యూహచాతుర్యాన్ని పెంపొందించడంలో చదరంగం కీలక పాత్ర పోషిస్తుందని అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి, టోర్నమెంట్ నిర్వాహకురాలు పీడూరు రమ్యకృష్ణ (యు.ఎస్.ఏ) అన్నారు. తోటపల్లిలోని హీల్ స్కూల్‌లో ప్రవాస భారతీయుడు స్వర్గీయ మండవ రోహిత్ జ్ఞాపకార్థం నిర్వహించిన చెస్ పోటీల్లో విజేతలకు ట్రోఫీలు, పాల్గొన్న విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రోహిత్ తల్లిదండ్రులు విజయకృష్ణ, అనురాధ, మండవ వెంకటేశ్వరరావు, అమ్మాజీ, ఐనకూరి వెంకటలక్ష్మి, సాయికృష్ణ ప్రసాద్, హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మి, సీఈఓ కూరపాటి అజయ్ కుమార్, ప్రిన్సిపాల్ ఎం. కవిత, వైస్ ప్రిన్సిపాల్ ఎం. హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# పుట్లూరు మండలంలో ఎండిపోతున్న ఉద్యాన పంటలను కాపాడేందుకు తక్షణ చర్యలు చేపట్టాలి

### 48 గంటల్లో అత్యవసర సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

### ప్రభుత్వమే ట్యాంకర్ల ద్వారా అత్యవసర నీటి సరఫరా చేయాలి- సిపిఎం మండల కార్యదర్శి ఎస్ సూరి.

ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలో వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాలు అడుగంటిపోవడం, బోర్లలో నీటి లభ్యత తగ్గిపోవడం వల్ల అరటి, బత్తాయి, దానిమ్మ, సపోటా తదితర ఉద్యాన పంటలు ఎండిపోతున్నాయని, ఉద్యాన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక ఉద్యాన పంటల రక్షణ కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని సీపీఎం పుట్లూరు మండల కార్యదర్శి ఎస్. సూరి డిమాండ్ చేశారు. శనివారం గౌరవనీయులైన ఎమ్మెల్యే శ్రీమతి బండారు శ్రావణి కి రైతుల సమస్యలను వివరించి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సూరి మాట్లాడుతూ పుట్లూరు మండలంలో సుమారు 10 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగులో ఉన్నాయని, మరో వేలాది ఎకరాల్లో వర్షాభావం మరియు నీటి కొరత కారణంగా రైతులు పంటలు సాగు చేయలేని పరిస్థితి ఏర్పడిందని ఎస్. సూరి తెలిపారు. భూగర్భ జలాలు తగ్గిపోవడంతో బోర్లు ఎండిపోతున్నాయని, ఇప్పటికే సాగులో ఉన్న తోటలను కాపాడుకోవడానికి రైతులు ప్రైవేట్ ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. ఒక్క ట్యాంకర్ నీటికి సుమారు రూ.800 వరకు ఖర్చు అవుతోందని, వరుసగా నీరు కొనుగోలు చేయడం రైతులకు ఆర్థికంగా భారంగా మారిందన్నారు. నీటి ఖర్చును భరించలేక కొన్ని ప్రాంతాల్లో రైతులు పంట చెట్లను తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కోమటికుంట చెందిన రాజేష్ నాయుడు, పుట్లూరుకు చెందిన వీరశేఖర్ రెడ్డి తదితర రైతుల తోటల్లో చెట్ల తొలగింపు పరిస్థితి దీనికి ఉదా హరణగా రైతులు పేర్కొంటున్నారని తెలిపారు. ఒకసారి తోటను



తొలగిస్తే తిరిగి సాగు ప్రారంభించడానికి మొక్కలు, ఎరువులు, కూలీలు, నీటి వసతి తదితరాల కోసం భారీగా పెట్టుబడి అవసరమవుతుందని అన్నారు. అందువల్ల పంట పూర్తిగా ఎండిపోయిన తర్వాత పరిహారం కోసం ఎదురు చూడడం కంటే, ప్రస్తుతం ఉన్న తోటలను కాపాడేందుకు ప్రభుత్వం అత్యవసరంగా నీటి సహాయం అందించాలి అని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తక్షణం చేపట్టాల్సిన చర్యలు

1. 48 గంటల్లో అత్యవసర సమావేశం:
ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆర్డీవో, ఎంపీడీవో, తహసీల్దార్, ఉద్యాన శాఖ అధికారి, వ్యవసాయ శాఖ అధికారి, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, పంచాయతీ అధికారులు తదితరులతో అత్యవసర సమావేశం నిర్వహించి మండలంలోని నీటి సంక్షోభంపై గ్రామ వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. 2. ఏడు రోజుల్లో గ్రామాల వారీగా ఉద్యాన పంటల సర్వే: ప్రతి గ్రామంలో అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి రైతు పేరు, గ్రామం, పంట రకం, సాగు విస్తీర్ణం, చెట్ల సంఖ్య, తోట వయస్సు, నీటి వనరులు, బోరు పరిస్థితి, ప్రస్తుతం అవసరమైన నీటి పరిమాణం, ఎండిపోయిన మరియు ఎండిపోతున్న చెట్ల సంఖ్య తదితర వివరాలను నమోదు చేయాలి. ఈ జాబితాను గ్రామ సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంచాలి. 3. ప్రభుత్వ ఆధ్వర్యంలో అత్యవసర నీటి సరఫరా: రైతులు ప్రైవేట్ ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేయలేని పరిస్థితిలో ఉన్నందున, ప్రభుత్వం అత్యవసరంగా ట్యాంకర్లను ఏర్పాటు చేసి ఉద్యాన పంటలకు నీటి సరఫరా చేయాలి.

4. నీటి వనరుల అత్యవసర వినియోగం:
అందుబాటులో ఉన్న చెరువులు, కాలువలు, సాగునీటి వనరులు మరియు ఇతర ప్రభుత్వ నీటి వనరులను పరిశీలించి, సాధ్యమైన చోట ఉద్యాన పంటలకు నీటి సరఫరా చేసే చర్యలు చేపట్టాలి.

5. తాగునీటికి ప్రాధాన్యత:
మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్యను గుర్తించి, ప్రజలు, గొర్రెలు, మేకలు తదితర పశువులకు అవసరమైన నీటి సరఫరా కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలి. 6. ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించాలి: వ్యవసాయంపై ఆధారపడిన వ్యవసాయ కూలీలు, చేతివృత్తిదారులు మరియు ఇతర గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఏడాదికి 200 రోజుల పని, రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని సీపీఎం డిమాండ్ చేసింది.

7. పంట నష్టాన్ని మాత్రమే కాకుండా పంట రక్షణను కూడా ప్రభుత్వ బాధ్యతగా చూడాలి:
తోట పూర్తిగా ఎండిపోయిన తరువాత పరిహారం ఇవ్వడం కంటే, ప్రస్తుతం ఉన్న పంటను కాపాడేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. "తోట ఎండిపోయిన తరువాత పరిహారం కాదు -- తోట బతికున్నప్పుడే నీరు కావాలి" రైతు ట్యాంకర్లను కొనలేడు, ప్రతి రోజు ప్రైవేట్ ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేయడం సాధ్యం కాదని సీపీఎం మండల కార్యదర్శి ఎస్. సూరి అన్నారు. "చెట్లను తొలగించే పరిస్థితి కాదు -- చెట్లను కాపాడే ప్రభుత్వ చర్యలు కావాలి. పంట ఎండిపోయిన తర్వాత పరిహారం కోసం ఎదురు చూడటం కాదు, పంటను కాపాడేందుకు ఇప్పుడే నీరు అందించాలి" అని ఆయన డిమాండ్ చేశారు. పుట్లూరు మండలాన్ని ఉద్యాన పంటల పరంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయాలని లక్ష్యాలు ప్రకటించిన నేపథ్యంలో, ప్రస్తుతం నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న ఉద్యాన రైతులను ఆదుకోవడానికి ప్రత్యేక నిధులు, నీటి సరఫరా, సాంకేతిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి టి. పెద్దయ్య, కేవీపీఎస్ నాయకులు నాగభూషణ్, పెద్దయ్య, వెంకటరామిరెడ్డి, బి. భాస్కర్ రెడ్డి, రామాంజల్ రెడ్డి, రఘువీర, ఆదినారాయణ, కుళ్లాయప్ప, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో చెత్త సేకరణ ఈ-ఆటోల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యే




ప్రజా భూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం నగరాన్ని మరింత పరిశుభ్రంగా, స్వచ్ఛంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అనంతపురం కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో చెత్త సేకరణ ఈ-ఆటోల ప్రారంభోత్సవ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ



స్థానిక అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో కలిసి పాల్గొని ఈ-వాహనాలను శనివారం ప్రారంభించాము. ప్రస్తుతం 24 ఈ-ఆటోలను అందుబాటులోకి తీసుకు వచ్చాం. త్వరలో అన్ని డివిజన్లలో ఈ సేవలను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటాం అని అన్నారు. ప్రతిరోజూ ఎంతో కష్టపడి నగర పరిశుభ్రత కోసం పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఈ సందర్భంగా అభినందించాను. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. విధి నిర్వహణలో మరణించిన పారిశుద్ధ్య కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించే చర్యలు చేపట్టడం అభినందనీయం. అదేవిధంగా 60 సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవీ విరమణ పొందిన పారిశుద్ధ్య కార్మికుల స్థానాల్లో ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రతి ఒక్కరూ చెత్తను రోడ్లపై వేయకుండా ఈ-వాహనాలకు అందించాలన్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందిస్తూ చెత్త నిర్వహణలో సహకరించాలి. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయాలను వినియోగించాలని వ్యాపారులు, ప్రజలను కోరుతున్నాము. ప్రజలు, అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు సమన్వయంతో పనిచేసి స్వచ్ఛ అనంతపురం నిర్మాణంలో భాగస్వాములు కావాలి. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు, వివిధ సంస్థల కార్పొరేషన్స్ డైరెక్టర్, చైర్మన్లు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన అన్ని రకాల పోటీ పరీక్షల పుస్తకాలను, ప్రామాణిక మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలి

### - : కేంద్ర గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



పజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రంథాలయ ప్రాంగణాన్ని కలియతిరిగి, పాఠకులకు అందుతున్న సౌకర్యాలు మరియు మౌలిక వసతుల గురించి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జె.శివప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఏపీపీఎస్సీ విడుదల చేసిన ఉద్యోగ నోటిఫికేషన్లను దృష్టిలో ఉంచుకుని, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన అన్ని రకాల పోటీ పరీక్షల పుస్తకాలను, ప్రామాణిక మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో చదువుకుంటున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి ఏ విధమైనపుస్తకాలు కావాలి,ఇతర వసతులుఎలా ఉన్నాయనే అంశాలపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం, ప్రాంగణంలోని ఎన్.టి.ఆర్. స్టడీ సెంటర్ పురోగతిపై ఆరా తీసిన జిల్లా కలెక్టర్, దానికి సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేసి పాఠకులకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అనంతపురం జిల్లాలోని మున్సిపాలిటీలు మరియు స్థానిక సంస్థల నుండి గ్రంథాలయానికి రావాల్సిన బకాయి ఉన్న 'లైబ్రరీ సెస్' వివరాలను కార్యదర్శి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ కమ్మన్న, ప్రతాప్ రెడ్డి, జయరాం, రవికుమార్ నాయుడు, రామాంజినేయులు, గోవిందు, సీనియర్ అసిస్టెంట్ రాజు, సిబ్బంది రామాంజినమ్మ, కిరణ్, జీవన మరియు ఇతర గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

## కరువును జాతీయ విపత్తుగా ప్రకటించాలి

### 21 నుంచి 23 వరకు తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ప్రతి పక్షపార్టీల దీక్షలు

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

కరువును జాతీయ విపత్తుగా ప్రకటించి, తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21, 22, 23 తేదీల్లో ఉరవకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల తహశీల్దార్ కార్యాలయాల ఎదుట దీక్షలు, ధర్నాలు నిర్వహించాలని ప్రతి పక్ష పార్టీల నాయకులు తీర్మానించారు. శనివారం అనంతపురం జిల్లా ఉరవకొండలోని సీపీఐ కార్యాలయంలో ప్రతి పక్ష పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులతో వేరుశనగ, కంది, పెసర, అలసంద తదితర పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. బోర్లు ఎండిపోవడంతో చీనీ, దానిమ్మ తదితర ఉద్యాన పంటల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పశుగ్రాసం కొరత కారణంగా పశుసంపదను కాపాడుకోవడం రైతులకు భారంగా మారిందన్నారు. పలు గ్రామాల్లో తాగునీటి సమస్య కూడా తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. రైతులను ఆదుకునేందుకు ఇతర రాష్ట్రాల నుంచి పశుగ్రాసం తెప్పించి పంపిణీ చేయాలని, రైతుల రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యాన పంటలకు సకాలంలో విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. వ్యవసాయ రంగం బలోపేతం అయితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, కరువు పరిస్థితుల్లో రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించాలని అన్నారు. కరువు సహాయక చర్యలు చేపట్టాలని, కరువును జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ 21 నుంచి 23 వరకు మండలాల తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ప్రతిపక్ష పార్టీలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో దీక్షలు, ధర్నాలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.కేశవరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాకేట్ల అశోక్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోనియా శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఎర్రిస్వామిరెడ్డి, ఉరవకొండ పట్టణ అధ్యక్షుడు ఈడిగ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు హెచ్.హెచ్.ఖాన్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.బి.చిన్నరాయుడు, సహాయ కార్యదర్శి బి.నాగేంద్ర, సీనియర్ నాయకులు గన్నే మల్లేసు, గన్నే మోహన్, మహిళా సమాఖ్య నాయకులు నర్జుహాన్, వన్నూరమ్మ తదితరులు పాల్గొన్నారు



# పోషక ఆహారం వల్లనే ఆరోగ్యమైన బాల్యం..

### -లక్తవరం తండాలో పోషణ మాసోత్సవ అవగాహన కార్యక్రమం ...

ప్రజా భూమి ప్రతినిధి, అనంతపురం

పౌష్టిక ఆహారం వల్లనే ఆరోగ్యమైన బాల్యం సాధ్యమవుతుందని అలాగే తల్లి బిడ్డ సురక్షితంగా ఉంటారని, ఉరవకొండ సిడిపిఓ డా. బి.యన్. శ్రీదేవి, ఎంపి డి ఓ రవి కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం అనంతపురం జిల్లా ఉరవ కొండ మండల పరిధిలోని లత్తవరం తండాలో 9వ జాతీయ పోషణ మాసవత్సవ అవగాహన కార్యక్రమం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలోని పిల్లల తల్లులకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషణ మాసం కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశాన్ని సిడిపిఓ వివరించారు. అలాగే పవర్ పాయింట్ ప్రజెంటేషన్, మంచి పోషక ఆహారం వాడకం గురించి వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు, ధాన్యాలు పప్పు దినుసులు, పండ్లు తదితరములతో స్టాల్ ఏర్పాటు చేసి పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా తల్లి బిడ్డ సురక్షితంగా ఆరోగ్యంగా ఉండాలంటే ఆకుకూరలు, కూరగాయలు పండ్లు, ప్రతి కుటుంబంలోని ఇంటిలో వండిన పిండి వండిన పిండి పదార్థాలు తినాలని సూచించారు. 0.6 సంవత్సరపు పిల్లలు, గర్భవతులు, బాలింతలు




ఆకుకూరలు బాగా తీసుకోవాలన్నారు. చిన్నారులకు చిన్న వయసులోనే మంచి ప్రోటీన్ ఉన్న ఆహారం తినిపించాలని తద్వారా పిల్లలు పెరిగి పెద్దవారైన తర్వాత కూడా అన్ని ఆహార పదార్థాలకు అలవాటు పడతారన్నారు. తల్లుల పిల్లల పోషణ ఆహారంలో వైవిధ్యం ప్రోటీన్ ఎక్కువగా ఉన్న ఆహారం తదితర వాటిపై అవగాహన కల్పించు పోవాలని సూచించారు. ఎంపీడీవో రవికుమార్ మాట్లాడుతూ అంగన్వాడి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం, సరైన ఆరోగ్య రక్షణ కోసం ఈ కార్యక్రమం ను కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 9 నుండి వచ్చే నెల 8 వరకు ప్రతిరోజు వైవిధ్యం-ప్రతి ముద్దలో పోషణ అనే నినాదంతో జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. అందువల్ల ప్రతి కుటుంబం మొత్తం ఆరోగ్యకరమైన వంటకాలు స్థానిక ఆహార కొత్త రుచులపై అవగాహన పెంచుకోవాలని తద్వారా అంగన్వాడి కేంద్రంలోని బాలల భవిష్యత్తుకు పోషకమైన ఆహారం వారి ప్రగతికి దోహదపడు తుందన్నారు. ప్రతిరోజు అంగన్వాడి కేంద్రాలలో తాజాగా వేడిగా వండిన ఆహారాన్ని మెను ప్రకారం పిల్లలకు అందించడం జరుగుతుందని అందువల్ల ప్రతి బిడ్డను తప్పకుండా అంగన్వాడికి పంపించాలని, ఎంపీడీవో సిడిపిఓ కోరారు. ప్రస్తుతం ఈ పోషన్ మాసం కార్యక్రమంలో భాగంగా పౌష్టిక ఆహారం, ఆరోగ్యం, బాలల వికాసం, సమాజ భాగస్వామ్యం తో మన అంగన్వాడి -మన బాధ్యత అనే నినాదంతో కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు, వంటల పోటీలు పౌష్టికి ఆహార ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణీలు బాలింతలు, కిషోర్ బాలికలకు పోషకాహారం యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ అందరి చేత పోషకాహార ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అంగన్వాడీలో ఏర్పాటుచేసిన ప్రజా సమాచార బోర్డ్ అదన పుపోషకాహార కార్యక్రమాల అమలు పనితీరుపై ఆరా తీశారు అలాగే పిల్లలకు వారపు మెనూ చార్టును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి ప్రచార విభాగం ఎపిఆర్ఓ ఫక్రుద్దీన్, పంచాయతీ సెక్రెటరీ శోభన్ బాబు, ఉపాధ్యాయుడు నాగభూషణం, స్థానిక నాయకులు నారాయణస్వామి నాయక్, అంగన్వాడి మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అరుణ, శ్వేత, రాజేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మమ్మ, రబియా, నాగవేణి, సువర్ణమ్మ, ఎఎన్ఎం చంద్రకళ, ఎంఎస్కే రాజేశ్వరి, పలువురుగ్రామ పెద్దలు, గిరిజన తాండ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# అక్టోబర్ 23వ తేదీన జిల్లా కేంద్రంలో సిఐఐ భాగస్వామ్య సదస్సు - 2026 రీజనల్ కాన్ఫరెన్స్ నిర్వహణ..

### - : ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలి- : ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ సీఈఓ సగిలి షణ్మోహన్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూలో వచ్చే అక్టోబర్ 23వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ రీజనల్ కాన్ఫరెన్స్ నిర్వహించబో తుండగా, ఇందుకు సంబంధించి ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ (ఏపీఈడిబి) సీఈఓ సగిలి షణ్మోహన్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శనివారం సిఐఐ భాగస్వామ్య సదస్సు - 2026 రీజనల్ కాన్ఫరెన్స్ నేపథ్యంలో నగరంలోని జేఎన్టీయూలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో, అతిథి గృహంలో ముందస్తుగా ఏర్పాట్లను ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ సీఈఓ, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ



సందర్భంగా ఏపీఈడిబి సీఈఓ మాట్లాడుతూ సిఐఐ భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో కార్యక్రమానికి వచ్చే డెలిగేట్స్, వీఐపీల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. జేఎన్టీయూలో ఆడిటోరియం అందంగా కనిపించాలని, చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ముందుగానే పిచ్చిమొక్కలను తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆడిటోరియం, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, జేఎన్టీయూ అతిథి గృహం, తదితర ప్రాంతాల్లో పర్యటించి సీఈఓ పలు సూచనలు జారీ చేశారు. ఈ సిఐఐ భాగస్వామ్య సదస్సులో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, సీనియర్ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొంటారు. జిల్లాలో ప్రాధాన్యత రంగాలకి అనుగుణంగా ఉన్న స్థానిక అవకాశాలను ప్రదర్శించడం, పెట్టుబడి అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేయడం, ప్రాంతీయ ఎంఎస్ఎంఈలు, పరిశ్రమలను జాతీయ మరియు ప్రపంచ భాగస్వాములతో అనుసంధానించడం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్, ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ మేనేజర్ అనంత్, ఏపీఐఏసీ జెడ్ఎం నాగకుమార్, జేఎన్టీయూ విసి సుదర్శన్ రావు, పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఆర్డీవో ప్రేమంతకుమార్, తహసీల్దార్ రాజా, నెడ్ క్యాప్ మేనేజర్ కిరణ్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అధికారులు, ఇంచార్జి హార్టికల్చర్ జిల్లా అధికారి ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తి పట్టణానికి నిరంతర, నాణ్యమైన తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని ఆర్అండ్ బీ ఆవరణంలో-ూా××దీ నిధులతో రూ.250.93 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సమగ్ర తాగునీటి సరఫరా అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంతో కలిసి పాల్గొన్నాము. ఎంపీ అంబికా మాట్లాడుతూ గుత్తి ప్రజల భవిష్యత్ తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ భారీ ప్రాజెక్టు ద్వారా పట్టణంలోని అన్ని ప్రాంతాలకు సమగ్రంగా మంచినీటి సరఫరా అందించేందుకు చర్యలు చేపడుతున్నాం అని అన్నారు. ఈ ప్రాజెక్టుకు 2018లో రూ.173.02 కోట్లతో పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయి. అయితే గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిధుల విడుదలలో జాప్యం కారణంగా 2023 సెప్టెంబర్ నాటికి పనులు నిలిచిపోయాయి. పాత ధరలతో పనులు కొనసాగించడం సాధ్యం కాకపోవడంతో పాత కాంట్రాక్టును రద్దు చేయాల్సి వచ్చింది. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 2025లో రూ.250.93 కోట్లతో నూతన పరిపాలనా అనుమతులు మంజూరు చేసి, 2026 మార్చిలో పనులను జిందాల్ వాటర్ ఇన్ఫ్రా లిమిటెడ్ సంస్థకు అప్పగించడం జరిగింది. ఖూా ఎవఅబవ 2 1050 2 వద్ద 900 ఈద్గా పేటలో 700 నిర్మాణ పనులు చేపట్టనున్నారు. పట్టణంలోని ఇప్పటికే ఉన్న పలు వాటర్ ట్యాంకులకు కూడా ఈ పథకం ద్వారా నీటి సరఫరా అందించనున్నారు. పట్టణమంతటా 103 కి.మీ. పొడవైన డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ ఏర్పాటు చేసి 13,470 నూతన గృహ కుళాయి కనెక్షన్లు అందించనున్నారు. రాబోయే 15 నెలల్లో గుత్తి పట్టణంలోని ప్రతి ఇంటికీ మంచి నీటి సరఫరా అందుబాటులోకి తీసుకురావాలనే




లక్ష్యంతో పనులను వేగంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాం. ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ నిధులను సమర్థవంతంగా వినియోగించుకుని గుత్తి పట్టణ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ఇంజనీర్లు, కార్మిక శాఖ చైర్మన్ వెంకట శివుడు, గుత్తి జనసేన నాయకులు వెంకటేశులు, బీజేపీ నాయకులు వెంకటప్ప, జిందాల్ ప్రతినిధి మణి రమణ, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాలువ పూడ్చివేతతో డ్రైనేజీ నీరు నిల్వ

## -లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ కాలువ నిరుపయోగం..

## - చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల డిమాండ్



ప్రజాభూమి, సిద్ధవటం: కడప--చెన్నై జాతీయ రహదారిపై మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని మహబూబ్‌నగర్ నుంచి బంగారుపేట బ్రిడ్జి వద్ద వంకలోకి డ్రైనేజీ, వర్షపు నీరు వెళ్లేందుకు నిర్మించిన సీసీ కాలువ పూడ్చివేతతో నిరుపయోగంగా మారిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువ దాటి వీధుల్లోకి వాహనాలు వెళ్లేందుకు పలువురు సొంత ఖర్చులతో కాలువపై కాంక్రీట్ వంతెనలు ఏర్పాటు చేసుకున్నారు. అయితే కొందరు గృహ యజమానులు, దుకాణదారులు నీటి ప్రవాహానికి అడ్డంగా కాలువలో గ్రావెల్, మట్టి పోసి పూడ్చి చదును చేయడంతో నీరు వెళ్లే మార్గం లేక నిల్వ ఉంటోందని స్థానికులు చెబుతున్నారు. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాలువను పూడ్చవద్దని పంచాయతీ అధికారులు సూచించినప్పటికీ మరికొందరు మట్టి, గ్రావెల్ పోస్తుండటంపై సొంత ఖర్చుతో కాంక్రీట్ వంతెనలు నిర్మించుకున్న వాహనదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కాలువను పూడ్చివేస్తే వర్షాకాలంలో నీరు ఎలా వెళ్లేదని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి నాన్సీని వివరణ కోరగా, ఇటీవల కాలువలో గ్రావెల్ పోసిన వారికి సూచనలు చేశామని తెలిపారు. ఈ అంశాన్ని మరోసారి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత వారికి నోటీసులు జారీ చేసి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# చిన్నన్న రూముల వీధి వినాయకుడిని దర్శించుకున్న ఎంపీ అవినాష్ రెడ్డి

## వైసీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఘనంగా వినాయక ఉత్సవాలు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని చిన్నన్న రూముల వీధిలో వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పోరెడ్డి జస్వంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక స్వామిని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి,మున్సిపల్ వైకాపా ఇన్‌చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు ఎంపీ అవినాష్ రెడ్డి, మనోహర్ రెడ్డిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తుపాకుల వెంకట రమణ, వార్డు నాయకులు మహేంద్ర, యోహాను, సాయి భరత్ రెడ్డి, హనీఫ్, వంశీ తదితర వైకాపా నాయకులు, యువకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తాగునీటి కోసం ఖాళీ బిందెలతో ఎస్సీ కాలనీ వాసుల నిరసన



ప్రజాభూమి, సిద్ధవటం : మండలంలోని ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా తమ కాలనీకి తాగునీరు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రాత్రి వేళల్లో వీధి విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో విషపురుగులు సంచరిస్తున్నాయని, భయాందోళనతో గడుపుతున్నామని తెలిపారు. ఈ సమస్యలపై పలుమార్లు అధికారులకు విన్నవించినా పరిష్కారం కాలేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఉప్పరపల్లి పంచాయతీ కార్యదర్శి నవీన్‌ను వివరణ కోరగా, కాలనీలోని మంచినీటి బోరులో భూగర్భ జలాలు అడుగంటిపోవడం వల్లే నీటి ఎద్దడి ఏర్పడిందని, ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

# ఎగువపేట, దిగువపేటలో చెత్త నిల్వల తొలగింపు



ప్రజాభూమి, సిద్ధవటం: మండల కేంద్రమైన సిద్ధవటంలోని ఎగువపేట, దిగువపేట ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్త నిల్వలను జేసీబీ యంత్రంతో తొలగింపు చర్యలు చేపట్టినట్లు డిప్యూటీ ఎంపీడీవో మెహతాబ్ యాస్మిన్ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమం లో భాగంగా చెత్తను తొలగించి, ఆయా ప్రాంతాల్లో హరిత రాయబారుల ద్వారా బ్లీచింగ్ పిచికారీ చేయించినట్లు తెలిపారు. గ్రామంలోకి ప్రతిరోజూ వచ్చే గ్రీన్ అంబాసిడర్ వాహనాలకు ప్రజలు చెత్తను అందించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాకూబ్, ఏఎంసీ డైరెక్టర్ మహబూబ్ బాషా, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# డి ఎం అండ్ హెచ్ వో ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర - డాక్టర్ రవిబాబు




ప్రజా భూమి, కడప సిటీ :

ప్రతినెల మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛంధ్ర కార్య క్రమాన్నిడిస్ట్రిక్ట్ లెప్రసీ,ఎయి డ్స్, టీబీ ఆఫీసర్ డాక్టర్ ర వి బాబు జిల్లా వైద్య ఆరో గ్యశాఖ కార్యాలయంలో ని ర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత,వ్యక్తిగత, ఆరో గ్యం, పరిసరాల పరిశుభ్రత పై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని చూసించారు స్వచ్ఛమైన పరిసరాలు ఆ రోగ్యకరమైన జీవనానికి ఏ శీతో అవసరమని, ఆసుప త్రులు,ఇళ్లతో పాటు, పని చేసే ప్రభుత్వ కార్యాలయా లు, పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పరిసరాల్లో చెత్తని పేరుకుపోకుండా చూ డటం,తడి చెత్త,పొడి చెత్తన వేరు చేసి నిర్వహించడం, దోమల వృద్ధిని అరికట్టడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు.ప్రజలలో స్వచ్ఛతపై అవగాహన కల్పించడంలో వై ద్య ఆరోగ్యశాఖ సిబ్బంది చురుకుగా పాల్గొనాలని డాక్టర్ రవి బాబు ఆదేశించారు.వైద్య ఆరోగ్యశాఖ అధి కారులు,కార్యాలయం సిబ్బ శీది ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎం సి హెచ్ నోడల ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ హీరేంద్ర, డెమోభారతీ,డిప్యూటీ డెమో ప్రసన్న లత, డిప్యూటీఈహెచ్ఓ కుమారి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతో చిన్నారి చందన పుట్టినరోజు వేడుకలు

## -అర్బన్ హాస్టల్ విద్యార్థులకు అల్పాహారం, వృద్ధాశ్రమంలో అన్నదానం



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామానికి చెందిన 'మన ఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ' ఆధ్వర్యంలో శనివారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సంస్థ సభ్యులు మేరువ నారాయణ, భాగ్యలక్ష్మి దంపతుల కుమార్తె చిన్నారి చందన పుట్టినరోజు సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు విజయ, చరణ్ తేజల సహకారంతో ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా కడపలోని అర్బన్ హాస్టల్‌లోని 110 మంది విద్యార్థులకు ఉదయం అల్పాహారంగా ఇడ్లీ, వడ, చట్నీ, స్వీటు పంపిణీ చేశారు. అనంతరం ప్రొద్దుటూరులోని మదర్ థెరిసా సేవా వృద్ధాశ్రమంలోని అవ్వా తాతలకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో హాస్టల్ సిబ్బంది, వృద్ధాశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి శుభ సందర్భాలను నిరుపేదలు, నిరాశ్రయులకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఇలాంటి సేవా గుణం వల్ల సమాజంలో మార్పు వస్తుందన్నారు. చిన్నారి చందన మరెన్నో పుట్టినరోజులు జరుపుకుని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# గణనాథుడిని దర్శించుకున్న ఎంపీ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని మారుతీ హాల్ రోడ్డులో కొలువుదీరిన వినాయకుడిని శనివారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి దర్శించుకున్నారు.మాజీ కౌన్సిలర్ కోడి రమణ ఆహ్వానం మేరకు మున్సిపల్ వైకాపా ఇన్‌చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు హెచ్. గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ లతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ, కోడి రమణ ఎన్నో ఏళ్లుగా ఇక్కడ వినాయకుడిని నిలబెడుతున్నారని అభినందించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పటి నుండి వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, గణనాథుడి ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురవాలని ప్రార్థించినట్లు తెలిపారు. అంతకు ముందు కోడి రమణ ఆధ్వర్యంలో బ్యాండ్ వాయిద్యాలు, బాణాసంచాల మధ్య ఎంపీకి ఘన స్వాగతం లభించింది. అనంతరం శాలువా, పూలమాల లతో సత్కరించారు. కార్యక్రమంలో మహిళలు, యువకులు ఉత్సాహంగా ఎంపీతో ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో దాసరి చంద్రమౌళి, కోళ్ల భాస్కర్, కృష్ణమూర్తి తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# పులివెందుల మున్సిపల్ చైర్మన్లంతా డమ్మీలే, పెత్తనమంతా వైయస్ మనోహర్ రెడ్డి దే : జనసేన భరత్ రెడ్డి

## నాడు నామినేషన్లు చింపి ఏకగ్రీవాలు చేసుకున్న చరిత్ర మీది..

## ఈసారి పులివెందులలో కూటమిదే గెలుపు: భరత్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందులలో రాబోయే మున్సిపల్ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతాయని టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి స్పష్టం చేశారని జనసేన నాయకుడు భరత్ రెడ్డి అన్నారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వాన్ని "దండుపాళ్యం బ్యాచ్" అని వైసీపీ నామినేటెడ్ కౌన్సిలర్లు విమర్శించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు.2021 స్థానిక ఎన్నికల్లో ప్రత్యర్థులను భయపెట్టి, నామినేషన్ పత్రాలు చింపిన వైసీపీ నాయకులే నిజమైన దండుపాళ్యం బ్యాచ్ అని ఆరోపించారు. జనసేన అభ్యర్థి మాదాసు యువరాజు ఇంటికి వెళ్లి రాత్రి వేళ బెదిరించి బి-ఫామ్ లాక్కున్నారని పేర్కొన్నారు.జడ్పీటీసీగా నామినేషన్ వేసిన తనను అర్ధరాత్రి కడపకు తీసుకెళ్లి, కుటుంబాన్ని చంపుతామని బెదిరించి నామినేషన్ విత్‌డ్రా చేయించారని గుర్తుచేశారు. పోటీ చేసి గెలిచే ధైర్యం లేకనే నాడు బెదిరింపులతో ఏకగ్రీవాలు చేసుకున్నారని, ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు.పులివెందులలో ఇన్ని సంవత్సరాలు అధికారంలో ఉన్నా తాగునీరు, రోడ్ల సమస్యలను వైసీపీ పరిష్కరించలేకపోయిందని మండిపడ్డారు. గతంలో రుక్మిణీ దేవి నుండి నేటి వరప్రసాద్ వరకు చైర్మన్లంతా డమ్మీలుగానే మిగిలారని, మున్సిపాలిటీపై పెత్తనమంతా వైఎస్ మనోహర్ రెడ్డిదేనని ఆరోపించారు.రాబోయే పులివెందుల మున్సిపాలిటీ ఎన్నికల్లో కూటమి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసాద్, మాదాసు యువరాజు, బాబావల్లి, ఉమర్ మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు.

# దేశ సేవలో స్ఫూర్తిదాయక అధ్యాయం మేజర్ నవ్య శేఖావత్‌కు అరుదైన గౌరవం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అన్న మాటకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నారు మేజర్ నవ్య శేఖావత్. భారత సైన్యంలో తన ప్రతిభ, క్రమశిక్షణ, అంకితభావంతో ముందుకు సాగిన ఆమెకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఏ డి సిగా బాధ్యతలు స్వీకరించే ప్రతిష్ఠాత్మక అవకాశం లభించింది. ఈ బాధ్యతను చేపట్టిన తొలి మహిళా భారత సైన్యాధికారిగా ఆమె పేరు చరిత్రలో నిలిచిందని అందుతున్న సమాచారం పేర్కొంటోంది. ఇది కేవలం ఒక పదవి కాదు.. దేశానికి సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న యువతకు ఒక స్ఫూర్తిదాయక సందేశం. ముఖ్యంగా సైన్యంలోకి రావాలని కలలు కనే యువతులకు, "అవకాశాలు తలుపు తట్టే వరకు వేచి చూడకూడదు.. మన ప్రతిభతో తలుపులు తెరవాలి" అనే ఆత్మవిశ్వాసాన్ని ఈ ఘనత అందిస్తోంది. కల ఉంటే.. కృషి ఉండాలి జీవితంలో లక్ష్యం పెట్టుకోవడం మొదటి అడుగు. ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి నిరంతర కృషి చేయడం అసలైన విజయం. "పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదు" అన్న సూత్రాన్ని యువత జీవితంలో ఆచరణలో పెట్టాలి. విజయం ఒక్కరోజులో రాదు. దాని వెనుక ఎన్నో రోజుల శ్రమ, క్రమశిక్షణ, వైఫల్యాలను ఎదుర్కొనే ధైర్యం ఉంటాయి. అందుకే "కష్టే ఫలి" అనే సూక్తి యువతకు ఎప్పటికీ మార్గదర్శకమే.

### మహిళలకు కొత్త స్ఫూర్తి

మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్న ఈ కాలంలో మేజర్ నవ్య శేఖావత్ వంటి విజయాలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయి. ఒకప్పుడు కొన్ని రంగాలు మహిళలకు పరిమితమనే భావనలు ఉండేవి. నేడు ప్రతిభ, అర్హత, శ్రమ ఉన్న చోట మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారు.

"ఆకాశమే హద్దు" అనే భావనతో యువతులు తమ లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. సవాళ్లు ఎదురైతే వెనక్కి తగ్గకుండా, వాటినే అవకాశాలుగా మలుచుకోవాలి.

### యువతకు సందేశం

నేటి యువతకు చదువు, సాంకేతిక పరిజ్ఞానం ఎంత అవసరమో.. విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాభావం కూడా అంతే అవసరం. దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలంటే వ్యక్తిగత విజయంతో పాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తించాలి. "విత్తినదే మొలుస్తుంది" అన్న సామెతను గుర్తుంచుకుని మంచి ఆలోచనలు, మంచి అలవాట్లు, కష్టపడే తత్వాన్ని నేటి నుంచే అలవరచుకోవాలి. లక్ష్యం ఎంత ఉన్నతంగా ఉంటే.. దానికి తగిన శ్రమ కూడా అంతే ఉన్నతంగా ఉండాలి. మేజర్ నవ్య శేఖావత్ ప్రయాణం యువతకు ఒక ముఖ్యమైన పాఠాన్ని చెబుతోంది---అవకాశం కోసం ఎదురు చూడటం కంటే, అర్హతను పెంచుకోవడం ముఖ్యం. కలలు కనడం కంటే వాటిని సాకారం చేసేందుకు కష్టపడటం ముఖ్యం. దేశసేవ అనేది కేవలం ఒక ఉద్యోగం కాదు.. అది బాధ్యత, గౌరవం, అంకిత భావంతో కూడిన జీవన విధానం. అలాంటి సేవా మార్గంలో మహిళా సైన్యాధికారిగా మేజర్ నవ్య శేఖావత్ సాధించిన ఘనత యువతలో కొత్త ఆశయాలకు బాటలు వేయాలని, మరెందరో యువతీ యువకులు దేశసేవ వైపు అడుగులు వేయాలని ఆకాంక్షిద్దాం. "నేడు వేసే కష్టమే.. రేపటి విజయానికి పునాది."

"లక్ష్యం ఉన్న యువతే.. లక్ష్యభారతాన్ని నిర్మించగలదు!"

వ్యాసరచన : బొల్లు రామమోహన్, రచయిత, పోరుమామిళ్ల.

# 1,06,000 రూపాయలకు స్వామివారి లడ్డూలు దక్కించుకున్న చెన్నకేశవరెడ్డి



ప్రజాభూమి,లింగాల

లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో శుక్రవారం పలుచోట్ల వినాయక మండపాల వద్ద లడ్డూ వేలం పాటలను కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇప్పట్ల నడుమూరులో నిలబెట్టిన వినాయక మండపం వద్ద లడ్డు వేలంపాటను నిర్వహించగా 1,06,000 రూపాయలకు ఇప్పట్ల గ్రామానికి చెందిన చెన్నకేశవరెడ్డి స్వామి వారి లడ్డు ప్రసాద్ ని దక్కించుకున్నారు. అదేవిధంగా ఇప్పట్ల గ్రామంలోని ఈరోజు పురం గణపతి లడ్డులు 71,000కి రూపాయలకు మహేశ్వర్ రెడ్డి వేలంపాట పాడి దక్కించుకున్నట్లు కమిటీ నిర్వాహకులు యూట్యూబర్ తెలిపారు. ఈ సందర్భంగా లడ్డును దక్కించుకున్న వారు మాట్లాడుతూ స్వామివారి లడ్డును దక్కించుకోవడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ లడ్డును బంధువులకు స్నేహితులకు గ్రామంలోని వారికి పంచిపెట్టడం జరుగుతుందన్నారు. స్వామివారి లడ్డును పంట పొలాలలో చల్లితే పంటలు విపరీతంగా పండుతాయి అన్న నమ్మకం ఉందన్నారు. అంతకుముందుగా కమిటీ సభ్యులు లడ్డువేలం పాట పాడిన వారిని దుశ్శాలావతో సత్కరించి స్వామివారి లడ్డును అప్పజెప్పారు.

# పులివెందులలో 40కి 40 వార్డులు జగన్ కే - బీటెక్ రవికి వైసీపీ సవాల్

**-దండుపాళ్యం బ్యాచ్ తో అల్లర్లు చేసింది మీరు కాదా? - బీటెక్ రవిపై వైసీపీ ఫైర్**

**-పులివెందులను దోచుకుంది మీరే, అభివృద్ధి చేసింది జగనే - వైసీపీ నేతల ధ్వజం**



ప్రజాభూమి, పులివెందుల

రాబోయే పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో 40 వార్డుల్లోనూ వైసీపీ జెండా ఎగరవేసి మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కానుకగా ఇస్తామని మాజీ కౌన్సిలర్లు పార్నపల్లి కిషోర్, లక్ష్మీ ప్రసన్న, రాజశేఖర్ రెడ్డి, ఖాదర్ బాషా సవాల్ విసిరారు.శుక్రవారం పులివెందులలోని జగన్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలపై టీడీపీ ఇన్‌చార్జ బీటెక్ రవి వ్యంగ్యంగా మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు.జడ్పీటీసీ ఎన్నికల్లో దండుపాళ్యం బ్యాచ్ ను దించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. పోలవరం, వెలిగొండ, రాయలసీమ జలాలపై బీటెక్ రవి అర్థ జ్ఞానంతో మాట్లాడుతున్నారన్నారు. పోలవరం ఎత్తును కేంద్రం 41.15 మీటర్లకే పరిమితం చేస్తే చంద్రబాబు ప్రభుత్వం కేంద్రాన్ని నిలదీయకుండా మోదీ ముందు మోకరిల్లిందని విమర్శించారు. జగన్ హయాంలో కాఫర్ డ్యామ్, దయాఫ్రమ్ వాల్, స్పిల్ వే, నిర్వాసితులకు పరిహారం వంటి కీలక పనులు శరవేగంగా పూర్తయ్యాయన్నారు.పులివెందులలో 430 కోట్లతో జగన్ నిర్మించిన మెడికల్ కాలేజీని టీడీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, ఎన్ఎంసీ ఇచ్చిన 50 సీట్లను వెనక్కి పంపిన చరిత్ర వారిదన్నారు.టీడీపీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లయినా మున్సిపాలిటీకి ఒక్క రూపాయి ఇవ్వలేదని, తాగునీటి మోటార్లు, వీధి దీపాలు, చెత్త బండ్ల రిపేర్ కు, డీజిల్ కు కూడా డబ్బులు లేక మున్సిపాలిటీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. ప్రశాంత పులివెందులను తుపాకీ కాల్పులు, పేకాట, కోడి పందేల స్థావరంగా మార్చారని ఆరోపించారు.అధికారం లేకున్నా 3 కోట్ల ఎంపీ నిధులతో జగన్, అవినాష్ రెడ్డి అభివృద్ధి పనులు చేపట్టారని, ఏ విధంగా ఎన్నికలు జరిపినా ధీటుగా ఎదుర్కొని విజయం సాధిస్తామని స్పష్టం చేశారు.

# సింహాద్రిపురం ఎస్సీ కాలనీకి తాగునీటి కష్టాలు తీరాయ్

## జల్ జీవన్ మిషన్ ద్వారా నీటి సరఫరా ప్రారంభం



ప్రజాభూమి, సింహాద్రిపురం

సింహాద్రిపురం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ వాసుల నాలుగు సంవత్సరాల తాగునీటి కష్టాలకు తెరపడింది.జల్ జీవన్ మిషన్ ద్వారా కాలనీకి తాగునీటి సరఫరా ప్రారంభమైంది. కూటమి నాయకులు పుప్పాల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో నీటి సరఫరాను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు పీజీ గోపాల్ రెడ్డి, రామకృష్ణా రెడ్డి, పుల్లప్పగారి హరి తదితరులు పాల్గొన్నారు. నాలుగేళ్ల తర్వాత తాగునీరు అందడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# సోషల్ మీడియాలో ప్రశ్నిస్తే నాన్ బెయిలబుల్ కేసులా?

## - కూటమి ప్రభుత్వంపై వైసీపీ ఆగ్రహం

## నేట్లపల్లి శివరామ్ అరెస్టు రెడ్ బుక్ రాజ్యాంగమే

## - సంపూర్ణ మద్దతు ప్రకటించిన బీసీ నేతలు

ప్రజాభూమి, పులివెందుల

వైఎస్సార్సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు నేట్లపల్లి శివరామ్ పై నమోదు చేసిన కేసును తీవ్రంగా ఖండిస్తున్నామని వైకాపా నాయకులు కొట్లూరు సుదర్శన్, దాసరి చంద్రమౌళి, దాసరి ఈశ్వరయ్య, చల్లా రమేష్ కుమార్ అన్నారు.శనివారం పాత ఎమ్మెల్యే కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ, ప్రజా సమస్యను సోషల్ మీడియాలో ప్రశ్నించినందుకు కేసులు పెట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కూటమి ప్రభుత్వం బీసీ నేతలపై దాడులు చేస్తూ రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తోందని మండిపడ్డారు.మైదుకూరు నియోజకవర్గం జీవీ సత్రం, నంద్యాలపేట జెడ్పీ స్కూల్ మధ్యాహ్న భోజనంలో పప్పులో బల్లి పడి విద్యార్థులు అస్వస్థతకు గురైన వీడియోను షేర్ చేసినందుకు శివరామ్ పై నాన్ బెయిలబుల్ కేసు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.సోషల్ మీడియా కేసుల్లో 41-ఏ నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలని హైకోర్టు చెబుతున్నా, పోలీసులు పరిగణలోకి తీసుకోకుండా కేసులు పెట్టడం దారుణమన్నారు.రాజకీయ కక్ష సాధింపుతో పెడుతున్న అక్రమ కేసులపై న్యాయబద్ధ విచారణ జరిపి నిజానిజాలు బయటపెట్టాలని, ప్రశ్నించే ప్రతి ఒక్కరినీ కేసులతో భయపెట్టొద్దని పోలీసులను కోరారు.నేట్లపల్లి శివరామ్ కు వైసీపీ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని, ప్రజా సమస్యలను ప్రశ్నించడం నేరం కాదని, సోషల్ మీడియాలో మాట్లాడే హక్కును గౌరవించాలని డిమాండ్ చేశారు.



# స్వచ్ఛతా హి సేవా -2026 కార్యక్రమంపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి.
తిరుపతి, సెప్టెంబర్, 19: జిల్లాలో స్వచ్ఛతా హి సేవా – 2026 కార్యక్రమం అమలుపై జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు , మున్సిపల్ సిబ్బందితో కలిసి శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లు మరియు కార్యాచరణ ప్రణాళికపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని జిల్లాలో అన్ని శాఖలు, స్థానిక సంస్థలు సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో స్పష్టమైన, శాశ్వతమైన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రత, పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజల్లో అవగాహన మరియు ప్రజల భాగస్వామ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, ప్రభుత్వ శాఖలు, క్షేత్రస్థాయి సిబ్బంది మరియు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల నిర్వహణకే పరిమితం కాకుండా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత మరియు పారిశుధ్య నిర్వహణలో శాశ్వతమైన మెరుగుదలలు సాధించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల అమలును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నిర్వహించిన కార్యక్రమాలను సమగ్రంగా డాక్యుమెంట్ చేసి, నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన తిరుపతి జిల్లా సాధన దిశగా స్వచ్ఛతా హి సేవా- 2026ను ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.



# సన్ రైస్ హాస్పిటల్ వైద్యులచేఉచిత మెడికల్ క్యాంప్ కు విశేష స్పందన

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.
రేణిగుంట పట్టణంలోని జి ఎం స్ట్రీట్ లో శ్రీ అభయ వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక చవితి మహోత్సవాలలో భాగంగా ఆరవ రోజు శనివారం సన్రైజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత మెడికల్ క్యాంప్‌కు విశేష స్పందన లభించింది. సన్రైజ్ హాస్పిటల్ చైర్మన్ ఎన్.బి.ఆర్ భాష, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సందీప్ రెడ్డి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపు లో అధిక మంది ప్రజలు పాల్గొని చికిత్సను పొందారు. అవసరమైన వారికి షుగర్, బిపి, జనరల్ చెకప్ చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ సందీప్ రెడ్డి ని ఘనంగా సత్కరించి ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి మహోత్సవాలలో మా హాస్పిటల్ తరఫున మెడికల్ క్యాంపు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. రేణిగుంటలో నూతనంగా ఏర్పడిన సన్రైజ్ హాస్పిటల్ లో అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉందని తెలిపారు. శ్రీ అభయ వినాయక అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జూలియన్ రాజు మాట్లాడుతూ సన్రైజ్ హాస్పిటల్ సౌజన్యంతో మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమన్నారు. నిపుణులైన వైద్యులు పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. మెడికల్ క్యాంపు నిర్వహించిన హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యోగానంద్, డాక్టర్ గోపికృష్ణ, హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్లు పురుషోత్తం, తేజ, అభయ వినాయక అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్, సుమన్, కళ్యాణ్, పవన్, ప్రభు, మురళి, ధనుంజయ్, హేమాద్రి, మస్తాన్, ప్రదీప్, సుబ్బు హాస్పిటల్ సిబ్బంది దినేష్, సేలం, ఈశ్వరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.





# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహణ

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ( ఎస్ ఏ ఎస్ ఏ)” కార్యక్రమం ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల, తిరుపతి లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఇంచార్జి మెడికల్ సూపరింటెండెంట్ మరియు( హెచ్ ఓ డి) డా. అరుణ ఆధ్వర్యంలో, సివిల్ సర్జన్, ఆర్ ఎం ఓ డా. రామనారాయణ రెడ్డి పర్యవేక్షణలో సమక్షించారు. ఈ నెల థీమ్: సాగర స్వచ్ఛత – నిర్మల్ సాగర్ ఈ సందర్భంగా డా. అరుణ గ మాట్లాడుతూ – “స్వచ్ఛత అనేది ఒకరి బాధ్యత కాదు, అందరి బాధ్యత. ముఖ్యంగా ప్రసూతి ఆసుపత్రిలో పరిశుభ్రత చాలా ముఖ్యం. తల్లీబిడ్డల ఆరోగ్యం పరిశుభ్ర వాతావరణం మీదనే ఆధారపడి ఉంటుంది. ప్రతి ఒక్కరూ ఆసుపత్రిని తమ ఇంటిలా భావించి పరిశుభ్రంగా ఉంచాలి” అని పిలుపునిచ్చారు. డా. రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ – “గముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా, డి ఎం ఈ, ఆదేశాల మేరకు తిరుపతి ఆసుపత్రిలో ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించబడుతుందని అన్నారు. శనివారం రోజువార్డులు, లేబర్ రూమ్స్, ఆపరేషన్ థియేటర్లు, టాయిలెట్స్, క్యాంటీన్, ప్రాంగణం మొత్తం శ్రమదానం ద్వారా శుభ్రం చేయడం జరిగింది” అని తెలిపారు.

నిర్వహించిన కార్యక్రమాలు: 1. ఆసుపత్రి ఆవరణ మొత్తం శ్రమదానం ద్వారా పరిశుభ్రం
2. వైద్యులు, నర్సులు, విద్యార్థులు, సిబ్బంది అందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ
3. పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ చెకప్, కిట్ల పంపిణీ మరియు సన్మానం
4. మొక్కలు నాటడం
5. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన
6.వైద్య శిబిరం ఈ కార్యక్రమంలో వైద్యులు, డా. ప్రసన్న ఠాగూర్, బ్లడ్ బ్యాంకు నోడల్ ఆఫీసర్, డా. శ్రీకర్. నోడల్ ఆఫీసర్, డా అనంత నిర్మలమ్మ, లెక్చరర్ ఇన్ హెల్త్ ఎడ్యుకేషన్ ఉఫ్యామిలీ వెల్ఫేర్, నర్సింగ్ సూపరింటెండెంట్ అమరావతి, హెడ్ నర్సస్ శ్రీమతి శాంత, శివమ్మ, లక్ష్మి , స్టాఫ్ నర్స్, కౌన్సిలర్స్ శ్రీమతి పవిత్ర, బేబీ కుమారి, స్వర్ణ,నర్సింగ్ సిబ్బంది, పారామె డికల్ సిబ్బంది, విద్యార్థులు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమ ఫోటోలను ప్రభుత్వ నిబంధనల మేరకు యాప్‌లో అందుబాటులో ఉంచారు.






# స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న గూడూరు ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సొసైటీ సెంటర్ రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ నందు మునిసిపల్ కార్మికులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పాశిం సునీల్ కుమార్ శాసన సభ్యులు మరియు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ...పరిశుభ్రత, పారిశుధ్యం,వ్యర్థల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమంను 3వ శనివారం రాష్ట్రమంతా కార్యక్రమం ను చేపట్టారు. ప్రజలందరూ ఇలా చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఇళ్లలో ఉన్న చెత్తను రోడ్ పై వేయకుండా మునిసిపల్ కార్యాలయం నుండి చెత్త సేకరణ బండి వచ్చినపుడు చెత్తను అందులో మాత్రమే వేసేలా చూడాలని, అలా కాకుండా బయట ప్రాంతాలలో వేస్తే చుట్టుప్రకల వాళ్లకి రోడ్ పై వెళ్లే వారికి ఇబ్బందిగా ఉంటుందని అన్నారు. కావున ప్రజలు అందరు చుట్టూ ప్రక్కల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు.






# ఎండి అబ్దుల్ రహీం జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గూడూరు ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
గూడూరు రెండో పట్టణం నరసింగరావు పేట నందు జరుగుతున్న పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి ఎండి అబ్దుల్ రహీమ్ జన్మదిన వేడుకలలో పాల్గొని కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన...డాక్టర్ పాశిం సునీల్ కుమార్ శాసన సభ్యులు మరియు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... మైనారిటీ నాయకుడు అబ్దుల్ రహీమ్ గారు పట్టణంలోని మైనారిటీ లను అందరిని ఒక తాటి పైకి తెచ్చి మొన్న ఎలెక్షన్ లలో మైనారిటీ లు అందరూ దాదాపుగా 99 % మంది కూటమి ప్రభుత్వానికే ఓటు వేశారు. వారు ఆ రోజు టౌన్ లో గెలుపుకు కృషి చేసారు కాబట్టే అధికారంలోకి రాగానే వారు నమాజ్ చేసుకోడానికి స్థలం లేదని కోరగా కృతజ్ఞతగా గాంధీనగర్ నందు వారికి స్థలం కేటాయించామని అన్నారు. కూటమి ప్రభుత్వం గెలుపులో అందరి కృషి ఉందని గత ప్రభుత్వం చేసిన అన్యాయాలను మరల తట్టుకోలేకే అందరూ కూటమి ని గెలిపించారు. రాబోయే స్థానిక ఎలెక్షన్ లలో కూడా కూటమి అభ్యర్థుల విజయానికి అందరూ కృషి చేయాలనీ అన్నారు.



# ఎస్. కె.ఆర్ లో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
గూడూరు లోని ఎస్.కె.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత, పారిశుధ్యంపై ప్రత్యేక అవగాహన పారిశుధ్య కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రామ్ ప్రసాద్ నాయకత్వం వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కిరణ్మయి, ఎస్. ఏ.ఎస్. ఏ. కో–ఆర్డినేటర్ డా. ఎ. వి. ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యం మేధో వికాసానికి ఎంతగానో దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా వక్తలు పిలుపునిచ్చారు. అనంతరం ప్రిన్సిపాల్ ,సిబ్బంది , విద్యార్థులు కలిసి కళాశాల క్యాంపస్ లో శ్రమదానం చేసి పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించి పారిశుధ్య పనులు చేపట్టారు. విద్యార్థులు తమ తరగతి గదులను, ప్రయోగశాలలను శుభ్రం చేశారు, జెకెసి ల్యాబ్లో విద్యార్థులు ఇ–వ్యర్థాలను నిర్వహించారు. కార్యక్రమం ముగింపులో, పరిసరాల పరిశుభ్రతను నిరంతరం కాపాడుకుంటామని మరియు “స్వచ్ఛ ఆంధ్ర” లక్ష్య సాధనకు కృషి చేస్తామని కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులందరూ కలిసి “స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ” చేశారు.




# కోట ఎస్సీ గురుకుల పాఠశాల మూసివేత నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి

- అంబేద్కర్ ఎస్సీ గురుకుల పాఠశాలను యాధావిధిగా కొనసాగించాలి
- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డిపి పోలయ్య డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు ,
నెల్లూరు జిల్లా కోటలోని డా. బి.ఆర్. అంబేద్కర్ ఎస్సీ గురుకుల పాఠశాల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోని గురుకుల పాఠశాలను యాధావిధిగా కొనసాగించాలని సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఞా. పోలయ్య గూడూరులో శనివారం నేడొక ప్రకటనలో డిమాండ్ చేశారు.డా. బి. ఆర్. అంబేద్కర్ రాజ గురుకుల పాఠశాల ప్రాంగణాన్ని ఐఐటీ–జేఈఈ, నీట్ కోచింగ్ అందించే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా మార్చాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని డిపి పోలయ్య తీవ్రంగా ఖండించారు. ఎస్సీ విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి కల్పిస్తూ ఎంతోకాలంగా సేవలందిస్తున్న గురుకుల పాఠశాలను ఉన్నట్టుండి మూసివేయడం వల్ల వందలాది మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇలాంటి కీలక నిర్ణయం తీసుకునే ముందు విద్యార్థులు, తల్లిదండ్రులతో చర్చించాల్సిన అవసరం ఉందన్నారు.ఎస్సీ విద్యార్థులకు మెరుగైన విద్య అందించడంతో పాటు ఐఐటీ–జేఈఈ, నీట్ కోచింగ్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం స్వాగతించదగ్గ విషయమేనని, అయితే అందుకోసం ఇప్పటికే కొనసాగుతున్న ఎస్సీ గురుకుల పాఠశాలను మూసివేయడం సరైన విధానం కాదని డిపి.పోలయ్య స్పష్టం చేశారు.గురుకుల పాఠశాలను యథావిధిగా కొనసాగిస్తూ, అవసరమైతే అదే ప్రాంతంలో ప్రత్యేకంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గత రెండు నెలలుగా దళిత సంఘాలు,ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, వామపక్ష పార్టీలు నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేస్తున్న కూటమి ప్రభుత్వం పట్టించుకుపోవటం దారుణం అన్నారు.వెంటనే కూటమి ప్రభుత్వం స్పందించి కోట రాజ గురుకుల పాఠశాల మూసివేత నిర్ణయాని వెనక్కి తీసుకొని అంబేద్కర్ రాజ గురుకుల పాఠశాలను యాధావిధిగా కొనసాగించాలని ఆయన ప్రభుత్వాని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో దళిత సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, వామపక్ష పార్టీలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాని చెప్పాడుతామని ఆయన ప్రభుత్వాని హెచ్చరించారు.



# ఉపాధ్యాయ గణపతి పాటకు విశేష స్పందన

## యువత చెడుదోవ పట్టకుండా మంచి మార్గంలో నడవాలనే సందేశం

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్
పట్టణంలోని బాబు అగ్రహారం వద్ద నవభారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ ఏడాది వినాయక చవితి సందర్భంగా ఉపాధ్యాయ గణపతిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా, మంచి మార్గాన్ని ఎంచుకుని తమ భవిష్యత్తును తామే తీర్చిదిద్దుకోవాలనే సందేశంతో ప్రత్యేకంగా రూపొందించిన పాటకు విశేష స్పందన లభిస్తోంది. శ్రీకాళహస్తి కావమ్మగుడి వీధికి చెందిన గంగపుత్ర గాంధీ, పాటల రచయిత, కవి, యూట్యూబ్ డైరెక్టర్‌గా ఈ సందేశాత్మక పాటను రచించి, చిత్రీకరించారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని భవిష్యత్తును మంచి మార్గంలో తీర్చిదిద్దుకోవాలనే సందేశాన్ని పాట ద్వారా చక్కగా అందించారు. ఈ పాటను పరిశీలించిన శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి అభినందించారు. అలాగే ఆల్ ఇండియా రేడియో ప్రతినిధులు కూడా పాటలోని సామాజిక సందేశాన్ని ప్రశంసించి, గంగపుత్ర గాంధీని ఇంటర్వ్యూ చేశారు.ప్రజల నుంచి వస్తున్న ఆదరణ, కోరిక మేరకు ఈ పాటను ప్రతిరోజూ సాయంత్రం 7 గంటల నుంచి ప్రదర్శిస్తున్నట్లు నవభారత్ యువజన సంఘం సభ్యులు తెలిపారు. పాటకు గరికపాటి లిఖిత్ సాయి ఎడిటింగ్‌ను చక్కగా నిర్వహించారు. గంగపుత్ర గాంధీకి ఘన సన్మానం సామాజిక సందేశంతో కూడిన ఈ పాటను రూపొందించిన సందర్భంగా నవభారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో గంగపుత్ర గాంధీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నవభారత్ యువజన సంఘం అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, న్యాయవాది గుమ్మల్ల రాజేశ్వరరావు, ప్రముఖ వ్యాపారవేత్త ఓరుగంటి నాగేశ్వరరావు, హెల్పింగ్ హ్యాండ్స్ అధినేత మునీర్ భాష, నవభారత్ యువజన సంఘం సభ్యులు చక్రాల మహేష్, బాబా ఫరీద్, రెడ్డి జగదీష్, బాలిశెట్టి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కోకిల చందు, జనసేన నాయకులు గరికపాటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# జౌండీస్‌కు మందులు తీసుకురావడానికి వెళ్లి గల్లంతైన వ్యక్తి ఆచూకీ కోసం పోలీసుల గాలింపు

ప్రజా భూమి ప్రతినిధి తోట్టంబేడు
మండలంలోని, కొత్త కన్నాలి గ్రామానికి చెందిన పి. మునిశేఖర్, వయస్సు 30 సంవత్సరాలు అనే వ్యక్తి గల్లంతైనట్లు అతని తల్లి పి. మునెమ్మ, వయస్సు 46 సంవత్సరాలు, భర్త పి. వెంకటేశ్వర్లు, కొత్త కన్నాలి గ్రామం, తోట్టంబేడు మండలం వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు ప్రకారం, గల్లంతైన పి. మునిసేఖర్ కొంతకాలంగా జౌండీస్ (కామెర్లు) వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో 12తేదీన ఉదయం సుమారు 06.30 గంటలకు, జౌండీస్‌కు మందులు తీసుకురావడానికి తమిళనాడు రాష్ట్రంలోని వలాజా గ్రామానికి వెళ్తున్నట్లు తన కుటుంబ సభ్యులకు తెలిపి ఇంటి నుండి బయలుదేరాడు. అయితే, ఆ తరువాత అతను తిరిగి ఇంటికి చేరుకోలేదు.గల్లంతైన వ్యక్తి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు మరియు బంధువులు వలాజా, తిరుత్తణి మరియు పరిసర ప్రాంతాల్లో, అలాగే బంధువులు మరియు పరిచయస్తుల ఇళ్లలో విస్తృతంగా గాలించినప్పటికీ అతని ఆచూకీ లభించలేదు. గల్లంతైన వ్యక్తి గతంలో కూడా జౌండీస్‌కు మందులు తీసుకోవడానికి వలాజా గ్రామానికి రెండుసార్లు వెళ్లి వచ్చినట్లు ఫిర్యాదుదారు తెలిపారు.ఈ నేపథ్యంలో, ఫిర్యాదుదారు 17-09-2026 తేదీన సాయంత్రం సుమారు 06.30 గంటలకు పోలీస్ స్టేషన్‌కు హాజరై లిఖితపూర్వకంగా ఫిర్యాదు సమర్పించారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, గల్లంతైన వ్యక్తి పి. మునిశేఖర్ ఆచూకీని గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టి, అతని ఆచూకీ కోసం వివిధ కోణాల్లో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.గల్లంతైన వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు లేదా అతనిని ఎక్కడైనా గుర్తించిన వారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించి, పోలీసుల దర్యాప్తుకు సహకరించవలసిందిగా కోరడమైనది.



# రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో అమరావతి జూనియర్ కళాశాల విద్యార్థి ప్రతిభ

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్
పట్టణంలోని ఎం.జి. స్ట్రీట్‌లోని అమరావతి జూనియర్ కళాశాలకు చెందిన ఎంపీసీ మొదటి సంవత్సరం విద్యార్థి కె.ఎస్. భరత్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. సెప్టెంబర్ 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి అండర్–16 పోటీల్లో భరత్ పాల్గొని ప్రతిభను చాటినట్లు ప్రెస్‌నోట్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా అమరావతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాజేష్, కళాశాల సిబ్బంది విద్యార్థిని అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని వారు ఆకాంక్షించారు.



# దక్షిణ భారత చరిత్ర కాంగ్రెస్ సాంస్కృతిక చరిత్ర విభాగ అధ్యక్షుడిగా డాక్టర్ గోవిందు సురేంద్ర

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
45వ దక్షిణ భారత చరిత్ర కాంగ్రెస్ మహాసభల్లో సాంస్కృతిక చరిత్ర విభాగానికి అధ్యక్షుడిగా ఎన్నికైన గూడూరు లోని ఎస్.కె.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకుడు డాక్టర్ గోవిందు సురేంద్రకు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. నవంబర్ నెల లో తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో జరగనున్న 45వ దక్షిణ భారత చరిత్ర కాంగ్రెస్ మహాసభలకు సాంస్కృతిక చరిత్ర విభాగ అధ్యక్షుడిగా డాక్టర్ గోవిందు సురేంద్రకు ఆహ్వానం అందిన సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రాంప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ గోవిందు సురేంద్ర జిల్లాలోని పలు చారిత్రక అంశాలపై విశేష పరిశోధనలు చేస్తూ, విద్యార్థుల్లో చరిత్ర పట్ల ఆసక్తిని పెంపొందిస్తూ చరిత్ర బోధనలో తన ప్రతిభను చాటుకుంటున్నారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఇప్పటికే అనేక పరిశోధనా వ్యాసాలను రచించి, చారిత్రక పరిశోధనా రంగానికి విశేష సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె రాంప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. కిరణ్మయి, డాక్టర్ యశోద, డాక్టర్ కె. లావణ్య, వి.వి.రమణారెడ్డి, ఏ.వి ప్రసాద్, అధ్యాపకేతర సిబ్బంది వినయ్, గోపాల్, జనార్దన్, శైలజ , సిబ్బంది అభినందించారు.



# నేడు హిందూపురంలో వినాయక నిమజ్జనం

**-భారీ పోలీసు బందోబస్తు -8 మంది డీఎస్పీలు, 33 మంది సీఐలు, 47 మంది ఎస్ఐలు**

**-982 మంది పోలీసులతో పకడ్బందీ భద్రత. -శోభాయాత్ర మార్గాల్లో ప్రత్యేక నిఘా**

**-మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు -సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులపై నిఘా -ట్రాఫిక్ మళ్లింపునకు ఏర్పాట్లు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో ఆదివారం జరగనున్న వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు శ్రీ సత్యసాయి జిల్లా అడిషనల్ ఎస్పీ కె.వి. మహేష్ తెలిపారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరిగేలా పోలీసు శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపట్టిందన్నారు. పట్టణంలో శోభాయాత్ర కొనసాగే మార్గాలు, ప్రధాన కూడళ్లు, నిమజ్జన ప్రాంతాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. వినాయక నిమజ్జన బందోబస్తు కోసం 8 మంది డీఎస్పీలు, 33 మంది సీఐలు, 47 మంది ఎస్ఐలు సహా మొత్తం 982 మంది పోలీసు సిబ్బందిని విధుల్లో నియమించినట్లు అడిషనల్ ఎస్పీ మహేష్ వివరించారు. నిమజ్జన శోభాయాత్రలో భారీగా భక్తులు పాల్గొనే అవకాశం ఉండటంతో రద్దీ ప్రాంతాలను ముందుగానే గుర్తించి ఆయా ప్రాంతాల్లో అదనపు బలగాలను



మోహరించనున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా కొనసాగుతుందని చెప్పారు. పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. శోభాయాత్రలో డీజేలు, అధిక శబ్దం, రెచ్చగొట్టే నినాదాలకు తావులేకుండా నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. నిమజ్జన కార్యక్రమం భక్తిభావంతో జరగాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లోనూ పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా, ఇతరులను రెచ్చగొట్టేలా పోస్టులు, సందేశాలు, వీడియోలు ప్రసారం చేస్తే వాటిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని, నిర్ధారణ లేని సమాచారాన్ని ఇతరులకు పంపించవద్దని కోరారు. నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా పట్టణంలో ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా అవసరమైన చోట్ల వాహనాల రాకపోకలను మళ్లించేందుకు చర్యలు చేపట్టినట్లు అడిషనల్ ఎస్పీ తెలిపారు. శోభాయాత్ర కొనసాగే మార్గాల్లో భారీ వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించే అవకాశం ఉందన్నారు. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించి పోలీసులకు సహకరించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించనున్నట్లు మహేష్ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలతోపాటు అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులను క్షుణ్ణంగా పరిశీలించనున్నట్లు చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ముందస్తు చర్యలు తీసుకుంటామన్నారు.

నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులు, మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. శోభాయాత్రలో ఎక్కడైనా ఇబ్బంది ఎదురైతే వెంటనే సమీపంలోని పోలీసు సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రజలు సంయమనం పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని అడిషనల్ ఎస్పీ మహేష్ కోరారు. పట్టణ ప్రజలంతా సమన్వయంతో వ్యవహరిస్తే నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## నిరుద్యోగ యువతకు శుభవార్త

**- 892 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ నోటిఫికేషన్లు**

**- టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యాసిన్**

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో 892 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ నోటిఫికేషన్లు జారీ చేయడం నిరుద్యోగ యువతకు శుభవార్త అని టీఎన్ఎస్ఎఫ్ కడప జిల్లా కార్యదర్శి యాసిన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పట్టణంలో యాసిన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ నియామక ప్రక్రియను చేపట్టిందన్నారు. 163 గ్రూప్-1 పోస్టులతోపాటు మరో 729 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసినట్లు తెలిపారు. గ్రూప్-1 పోస్టులకు అక్టోబరు 6 నుంచి 27 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారని పేర్కొన్నారు. గరిష్ఠ వయోపరిమితిని 34 నుంచి 44 ఏళ్లకు పెంచడం ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ప్రయోజనకరమన్నారు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా నియామక ప్రక్రియను ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కడప జిల్లా నిరుద్యోగ యువత, విద్యార్థుల తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు యాసిన్ కృతజ్ఞతలు తెలిపారు.

## 1,02,116 రూ.లకు గణేశుడి లడ్డూ దక్కించుకున్న మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని స్వామి వివేకానంద స్కూల్ సమీపంలో శనివారం నిర్వహించిన గణేశుడి లడ్డూ వేలంపాటలో మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి రూ.1,02,116కు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు బ్యాండు వాయిద్యాలతో ఆయనను ఇంటి వరకు తీసుకెళ్లారు. గణేశుడి లడ్డూ దక్కించుకోవడం ఆనందంగా ఉందని, మంచి వర్షాలతో రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని చెన్నారెడ్డి ఆకాంక్షించారు.

## నీట్‌లో శ్రీచైతన్య పూర్వ విద్యార్థిని ప్రతిభ

**- ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు**

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని చెర్లోపల్లి హర్షిత నీట్-యూజీలో ప్రతిభ కనబరిచి వైద్య విద్యలో ప్రవేశం సాధించారు. ఇటీవల వెలువడిన నీట్-యూజీ ఫలితాల్లో 478 మార్కులు సాధించి అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు పొందారు. హర్షిత సాధించిన విజయంపై శ్రీచైతన్య కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణి రెడ్డి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కష్టపడి చదివి వైద్య విద్యలో సీటు సాధించడం పాఠశాలకు గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా చక్రపాణిరెడ్డి హర్షితను అభినందించి బహుమతి అందజేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి మంచి వైద్యురాలిగా సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.

## పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి చిహ్నం

**- ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. జె. దీప్తి**

ప్రజాభూమి, వేంపల్లె

పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యకరమైన జీవితానికి చిహ్నమని ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీ క్యాంపస్ ఎన్ఎస్ఎస్ విభాగం కోఆర్డినేటర్ డా. జె. దీప్తి అన్నారు. శనివారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో క్యాంపస్‌లోని ఆట స్థలంలో పెరిగిన పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు, చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. దీప్తి మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆట స్థలాలను స్వయంగా శుభ్రం చేసుకోవడం ద్వారా పరిశుభ్రతపై అవగాహన పెంపొందుతుందని తెలిపారు.




ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పట్ల బాధ్యత కలిగి ఉండాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంపొందడంతో పాటు వారి మధ్య సత్సంబంధాలు ఏర్పడతాయని క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్ తెలిపారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, విద్యార్థి వాలంటీర్లు, కోఆర్డినేటర్లను డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి డా. పి. రవికుమార్, డీన్ అకడమిక్స్ రమేష్ కైలాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు అరుణ్ కుమార్ రెడ్డి, కోటేశ్వరి, తిరుపతి రెడ్డి, సుబ్బరాయుడు, గోవర్ధన్, సత్యానంద రామ్, అనిత, డా. కొనప్ప, డా. రత్నకుమారి, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఆలయ అభివృద్ధికి సహకరించండి!

**-దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి కుమార రాజారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి..!**

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:



చంద్రగిరి తొండవాడ వద్ద ముక్కోటిలో వెలసిన శ్రీ ఆనంద వల్లి సమేత శ్రీ అగస్త్యేశ్వరస్వామి వారి దేవాలయాన్ని సందర్శించాలని ఆలయానికి ఉన్న చరిత్ర ఆధారంగా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలలో దేవాదాయశాఖను భాగస్వామ్యం చేయాలని స్థానిక భక్తులుగా కుమార రాజారెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి,సుభాష్ రెడ్డి, శ్రీకర్ రెడ్డి లు శనివారం నెల్లూరులోని ఆనం రామనారాయణరెడ్డి వారి నివాసంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ మొగిలి ఇందుమౌళి రెడ్డి సూచనల మేరకు మర్యాదపూర్వకంగా కలిసి, ముక్కోటి ఆలయ డైరీని బహుకరించి ఆలయాన్ని సందర్శించవలసినదిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ తొండవాడ గ్రామంతో ముక్కోటి ఆలయంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని ఆలయ అభివృద్ధికి దేవాదాయశాఖ ద్వారా తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని త్వరలో ఆలయాన్ని సందర్శిస్తానని తెలియజేశారు.ముక్కోటి ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని గొప్ప మనసుతో తెలియజేసిన రామనారాయణ రెడ్డి కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జనసేనపార్టీ ఆధ్వర్యంలో శ్రీ జ్ఞాన ప్రసూనాంబ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ.

ప్రజా భూమి ప్రతినిధి

శ్రీ కాళహస్తి టౌన్



శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు ఈరోజు శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్, జనసేన పార్టీ నాయకులు కొట్టే సాయి ప్రసాద్ క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకొని అన్ని రంగాలలో ప్రతిభ కనబరచాలని సూచించారు. దేవస్థానం ఆధ్వర్యంలో విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కుమార్, జయప్రకాష్, మహేష్, గరికపాటి చంద్ర, చిరంజీవి, పసుపులేటి నవీన్, పర్వతాల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో డ్రైవర్ -చెన్నై బస్సు రద్దు

**-రిజర్వేషన్ చేసుకున్న 22 మంది ప్రయాణికులకు తప్పని నిరాశ**

**-డ్రైవర్ తీరుపై ప్రయాణికుల ఆగ్రహం**

**-డిపో అధికారుల ప్రత్యామ్నాయ ప్రయత్నాలు విఫలం**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం నుంచి చెన్నై వెళ్లాల్సిన ఆర్టీసీ బస్సు ఆదివారం రద్దు కావడంతో ముందస్తుగా రిజర్వేషన్ చేసుకున్న 22 మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బస్సులో విధులు నిర్వహించాల్సిన ఇద్దరు డ్రైవర్లలో ఒకరు మద్యం మత్తులో బస్టాండ్‌కు రావడం, మరో డ్రైవర్ అందుబాటులో లేకపోవడంతో సర్వీసును రద్దు చేయాల్సి వచ్చిందని డిపో మేనేజర్ రామకృష్ణ తెలిపారు. ఆదివారం హిందూపురం నుంచి చెన్నై వెళ్లేందుకు 16 మంది, పాలసముద్రం నుంచి మరో ఆరుగురు ప్రయాణికులు ముందస్తుగా టికెట్లు రిజర్వేషన్ చేసుకున్నారు. దీంతో రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు నిర్ణీత సమయానికి హిందూపురం బస్టాండ్‌కు చేరుకుని చెన్నై బస్సు కోసం వేచి ఉన్నారు. అయితే బస్సును బస్టాండ్‌లోకి తీసుకొచ్చిన డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు గుర్తించడంతో ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని మద్యం మత్తులో ఉన్న డ్రైవర్‌తో బస్సును నడిపించేందుకు అనుమతించలేదు. ఒక బస్సుకు ఇద్దరు డ్రైవర్లు విధుల్లో ఉండాల్సి ఉండగా, రెండో డ్రైవర్ వస్తానని చెప్పి అనంతరం తన సెల్‌ఫోన్ స్విచ్ఆఫ్ చేసుకుని అందుబాటులో లేకుండా పోయినట్లు సమాచారం. దీంతో ప్రత్యామ్నాయ డ్రైవర్ కోసం డిపో అధికారులు ప్రయత్నించారు. అయితే ఇది అద్దె బస్సు కావడంతో మరో డ్రైవర్‌ను ఏర్పాటు చేయడం సాధ్యపడలేదని డిపో మేనేజర్ తెలిపారు. చివరకు ప్రయాణికుల భద్రతను పరిగణనలోకి తీసుకుని చెన్నై సర్వీసును రద్దు చేయాల్సి వచ్చిందన్నారు. ముందస్తుగా రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులకు టికెట్ మొత్తాన్ని తిరిగి చెల్లించినట్లు వివరించారు. ముందస్తుగా రిజర్వేషన్ చేసుకుని సమయానికి బస్టాండ్‌కు చేరుకున్నప్పటికీ బస్సు రద్దు కావడంతో ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దూరప్రాంతాలకు వెళ్లే సర్వీసులకు డ్రైవర్ల అందుబాటు, వారి విధుల నిర్వహణపై ఆర్టీసీ అధికారులు మరింత పర్యవేక్షణ చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ది స్కూల్ లో విద్యార్థులకు... మాక్ (నమూనా)ఎన్నికలు

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలపై అవగాహన కోసం ద స్కూల్ నందు శనివారం పాఠశాలలో 7, 8 తరగతి విద్యార్థులకు మాక్ (నమూనా) ఎన్నికలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయురాలు పి.విశాల తెలిపారు. విద్యార్థులు నాలుగు పార్టీలు నుండి పోటీ అభ్యర్థులుగా, ఒక స్నేహ పూర్వక వాతావరణంలో బ్యాలెట్ ఓటు పద్ధతిలో జరిగాయి అని అన్నారు. ఉదయం ప్రార్థనా సమయంలో నామినేషన్ పత్రాల సమర్పణ, పరిశీలన తోపాటు, పోటీ విద్యార్థులు తమ మేనిఫెస్టోలోని అభివృద్ధి పనులను వివరించారు. ప్రచార అనంతరం మధ్యాహ్నం నుండి పోలింగ్ జరిగింది. ఓట్లు లెక్కింపుతో, విజేతలైన అభ్యర్థులను ఎన్నికల అధికారులైన ఉపాధ్యాయులు ప్రకటించి, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయులు ఎస్.బాలచందర్, గాయత్రి, హెలెన్ దోరతి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సహజ వ్యవసాయానికి ప్రోత్సాహం పిఎండిఎస్ విత్తన కిట్ల పంపిణీ జనసేన నాయకుడు దండి నరేంద్ర

**నేలను కాపాడుదాం -- రైతును బలోపేతం చేద్దాం**

**- ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత**

ప్రజాభూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి రూరల్



ప్రకృతి/ సహజ వ్యవసాయం, నేల సారవంతత, నాణ్యమైన పంటలపై రైతుల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వం వ్యవసాయ శాఖ వారి సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ పిఎండిఎస్ విత్తన కిట్ల ప్రాధాన్యతను శ్రీ కాళహస్తి నియోజకవర్గ రైతులకు వివరిస్తూ ప్రకృతి వ్యవసాయం వైపు ప్రోత్సహిస్తున్న జనసేన నాయకులు దండి నరేంద్ర పిఎండిఎస్ విత్తన మిశ్రమం -- ప్రకృతికి, నేలకు, రైతుకు మేలు సుమారు 30--35 రకాల విత్తనాల మిశ్రమం తొలి వర్షాలను సద్వినియోగం చేసుకుని నేలలో తేమ, పచ్చదనం, సేంద్రియ పదార్థం, జీవసారాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుంది. పంటల వైవిధ్యంతో నేల ఆరోగ్యం, సహజ వ్యవసాయానికి బలమైన పునాది ఏర్పడుతుంది.

రైతు అభివృద్ధి -- ఆరోగ్యకరమైన సమాజం

సహజ పద్ధతుల్లో నాణ్యమైన పంటల సాగు ద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడంతో పాటు, రైతులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు, ఆదాయానికి దోహదపడే అవకాశం ఉంది.

జగ్గరాజుపల్లి రైతుల ఆసక్తికి అభినందనలు

శ్రీ కాళహస్తి మండలం లోని జగ్గరాజుపల్లి గ్రామానికి చెందిన చిన్న రాయుడు, రామయ్య పిఎండిఎస్ విత్తన కిట్లను స్వీకరించారు. సహజ వ్యవసాయం వైపు రైతులు ముందుకు రావడం అభినందనీయం.

పిఎండిఎస్ కిట్లు -- రైతులకు అందుబాటులో ఒక్కో బ్యాగ్‌లో 10 కిలోల విత్తన మిశ్రమం ఉంటుంది. ఎకరానికి 10-15నెస్త్ర అవసరమైన పరిమాణం పంట, స్థానిక పరిస్థితుల ఆధారంగా మారవచ్చు. పిఎండిఎస్ విత్తన కిట్లు అవసరమైన రైతులు జనసేన నాయకులు దండి నరేంద్ర 9676935556 ను సంప్రదించవచ్చు. సహజ వ్యవసాయం.. ఆరోగ్యకరమైన ఆహారం.. ఆరోగ్యకరమైనసమాజం..బలమైన రైతు..వికసిత్ భారత్ లక్ష్యం అని జనసేన నాయకులు దండి నరేంద్ర పేర్కొన్నారు

## ఒత్తిడి లేనిది ఫిన్లాండ్ విద్యా విధానం

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు



మండలంలోని దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ ఉపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఒత్తిడి లేని ,ఆడుతూ పాడుతూ నేర్చుకొనే విద్యావిధానం ఫిన్లాండ్ లో అమలవుతోందని పెద్ద కన్నలి క్లస్టర్ సమావేశంలో ఫిన్లాండ్ విద్యా అధ్యయన పర్యటన విషయాలను ఉపాధ్యాయులకు తెలియచేసారు. సమావేశం అనంతరం ప్రధానోపాధ్యయురాలు లత బాలసుబ్రమణ్యంని సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొట్టంబేడు మండలం నుండి ఫిన్లాండ్ పర్యటనకు బాలు వెళ్ళడం మండలానికే గర్వకారణం అని కొనియాడారు.

## ఖైదీలకు ఉచిత న్యాయ సేవలు సద్వినియోగం చేసుకోవాలి: జడ్జి చంద్రశేఖర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ఖైదీలకు ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి ఎం.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రామ్ గోపాల్ సూచనల మేరకు శనివారం పులివెందు ల సబ్ జైలులో ని లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ఆయన సందర్శించి, రిజిస్టర్లను పరిశీలించారు. ఖైదీల కేసులు, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.అర్హులైన ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని, సమస్యలు ఉంటే మండల న్యాయ సేవా కమిటీని లేదా 15100 టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ ను సంప్రదించాలని సూచించారు.

## తోటతిమ్మయ్యగారిపల్లి గ్రామాల్లో నీటి సమస్యలకు తక్షణ పరిష్కారం...!

ప్రజాభూమి ప్రతినిధి, పాకాల

(చంద్రగిరి)



తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండల లోని దిగువ వాలపులవారిపల్లి మరియు తోటతిమ్మయ్యగారిపల్లి గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యలను టీ.టీ.పల్లి పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ హేమంత్ చౌదరి దద్దాల,బూత్ ఇన్‌చార్జ్ సిద్ధయ్య నాయుడు కలిసి ఎమ్మెల్యే నాని దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.సమస్యలను తెలియజేయగానే చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని వెంటనే స్పందించి దిగువ వాలపులవారిపల్లి గ్రామంలోని హ్యాండ్ పంప్ ని రిపేర్ చేయించి నీరు వచ్చేలా చర్యలు తీసుకున్నారు.అదేవిధంగా తోటతిమ్మయ్యగారిపల్లి గ్రామంలోని నీటి సమస్య పరిష్కారానికి కూడా వెంటనే స్పందించి,మొగరాల సెక్రటరీ ఎల్.చంద్రబాబు నాయుడు సహకారంతో బోరులోకి అవసరమైన పైపులు మరియు కేబుల్ వైర్‌ను అమర్చడం జరిగింది.ప్రజల సమస్యలను తెలుసుకోవడమే కాకుండా,వాటికి తక్షణ పరిష్కారం చూపించేందుకు స్పందించిన ఎమ్మెల్యే నాని కి,సహకరించిన ప్రతి ఒక్కరికీ గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేసారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు



ఆదివారం 20 సెప్టెంబరు 2026

# బీటెక్ రవి వ్యాఖ్యలపై మండిపడ్డ లింగాల వైసీపీ నేతలు

## రైతుల పట్ల బీటెక్ రవికి చిత్తశుద్ధి లేదు - బీటెక్ రవి పులివెందులకు చేసింది శూన్యం లింగాల వైసిపి నేతల ఆరోపణ

ప్రజాభూమి, పులివెందుల

బీటెక్ రవి ప్రెస్ మీట్ పై లింగాల మండల వైసీపీ నాయకులు మండిపడ్డారు. శనివారం స్థానిక భాకరాపురం క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ బీటెక్ రవి రైతుల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గత ఆరు నెలలుగా ఎల్ నినో ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేస్తున్నా, 10 టీఎంసీల సామర్థ్యం ఉన్న సీబీఆర్ డ్యామ్‌ను పూర్తిస్థాయిలో నింపే ప్రయత్నం చేయలేదని, ఇప్పుడు 3 టీఎంసీల నీటితో వెలవెలబోతోందని విమర్శించారు. దీనికి కారణం బీటెక్ రవి చేతకాని



తనమేనన్నారు. చంద్రబాబు లింగాల మండల రైతుల జీడీపీ వైజాగ్ జీడీపీతో సమానమని గొప్పలు చెబుతున్నారే తప్ప చెరువులకు నీళ్లు నింపే బాధ్యత తీసుకోవడం లేదన్నారు. బీటెక్ రవి ఎంపీ అవినాష్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డిలను విమర్శించడం, వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం తప్ప పులివెందులకు చేసింది శూన్యమన్నారు. అరటి రైతులకు ఉపయోగపడే బనానా ప్రాసెసింగ్ కోల్డ్ స్టోరేజ్‌ను ఉపయోగంలోకి తీసుకురాకపోవడానికి, పులివెందుల మెడికల్ కాలేజీకి వచ్చిన 50 సీట్లను రద్దు చేయడానికి బీటెక్ రవి చేతకానితనమే కారణమన్నారు. ఈ విషయంపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు తమతో కలిసి చంద్రబాబుపై పోరాడాలని సవాల్ విసిరారు. ప్రతి ఏడాది అకాల వర్షాల వల్ల కోట్ల రూపాయలు నష్టపోతున్న అరటి రైతులకు పరిహారం విషయంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయ మన్నారు. కార్యక్రమంలో రైతు విభాగం అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ బాబు రెడ్డి, నాయకులు సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, సూర్య నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లు పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకోండి

### -మండల వ్యాప్తంగా 52 పోలింగ్ కేంద్రాలు

### -43,155 మంది ఓటర్లు -ఎంపీడీవో దామోదరమ్మ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ఓటర్లు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రం వివరాలను ముందుగానే తెలుసుకోవాలని హిందూపురం ఎంపీడీవో దామోదరమ్మ సూచించారు. మండల వ్యాప్తంగా మొత్తం 52 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన తుది జాబితాను అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డుల్లో ప్రజల పరిశీలన కోసం ప్రచురించినట్లు వివరించారు. 2026 ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి తుది పోలింగ్ స్టేషన్ల జాబితాను శనివారం హిందూపురం మండల పరిషత్ కార్యాలయంలో ప్రచురించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డుల్లో అందుబాటులో ఉంచిన జాబితాలో పోలింగ్ స్టేషన్ పేరు, పోలింగ్ కేంద్రం ఉన్న ప్రాంతం, ఇతర వివరాలను ప్రజలు పరిశీలించుకోవచ్చని ఎంపీడీవో తెలిపారు. హిందూపురం మండలంలో మొత్తం 43,155 మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. వీరిలో పురుషులు 21,563 మంది, మహిళలు 21,590 మంది, ఇతరులు ఇద్దరు ఉన్నారని వివరించారు. ఓటర్లు తమ గ్రామానికి సంబంధించిన పోలింగ్ కేంద్రం వివరాలను ముందుగానే పరిశీలించుకుని ఎన్నికల రోజున ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్, ఏవోతో పాటు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

### - మండపాల నిర్వాహకులకు పలు సూచనలు

### - సీఐ టి. నరసింహులు



ప్రజాభూమి, వేంపల్లె

వినాయక చవితిని పురస్కరించుకుని వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం నేపథ్యంలో సీఐ టి. నరసింహులు శనివారం స్థానిక పట్టణంలోని శ్రీరామ్‌నగర్, అమ్మవారిశాల, బీడాలమిట్ట, గండి రోడ్డు, బలిజ వీధి ప్రాంతాల్లోని వినాయక మండపాలను సందర్శించారు. ఆయా ప్రాంతాల్లో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి, మండపాల నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నిమజ్జన సమయంలో పోలీసులకు సహకరించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా భక్తిశ్రద్ధలతో వినాయక విగ్రహాల నిమజ్జనాన్ని పూర్తి చేయాలని సీఐ నరసింహులు కోరారు.

# నార్పలలో గ్రీన్ షాప్ ప్రారంభం

### పొడి వ్యర్థాలు అందించి నిత్యావసర వస్తువులు పొందే అవకాశం

ప్రజా భూమి నార్పల



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు నార్పల గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట గ్రీన్ షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మమతా దేవి మాట్లాడుతూ ఇళ్లలో వాడి పడేసిన పనికిరాని పొడి వ్యర్థాలను గ్రీన్ షాప్‌కు అందించి, వాటికి బదులుగా ఇంటికి అవసరమైన నిత్యావసర వస్తువులను పొందవచ్చని తెలిపారు. పొడి వ్యర్థాలను సక్రమంగా సేకరించి పునర్వినియోగానికి అందుబాటులోకి తీసుకురావడం, గ్రామంలో పరిశుభ్రతను పెంపొందించడం గ్రీన్ షాప్ ప్రధాన ఉద్దేశమని వివరించారు. డిప్యూటీ ఎంపీడీవో శ్యామల మాట్లాడుతూ గృహిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇళ్లలో పేరుకుపోయే పొడి వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రీన్ షాప్‌కు అందించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, మదన్, తరుణ్, గౌషియా, నిరంజన్‌తో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ అవగాహన

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ

ప్రజా భూమి శింగనమల



శింగనమల మండల పరిధిలోని సలకంచెరువు గ్రామం శోధన పల్లి గ్రామంలో ఐఇసి ఇంటెన్సిఫైడ్ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ క్యాంపెయిన్ ఐ ఈ సి, హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ అవగాహన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ అనంతపురం జిల్లా ,దిశా లెడ్ లింక్ వర్కర్ స్కీమ్ వారు ఆధ్వర్యంలో ఐఇసి క్యాంపెయిన్ యాక్టివిటీస్ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్పి రమేష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో అందరూ కూడా హెచ్.ఐ.వి. అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే హెచ్.ఐ.వి. వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు గురించి వివారించారు. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఏ ఆర్ టి మందులు,టోల్ ఫ్రీ నెంబర్ 1097 , క్యూఆర్ కోడ్, గూర్చి తెలిపారు. ఈ కార్యక్రమంలో జొన్నలు సూపర్వైజర్ కె వెంకట శ్రీరాములు అలాగే శోధన పల్లి హై స్కూల్ లో హెచ్ ఎం నాగరాజు మరియు సలకం చెరువు హైస్కూల్లో హెచ్ఎం ఎలిజిబెత్ మేడం అలాగే వర్కర్స్ పి విజయ్ భాస్కర్ మరియు కె మారుతి ప్రసాద్ అలాగే పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే 100 మందితో కోడ్ స్కాన్ చేయించడం జరిగింది.

# గురుకులంలో ప్రభుత్వ సరుకులపై ఆరోపణలు

### బియ్యం, నిత్యావసర సరుకుల నిర్వహణపై విచారణకు డిమాండ్

ప్రజా భూమి నార్పల

మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రభుత్వం అందిస్తున్న బియ్యం, నిత్యావసర సరుకుల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. విద్యార్థులకు చేరాల్సిన ప్రభుత్వ సరుకులు పక్కదారి పట్టాయనే ఆరోపణలు వెలుగులోకి రావడం కలకలం రేపుతోంది. ప్రభుత్వం విద్యార్థుల కోసం అందిస్తున్న సరుకుల నిర్వహణలో పాఠశాల సిబ్బంది వ్యవహారశైలిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిన అనంతరం పాఠశాల యాజమాన్యం నుంచి వస్తున్న వివరణల్లో మార్పులు ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. తొలుత ఒక విధంగా, అనంతరం మరో విధంగా సమాధానాలు ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో పాఠశాలలోని స్టాక్ రిజిస్టర్లు, బియ్యం మరియు నిత్యావసర సరుకుల నిల్వలు, కొనుగోలు వివరాలు, విద్యార్థులకు పంపిణీ చేసిన సరుకుల వివరాలను ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు. ఆరోపణలు వాస్తవమని విచారణలో తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్పందన**

గురుకుల పాఠశాలలో ప్రభుత్వ సరుకుల వ్యవహారంపై ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్పందించారు. ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఉన్నతాధికారులను కోరారు. విచారణలో ఎవరైనా తప్పు చేసినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం అందిస్తున్న బియ్యం, నిత్యావసర సరుకులు, ఇతర సదుపాయాలు పూర్తిస్థాయిలో విద్యార్థులకే అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమం విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఆరోపణలు నిజమా? కాదా? అనే విషయం అధికారుల సమగ్ర విచారణలో తేలాల్సి ఉంది. దీంతో గురుకుల పాఠశాలలో ప్రభుత్వ సరుకుల నిర్వహణపై అధికారుల విచారణపై స్థానికుల్లో ఆసక్తి నెలకొంది.

# మృత టీడీపీ కార్యకర్తకు నివాళులు

### బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఆలం నరసానాయుడు భరోసా



ప్రజా భూమి నార్పల

మండలంలోని నల్లపరెడ్డిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త రబ్బగుండు రామ్మోహన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు మృతదేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వివరాల ప్రకారం.. నల్లపరెడ్డిపల్లికి చెందిన కృష్ణమూర్తి ద్విచక్ర వాహనం నడుపుతుండగా, రామ్మోహన్ వెనుక కూర్చొని తాడిమర్రి మండలం కునుకుంట్ల గ్రామం నుంచి స్వగ్రామానికి వస్తున్నారు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడటంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. రామ్మోహన్ పరిస్థితి విషమంగా ఉండటంతో బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. రామ్మోహన్ మృతి విషయం తెలుసుకున్న ఆలం నరసానాయుడు మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

## వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం



అనంతపురం నగరంలోని వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తనిఖీ చేశారు. శనివారం వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ కార్యాలయానికి వచ్చిన జిల్లా కలెక్టర్‌కు ఏఐ ఆధారిత పన్నుల విధానాన్ని వాణిజ్య పన్నుల శాఖ వివరించింది. ఈ సందర్భంగా డిపార్ట్‌మెంట్ యొక్క సమీకృత డిజిటల్ ప్లాట్‌ఫారమ్ అయిన జుణ నెక్స్ట్ జెన్ పోర్టల్, ఆంధ్రప్రదేశ్ గురించి సవివరంగా ప్రదర్శించారు. ఈ పోర్టల్ డిపార్ట్‌మెంట్ మరియు పన్ను చెల్లింపుదారుల కోసం రిజిస్ట్రేషన్, రిటర్న్ ఫైలింగ్, పరిశీలన మరియు రికవరీ విధులను ఎలా సులభతరం చేసిందో జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఇందులో భాగంగా ప్రత్యేకంగా మూడు ఏఐ-సామర్థ్యం గల మాడ్యూళ్ల పనితీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ౹ూ× రిటర్న్ స్క్రూటినీ మాడ్యూల్ పన్ను చెల్లింపుదారులు దాఖలు చేసిన రిటర్న్‌లను స్వయంచాలకంగా విశ్లేషిస్తుంది, ఇ-వే బిల్ డేటాలోని వ్యత్యాసాలను అసాధారణతలను గుర్తిస్తుంది, మరియు అధికారుల కోసం రిస్క్-ఆధారిత స్క్రూటినీ అవుట్‌పుట్‌లను రూపొందిస్తుంది. ఈ మాడ్యూల్ మాన్యువల్ శ్రమను గణనీయంగా తగ్గిస్తుంది, స్క్రూటినీ ప్రక్రియకు నిష్పాక్షికతను, ఏకరూపతను తీసుకువస్తుంది. +ూ బకాయిల ఆస్తి సమాచార మాడ్యూల్, ఇది బకాయిపడిన డీలర్ల యొక్క చరాచర ఆస్తులకు సంబంధించిన సమాచారాన్ని పలు వనరుల నుండి ఏకీకృతం చేస్తుంది. దీనివల్ల అధికారులు జప్తు చేయదగిన ఆస్తులను గుర్తించి, నిర్ధారిత బకాయిల వసూలును ఒక నిర్దిష్ట లక్ష్యంతో, కాలపరిమితిలోగా చేపట్టగలుగుతారు. లీగల్ మాడ్యూల్, సంబంధిత శాసన నిబంధనలు, సర్క్యులర్‌లు మరియు కేసు చట్టాలను తిరిగి పొందడం ద్వారా, మరియు కౌంటర్-అఫిడవిట్‌లు, ప్రత్యుత్తరాల తయారీకి మద్దతు ఇవ్వడం ద్వారా అధికారులకు వ్యాజ్యపు పనిలో సహాయపడుతుంది, తద్వారా హైకోర్టు మరియు అప్పీలేట్ అధికారుల ముందు డిపార్ట్‌మెంట్ యొక్క రక్షణ నాణ్యతను, సమయపాలనను మెరుగుపరుస్తుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతి మాడ్యూల్ పనితీరుపై అధికారులతో సంభాషించి, అనంతపురము డివిజన్‌లో పరిశీలన పరిధి, బకాయిల వసూలు, వ్యాజ్యాల పరిష్కారం పరంగా సాధించిన ఫలితాల గురించి ఆరా తీశారు. ఈ చొరవను అభినందిస్తూ, పన్నుల పరిపాలనలో కృత్రిమ మేధ వినియోగం పారదర్శకత, సామర్థ్యం, జవాబుదారీతనం దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు అని, అలాగే డేటా ఆధారిత అమలు జిల్లా ఆదాయ స్థితిని బలోపేతం చేస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆదాయ వసూళ్లను పెంచడానికి మరియు బకాయిల సకాల వసూలును నిర్ధారించడానికి ఈ సాధనాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అనంతపురం సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ (ఎస్టి) పి.మౌనిక, అసిస్టెంట్ కమిషనర్ (ఎస్టీ) కె.రాకేష్, కళ్యాణదుర్గం అసిస్టెంట్ కమిషనర్ (ఎస్టీ) బి.సునీత మాడ్యూళ్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అనంతపురము డివిజన్‌కు చెందిన ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జన వేడుకలు

### - భక్తుల కోలాహలం మధ్య నిమజ్జనానికి తరలింపు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శనివారం వినాయక నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గాండ్ల వీధిలోని వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వినాయక విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి భక్తుల కోలాహలం మధ్య నందిపల్లె సమీపంలోని చెరువు వద్దకు తరలించారు. భక్తులు నృత్యాలు చేస్తూ, గణనాథుడి నామస్మరణతో ఉత్సాహంగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. చెరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ టి. నరసింహులు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. నిర్వాహకులు, భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో సింగారెడ్డి శివకృష్ణారెడ్డి, నంభూరి సుదర్శన్ (దాస్), జయశంకర్ రెడ్డి, సాయి కృష్ణా రెడ్డి, డ్రైవర్ బాబు, బండి శ్రీకాంత్, కమటం హరికుమార్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు కంతూరి వెంకటేష్, శ్రీవృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ సభ్యులు రామాంజనేయులు, అనీల్, గురు ప్రసాద్, ఆదిత్యా రెడ్డి, గంగాధర్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యా గణపతి నిమజ్జనం

### -వేలంలో రూ.25 వేలుకు లడ్డూ ప్రసాదం, వెండి ప్రతిమ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డు ఎస్.సడ్లపల్లి గ్రామంలో విద్యా గణపతి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. గ్రామంలోని కమ్యూనిటీ హాలులో ఐదు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో గణపతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో స్వామివారి లడ్డూ ప్రసాదంతో పాటు వెండి ప్రతిమను అదే గ్రామానికి చెందిన పెద్ది రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి రూ. 25 వేలుకు సొంతం చేసుకున్నారు. అనంతరం శనివారంవిద్యా గణపతి ప్రతిమ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా గణపతి ప్రతిమను ఊరేగింపుగా తీసుకెళ్లారు. యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొని కేరింతలు, భక్తి నినాదాలతో సందడి చేశారు. అనంతరం సంప్రదాయబద్ధంగా గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలికారు.

## పుట్లూరులో పర్యటించిన ఎమ్మెల్యే బండారి శ్రావణి శ్రీ. పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఎమ్మెల్యే.

ప్రజాభూమి, పుట్లూరు. పుట్లూరు మండల కేంద్రంలో శనివారం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పర్యటించడం జరిగింది. పుట్లూరు మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికలపాఠశాలలో అదనపు తరగతుల గదుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అదనపు తరగతి గదుల సౌకర్యాలు కల్పించడంపై విద్యార్థులు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో కలిపి ఉత్సాహంగా సెల్ఫీలు దిగి విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించారు. మీకు ఏ సమస్య వచ్చినా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ విద్యార్థులు భవనాలు లేక అవస్థలు పడుతుండడంతో ప్రభుత్వం ఏపీసీసీ నిధులతో రూ1.60 కోట్లతో భవనాలను నిర్మించడం జరిగిందని, తరగతి గదులతో పాటు కంప్యూటర్, సైన్స్ లాబ్ లను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ తో పాటు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వెలుగు కార్యాలయం వద్ద కష్టం హైరింగ్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగినది. వెలుగు కార్యాలయం వద్ద డాక్రా మహిళలతో మన డబ్బులు - మన లెక్కలు కార్యక్రమంలో పాల్గొని మహిళలతో సమావేశం నిర్వహించారు. తరువాత టిడిపి కేడర్ తో సమావేశం, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. పుట్లూరు గ్రామ సమీపంలోని బ్రాంచ్ కెనాల్ వద్దనున్న వంతెన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కరువు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపి కరువు సాయము తీసుకురావాలి.

**భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులు రెడ్డి.**

ప్రజాభూమి, పుట్లూరు.



భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి ఒక వినతి పత్రం ఇవ్వడము జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో ఎల్ నినో ప్రభావము వలన వర్షాలు సరిగ్గా కురవడం లేదు మరియు మన అనంతపురము జిల్లా దేశములోనే రెండవ కరువు జిల్లా కావున మన శింగనమల నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల్లో కరువు సాయము క్రింద ప్రతి కుటుంబానికి డ్వాక్రా రుణాలు, 50 శాతము రుణమాఫీ చేయాలని అలాగే వర్షాభావ పరిస్థితుల వల్ల పంట వేయని, పంట వేసి నష్టపోయిన రైతులకు సమర్థవంతంగా ఈ క్రాప్ బుకింగ్ నిర్వహించి లక్ష రూపాయలు క్రాప్ లోన్ రుణమాఫీ చేయాలని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వా దృష్టికి తీసుకుపోవాలని ఎంఎల్ఏ బండారు శ్రావణిశ్రీ కి విజ్ఞప్తి చేయడం జరిగినది. అలాగే పుట్లూరు మండలంలో పుట్లూరు,కోమటికుంట్ల, గరుగుచింతల పల్లి చెరువులు నీటితో నింపడానికి సుబ్బరాయుడు సాగర్ డ్యాం నుంచి రామలింగయ్య పల్లి(చెర్లోపల్లి) మీదుగా వెంటనే కాలువ నిర్మాణము చేపట్టి వయా జాజి కొండ మీదుగా పుట్లూరు చెరువుకు నీరు వదిలేలా పనులు చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకులు ఎంఎల్ఏ గారికి విజ్ఞప్తి చేయడము జరుగుతున్నది. ఇలా చేయడము వలన సమయం,నీరు వృధా కాదు అని తెలియచేయడం జరుగుతున్నది. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు రామ్మోహన్, లొమాడ రాము, రామిరెడ్డీ , గురజాల రాజశేఖర్ రెడ్డి,నరసింహా రెడ్డి,మధుసూధన్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూకబ్జాదారుల ఆక్రమణల్లోని 1200 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని, పేదలకు పంచాలి: వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

### -ఆక్రమించిన ప్రభుత్వ భూమిలో ఎర్రజెండాలు నాటిన వ్యవసాయ కార్మిక సంఘం



ప్రజాభూమి పోరుమామిళ్ల : రాజకీయ పలుకుబడితో భూకబ్జాదారులు అక్రమంగా ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను తక్షణమే స్వాధీనం చేసుకుని, భూమి లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ), తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకుల దౌర్జన్య పూరిత ఆక్రమణలకు వ్యతిరేకంగా శనివారం ఉదయం కాశినాయన మండల పరిధిలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉధృత భూపోరాటం నిర్వహించారు. నాయనపల్లె, వరికుంట్ల గ్రామాలకు చెందిన వందలాది మంది పేదలు, వ్యవసాయ కార్మికులు ఎర్రజెండాలు చేతబూని ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ పోరాట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎం. బడి పోలయ్య మాట్లాడుతూ.. కాశినాయన మండల పరిధిలోని నాయనపల్లె రెవెన్యూ పొలం సర్వే నెంబర్లు 129, 130, 131, 219, 217లలో ఉన్న దాదాపు 1200 ఎకరాల విలువైన ప్రభుత్వ భూములను అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కొందరు రాజకీయ నాయకులు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దశాబ్దాలుగా ఆ భూములను నమ్ముకుని సాగు చేసుకుంటున్న పేదలను అన్యాయంగా, బలవంతంగా బయటకు నెట్టేసి ఈ భూములను హస్తగతం చేసుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లకు పైగా గడుస్తున్నప్పటికీ, ఈ భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవడంలో కానీ, ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడంలో కానీ తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని వారు విమర్శించారు. వరికుంట, నాయనపల్లె గ్రామాలకు చెందిన పేదలు తమకు న్యాయం చేయాలని కోరుతూ గతంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ), ఆర్డీఓతో పాటు కాశినాయన మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట పలుమార్లు నిరాహార దీక్షలు, ధర్నాలు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం, రెవెన్యూ అధికారులు కబ్జాదారులకు కొమ్ముకాస్తూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. అధికారుల నిర్లక్ష్య వైఖరితో విసిగిపోయిన నిరుపేదలకు గత్యంతరం లేని పరిస్థితిలోనే వ్యవసాయ కార్మిక సంఘం అండతో ఈ భూపోరాటానికి శ్రీకారం చుట్టాల్సి వచ్చిందని నాయకులు స్పష్టం చేశారు. స్థానిక రెవెన్యూ అధికారులు, ఆర్డీఓ తక్షణమే స్పందించి సర్వే నెంబర్ల వారీగా ఆక్రమణలను తొలగించాలని డిమాండ్ చేశారు. నిరుపేద కుటుంబాలైన నాయనపల్లె, వరికుంట్ల గ్రామ ప్రజలకు ఒక్కో కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున భూమిని పంపిణీ చేసి, సాగు హక్కులు కల్పించాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి భూపంపిణీ చేపట్టకపోతే రాబోయే రోజుల్లో ఈ భూపోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వరికుంట్ల బాబు, నాయకులు ప్రభాకర్, లక్ష్మయ్య, దాస్, హుస్సేన్, పీరయ్యతో పాటు నాయనపల్లె, వరికుంట్ల గ్రామాల వ్యవసాయ కార్మికులు, నిరుపేద మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కబ్జాదారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ఇది ఎండిన పంట మాత్రమే కాదు...

### కళ్లముందె ఎండిపోతున్న రైతు ఆశ." -మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్.



ప్రజా భూమి శింగనమల

శింగనమల : సకాలంలో కాలువలకు నీళ్లు రాక, తీవ్ర వర్షాభావ పరిస్థితుల లో నీళ్లు లేక ఎండిపోయిన పంట పొలాలను రైతులు, నాయకులు లతో సందర్శించారు అలాగే పొలం లోనే రైతు సభను నిర్వహించారు. అందులో రైతులు తమ బాధలను, రైతులు పడుతున్న కష్టాలను సమన్వకర్త తో చెప్పుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సాకే శైలజనాథ్ మాట్లాడుతూ... ఇవాళ శింగనమల మండలంలోని,నాగులగుడ్డం,వెస్ట్ నరసాపురం, సోదనపల్లి, నరసాపురం గ్రామాల్లో పర్యటించాం. ఇక్కడ రైతుల పరిస్థితి చూస్తే చాలా బాధగా ఉంది. నీళ్లు లేక పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయి. రైతులు అప్పులు చేసి విత్తనాలు, ఎరువులు, మందులు పెట్టారు. పంట చేతికొచ్చే సమయంలో నీళ్లు లేక ఇలా ఎండిపోతుంటే వాళ్ల పరిస్థితి ఏలా ఉంటుందో ఒక్కసారి ఆలోచన చెయ్యండి. ఇక్కడ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. రైతు ఎంత బాధపడుతున్నాడో మేముప్రత్యక్షంగా చూశాం. నేను 4 ఎకరాలు మొక్క జొన్న సాగు చేసాను, ఎకరాకు 30 వేల రూపాయలు వచ్చినది. బోర్లు పూర్తిగా అడుకంటి పోయాయి. పంటలు ఎండిపోవడం వలన ఆర్థికంగా చాలా ఇబ్బందిగా ఉన్నాయని, ప్రభుత్వం మమ్ములను ఆదుకోవాలని కోరుతున్నాము అని అన్నారు. ప్రభుత్వ అధికారులు చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా పలితం లేదన్నారు.

వేరుశనగ రైతు సుంకర వీరాంజనేయులు మాట్లాడుతూ... నేను 10 ఎకరాలు వేరుశనగ పంట సాగు చేశాను. ఎకరాకు 35 వేల రూపాయలు పెట్టుబడి వచ్చింది. కానీ వర్షాలు లేక , కాలువలకు నీరు రాక పంట పూర్తిగా ఎండిపోయింది. కుటుంబ పోషణ కష్టంగా ఉన్నా అప్పులు చేసి మరి పంటలు సాగు చేసాము. తక్షణం ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాము అని అన్నారు. చీని రైతు చిట్యాల బాలు మాట్లాడుతూ... నేను 5 ఎకరాల చీని తోటను సాగు చేస్తున్నాను. కాలువలకు నీళ్లు లేక బోర్లు అడుగంటు పోయి చీని చెట్లు మొత్తం ఎండిపోయినయి. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంట సాగు చేస్తే చివరకు అప్పులే మిగిలాయి. ఈ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరుతున్నా ము. రైతు గట్టు నాయక్ మాట్లాడుతూ... మది నాగులగూడం తండా. నాలుగు ఎకరాలలో చీని తోటను సాగు చేస్తే బోర్లలో నీరు అడుగంటిపోయి కాపు కొచ్చినప్పుడు చెట్లు పూర్తిగా ఎండిపోయాయి. ఎకరాకు లక్షకు పైగా పెట్టుబడి వచ్చినది. అప్పులు చేసి పంటలు సాగు చేస్తే కనీసం పెట్టుబడి కూడా తిరిగి వచ్చేలా లేదు, ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందడం లేదు. ఇప్పుడు కనీసం ఊర్లో తాగడానికి కూడా నీళ్ళు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పరంధామ రెడ్డి, బొమ్మన శ్రీరాంరెడ్డి, వంశీ గోకుల రెడ్డి, కంచి రెడ్డి భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు నాయక్, గురు మూర్తి రెడ్డి, భాస్కర్ రెడ్డి, మధు సుధన్ రెడ్డి, ఎన్ వి నారాయణ, మంత్రి ఆంజనేయులు, జగన్ మోహన్ రెడ్డి, బండి శ్రీనివాసులు, శివమ్మ, వెంకటరాముడు, రమాదేవి, సరస్వతమ్మ, లక్ష్మీదేవి, సత్యాలు, శంకర్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి, రాజు, విజయ్ కుమార్, తిరుపతయ్య, వెంకట నారాయణ, కోటిరెడ్డి, బాలకృష్ణ, అబ్దుల్లా, ఆలీ, గోపాల్, వీరాంజి, చెన్నారెడ్డి, నాగన్న, శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# దర్గా దారికి వెలుగులు..

### -ఎమ్మెల్యే బాలకృష్ణ చొరవతో విద్యుత్ స్తంభాల ఏర్పాటు -సొంత నిధులతో దీపాలు ఏర్పాటు చేస్తానన్న మాజీ సర్పంచ్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

లేపాక్షి మండలం మలిరెడ్డిపల్లి ప్రధాన రహదారి నుంచి శ్రీ హజరత్ పీర్ భక్తర్ వలి దర్గా వరకు రాత్రివేళల్లో చీకటితో భక్తులు ఇబ్బందులు పడుతున్న సమస్యకు పరిష్కారం లభిస్తోంది. దర్గా కమిటీ నిర్వాహకులు సమస్యను స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి విద్యుత్ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని తన వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీలను ఆదేశించారు. వారి సూచనల మేరకు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టగా శనివారం విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. మలిరెడ్డిపల్లి ప్రధాన రహదారి నుంచి దర్గా వరకు విద్యుత్ దీపాలు లేకపోవడంతో రాత్రి సమయంలో ఉరుసు ఉత్సవాలకు వచ్చే భక్తులు, స్థానికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దర్గా కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఉరుసు సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు రాత్రి వేళల్లో దర్గాకు రాకపోకలు సాగించాల్సి ఉండటంతో చీకటి సమస్యను పరిష్కరించాలని కోరారు. స్పందించిన బాలకృష్ణ విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని తన వ్యక్తిగత కార్యదర్శులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు పనులు ప్రారంభించారు. విద్యుత్ శాఖ నిర్మాణ విభాగం ఇంజినీర్ షేక్ అబ్దుల్ రహీం పనులను పరిశీలిస్తూ మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచనల మేరకు ఆర్డీఎస్ పథకంలో భాగంగా మలిరెడ్డిపల్లి నుంచి దర్గా వరకు దాదాపు 20 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఇదిలా ఉండగా పూలకుంట మాజీ సర్పంచ్, తెలుగు యువత నాయకులు పూలకుంట మంజునాథ్ విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులను పరిశీలించారు.

**సొంత నిధులతో దీపాలు ఏర్పాటు**

ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్ఫూర్తితో పూలకుంట మాజీ సర్పంచ్, తెలుగు యువత నాయకుడు పూలకుంట మంజునాథ్ దర్గా మార్గంలోని విద్యుత్ పనులను పరిశీలించారు. మలిరెడ్డిపల్లి నుంచి దర్గా వరకు భక్తుల సౌకర్యార్థం అవసరమైన విద్యుత్ దీపాలను తన సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. ఉరుసు ఉత్సవాల సందర్భంగా రాత్రివేళల్లో పెద్ద సంఖ్యలో భక్తులు దర్గాకు వచ్చే నేపథ్యంలో మార్గమంతా వెలుగులు ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కాగా దర్గా మార్గంలో విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు దర్గా కమిటీ అధ్యక్షులు మక్తియార్, మహమ్మద్ షరీఫ్, మహబూబ్ దౌలా కృతజ్ఞతలు తెలిపారు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే అధికారులను ఆదేశించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. బాలకృష్ణ స్ఫూర్తితో భక్తుల సౌకర్యార్థం సొంత నిధులతో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన పూలకుంట మంజునాథ్‌కు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దర్గా ఉరుసు ఉత్సవాల నేపథ్యంలో విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి రావడం భక్తులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు.

# థీమ్ - అంగన్వాడి కేంద్రాల్లో తాజా వేడి భోజనం గురించి తల్లులకు అవగాహన -ప్రాజెక్ట్ డైరెక్టర్ షాజిదా బేగం




ప్రజా భూమి శింగనమల

9వ జాతీయ పోషణ మాసం సందర్భంగా 19 వ తేదీ ప్రాజెక్ట్ డైరెక్టర్ షాజిదా బేగం ఆకులేడు గ్రామం అంగన్వాడీ కేంద్రం ని సందర్శించడం జరిగింది థీమ్ - అంగన్వాడి కేంద్రాల్లో తాజా వేడి భోజనం గురించి తల్లులకు అవగాహన అంగన్వాడీ కేంద్రాల్లో తాజా వేడి భోజనం మరియు ప్రీ-స్కూల్ హాజరు

తల్లులకు అవగాహన సందేశం తల్లులకు,

మీ చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలతో పాటు వారి మానసిక, శారీరక సామాజిక అభివృద్ధికి ప్రీ-స్కూల్ విద్య ఎంతో అవసరం. అందువల్ల 3--6 సంవత్సరాల పిల్లలను ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రానికి పంపించండి.

అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఆటలు, పాటలు, కథలు, అభ్యాస కార్యక్రమాల ద్వారా పాఠశాల విద్యకు ముందస్తు సిద్ధత కల్పించడంతో పాటు, వారి వయస్సుకు అనుగుణంగా తాజా వేడి పోషకాహారం అందించబడుతుంది.

తల్లులు,గుర్తుంచుకోవాల్సిన విషయాలు 3--6 సంవత్సరాల పిల్లలను ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రానికి,పంపాలి.అంగన్వాడీ కేంద్రంలో అందించే తాజా వేడి భోజనాన్ని పిల్లలు తప్పకుండా తీసుకునేలా చూడాలి.గుడ్డు, పాలు మరియు ఇతర పోషకాహార పదార్థాలను పిల్లలకు క్రమం తప్పకుండా అందించాలి. ఇంట్లో కూడా ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, చిరుధాన్యాలు వంటి వైవిధ్యమైన ఆహారం ఇవ్వాలి.భోజనం ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రత పాటించడం అలవాటు చేయాలి.అంగన్వాడీలో నిర్వహించే ఆటలు, పాటలు, కథలు మరియు ఇతర ప్రీ-స్కూల్ కార్యకలాపాలు పిల్లల నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచుతాయి.తల్లులు అంగన్వాడీ కార్యకర్తతో నిరంతరం సంప్రదిస్తూ పిల్లల ఎదుగుదల, హాజరు మరియు అభివృద్ధిని తెలుసుకోవాలి.

పిల్లలను అప్పుడప్పుడు మాత్రమే కాకుండా ప్రతిరోజూ అంగన్వాడీకి పంపించడం ద్వారా నిరంతర అభ్యాసం మరియు మంచి అలవాట్లు ఏర్పడతాయి.తల్లులకు ప్రత్యేక విజ్ఞప్తి

"నా బిడ్డ -- నా బాధ్యత" అనే భావనతో ప్రతి తల్లి తన 3--6 సంవత్సరాల చిన్నారిని ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రానికి పంపాలి.పిల్లల ప్రీ-స్కూల్ హాజరు పెరిగితే వారి పాఠశాల సిద్ధత, పోషణ మరియు అభివృద్ధి మరింత మెరుగుపడుతుంది.

"ప్రతిరోజూ అంగన్వాడీకి రండి -- ఆడుతూ నేర్చుకోండి -- పోషకాహారం తీసుకోండి -- ఆరోగ్యంగా ఎదగండి." అనే విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది కార్యక్రమం లో సిడిపిఓ చెల్లా లలితమ్మ సూపర్వైజర్ కల్పన ,వాని అంగన్వాడీ కార్యకర్త వనిత మరియు ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# కరువు విపత్తుల నుంచి రైతులను, రైతు కూలీలను ఆదుకోండి

### ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి వినతిపత్రం సమర్పించిన సిపిఐ మండల కార్యదర్శి డి. పెద్దయ్య



ప్రజాభూమి, పుట్లూరు. పుట్లూరు మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలోఅదనపు తరగతి గదులు ప్రారంభం చేయడానికి వచ్చిన శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీకి కరువు విపత్తుల నుంచి రైతులను రైతు కూలీలను ఆదుకోవాలని మండల సిపిఐ సమితి ద్వారా వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి డి, పెద్దయ్య మాట్లాడుతూ! ప్రకృతి విపత్తు సూపర్ ఎలినినో వల్ల మన జిల్లా వ్యాప్తంగా వర్షాలు లేక రైతులు ఆర్టికల్చర్ పంటలు, చిని, దానిమ్మ, అరిటి, చామంతి పూలు, ఇలా పంటలన్నీ పూర్తిగా ఎండిపోతున్నాయి ఈ రైతాంగాన్ని ఆదుకోవాలి, వ్యవసాయ కూలీలు పనులు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారికి ఉపాధి హామీ ద్వారా పని దినాలు పెంచి అడిగిన ప్రతి వ్యవసాయ కూలీకి పని కల్పించాలి, అలాగే కరువును జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనంతపురం జిల్లా రైతాంగాన్ని ప్రజలను ఆదుకోవాలి, గ్రామీణ ప్రాంతాల్లో అవసరం ఉన్న ప్రతి గ్రామంలోనూ ఉచిత తాగునీటి సౌకర్యం కల్పించాలి, పశువులకు పశుగ్రాస కేంద్రాలను ఏర్పాటు చేయాలి, రైతులకు అన్ని రకాల బ్యాంకు రుణాలను రద్దు చేయాలి, గ్రామీణ ప్రాంత కూలీలకు ఎలాంటి షరతులు లేకుండా ఉపాధి హామీ పనులను కల్పించాలి. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న సన్నకారు రైతులకు కూలీలకు కరువు పెన్షన్లు ఇవ్వాలి, పంట నష్ట పరిహారం ఇవ్వడంతో పాటు పంటల బీమాను అమలు చేయాలి. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి బాలు, దేవరాజు, నడిపి నారాయణ, మీసాల నారాయణ, ఓబుళపతి పాల్గొన్నారు.

# పక్కీరా రెడ్డి భార్య శశికల ప్రెస్ మీట్ - బీటెక్ రవి ఆరోపణలు అవాస్తవం

**బీటెక్ రవి రాజకీయ లబ్ధి కోసం మా కుటుంబాన్ని లాగొద్దు**

**బండి రాఘవరెడ్డి, బండి వెంగళ రెడ్డిలు మాకు సోదరులు - శశికల**




ప్రజాభూమి, పులివెందుల బీటెక్ రవి రాజకీయ లబ్ధి కోసం తమ కుటుంబాన్ని పావుగా వాడుకోవ ద్దని పక్కీరా రెడ్డి భార్య శశికల విజ్ఞప్తి చేశారు.శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, బండి రాఘవరెడ్డి, బండి వెంగళ రెడ్డి ఇద్దరూ తమకు సోదరులేనని స్పష్టం చేశారు. తమకు ఎవరిపైనా అనుమానం లేదన్నారు.నా భర్తకు మానసిక ఆరోగ్యం బాగోలేదని, అనంతపురంలో చికిత్స తీసుకున్నామని, 2021లో మిస్సింగ్ అయ్యారని తెలిపారు. గుర్తు తెలియని మృతదేహం దొరకడంతో డీఎన్ఏ టెస్టు చేశారని, అది తన భర్తది కాదని తేలిందన్నారు.తోటవద్ద గొడవపడ్డారని,తమకు అక్కడ భూమి ఉందని బీటెక్ రవి చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, తమకు రాఘవరెడ్డి తోట వద్ద ఎలాంటి భూమి లేదని శశికల పేర్కొన్నారు.

# విద్యార్థులకు రక్త గ్రూపుల నిర్ధారణ




ప్రజాభూమి,పులివెందుల విద్యార్థుల్లో ఆరోగ్య అవగాహన, అత్యవసర పరిస్థితుల్లో రక్త గ్రూపుల ప్రాధాన్యతను తెలియ జేసేందుకు పులివెందుల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రక్త గ్రూపుల నిర్ధారణ కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో జంతుశాస్త్ర విభాగం ఇన్‌ఛార్జ్ డాక్టర్ యు. శ్రీనిత ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల నుంచి రక్త నమూనాలను సేకరించి శాస్త్రీయ పద్ధతిలో రక్త గ్రూపులను నిర్ధారించారు.ప్రతి విద్యార్థి తన రక్త గ్రూపు తెలుసుకోవడం అత్యవసరమని, రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వినోదమ్మ, ప్రవళిక, సువర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

### వినాయక నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో

# భక్తుల సందడితో సాగిన వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శనివారం నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గరుగు వీధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వినాయక విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి భక్తుల నామస్మరణ మధ్య నిమజ్జనానికి ఊరేగింపుగా తరలించారు. భక్తులు నృత్యాలు చేస్తూ, గణనాథుడి నామస్మరణతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను ఆయా నిమజ్జన ప్రదేశాలకు తరలించి నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ టి. నరసింహులు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరుణ్ సాయి సిద్దయ్య, హరికృష్ణ, వి.వి. రత్నం, వెంకట శివ, కల్లూరు శివ, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు విజిలెన్స్‌పై అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి,ఉయ్యూరు :

విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్–2026ను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ఉయ్యూరు శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉయ్యూరులోని జడ్పీ హెచ్‌ఎస్ పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ మీట్ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు విజిలెన్స్, నిజాయితీ, సమగ్రత (ఇంటిగ్రిటీ) ప్రాధాన్యతపై అవగా హన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ విజిలెన్స్ ఇన్‌చార్జి బి. హరీష్ మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విజిలెన్స్ ప్రాముఖ్యతను వివ రించారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో నిజాయితీ, నైతిక విలువలను పాటిస్తూ సమగ్ర తను పెంపొందించుకోవాలని సూచించారు. అవినీతి నిరోధక చర్యల్లో విద్యార్థులు, ఉద్యో గులు, ప్రజలు తమవంతు బాధ్యతను నిర్వర్తించాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ సంద ర్భంగా నిర్వ హించిన స్పోర్ట్స్ మీట్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో బహుమతులు అంద జేశారు.ఈ కార్యక్రమంలో గుడివాడ రీజినల్ మేనేజర్ కె. ఆంజనేయులు, జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ప్రిన్సిపల్ టి. నాగేశ్వరరావు, రీజినల్ ఆఫీసర్ శజగదీష్, ఉయ్యూరు బ్రాంచ్ మేనేజర్ కె. భావన పాల్గొన్నారు.



## దింటి మెరకలో ఘనంగా 144వ రక్షణ సైన్యం ఆవిర్భావ దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

అవనిగడ్డ నియోజకవర్గం కోడూరు మండలం శివారు దింటిమేరక గ్రామంలో రక్షణ సైన్యం మందిరము నందు రక్షణ సైన్యం 144వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమాన్ని దింటిమెరకలో దేవుని పరిచర్య చేయుచున్న లెఫ్టినెంట్ డి .జాన్ రాజ్ సి ఓ, ఉష సి ఓ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా డిస్టిక్ ఆఫీసర్స్ మేజర్ ఎం ఎం వి.రత్నం, మేజర్ సునీత ముఖ్య అతిథులుగా విచ్చేసి ఉన్నారు. డిస్టిక్ ఆఫీసర్ మేజర్ ఎం వి రత్నం రక్షణ సైన్యం సమస్త యొక్క ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రక్షణ సైన్యం మందిరములో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు .రక్షణ సైన్యం సమస్త యొక్క ఉద్దేశములను ఆలోచనలను సేవా కార్యక్రమాలను గురించి ప్రజలకు తెలియపరిచారు. అనంతరం దైవ వర్తమానం అందించారు. అనంతరం సేవా కార్యక్రమాల్లో భాగంగా మందిరము నందు ఏర్పాటుచేసిన సమస్త యొక్క జెండాను మేజర్ ఎం.వి రత్నం చేతుల మీదుగా జెండా ను ఆవిష్కరించారు .పేదలకు వృద్ధులకు వితంతులకు నూతన వస్త్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విజయ క్రాంతి డిగ్రీ కాలేజ్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా విజయ క్రాం తి డిగ్రీ కాలేజ్ విద్యార్థులు చల్లపల్లి నాగా యలంక రోడ్ లో బ్రహ్మంగుడి వద్ద నుండి కాసానగర్ జంక్షన్ వరకు రోడ్డు ఇరువైపులా ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు చెత్తను తీసివేయడం జరిగింది. విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్ర మంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## నందం రామారావుకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పరామర్శ

ప్రజాభూమి ప్రతినిధిమచిలీపట్నం:

సీనియర్ జర్నలిస్ట్, ఆంధ్రప్రభ దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్, నవలా రచయిత నందం రామారావును శనివారం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య), టీడీపీ నేత బత్తిన దాసు పరామర్శించారు. నందం రామారావు కుమార్తె పద్మావతి (48) ఇటీవల ఆకస్మికంగా మృతి చెందగా, శోకసంద్రంలో ఉన్న రామారావును వారు పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. పద్మావతి మృతి పట్ల ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆంధ్రప్రభ దినపత్రిక ఆర్‌ఎం పీ.హరిబాబు, కృష్ణాజిల్లా బ్రాంచ్ మేనేజర్ కొండవీటి సురేష్, కృష్ణా బ్యూరో చీఫ్ అంగడాల రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్నం పెద్ద యాదర దళిత కుటుంబం పై దాడి



**పెదయాదరా గ్రామం దళిత కుటుంబానికి జరిగిన దాడికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలి**

**పోనుగుమాటి మాధురి కుటుంబానికి న్యాయం చేయాలి**

మచిలీపట్నం రూరల్ ప్రజాభూమి

మచిలీపట్నం మండలం పెదయాదర గ్రామంలో ఇటీవల దళిత కుటుంబం అగ్రకుల పెత్తందారులు జరిపిన దాడి, పంట ధ్వంసం చేసిన ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నేతలు, అఖిలపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. బుట్టాయిపేట జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ బాధిత కుటుంబం పోనుగుమాటి మాధురి, ఆమె భర్త ఏడుకొండలకు దోషుల కుటుంబాల నుంచి ప్రాణహాని ఉందని పోలీసులు తగిన భద్రత కల్పించడంతో పాటు, గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దోషులపై నాన్ బేయిలబుల్ కు సంబంధించి ఐదు సెక్షన్లు, మరో రెండు సెక్షన్లు జత చేసి కేసు నమోదు చేసినప్పటికీ దోషులు స్వేచ్ఛగా పెదయాదర గ్రామంలో తిరుగుతూ మీ అంతు చూస్తామంటూ బెదిరిస్తున్నారని మాధురి దంపతులు ప్రజాసంఘాల నాయకులు వద్ద వాపోయారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం నారాయణరావు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి రాజేష్ తదితరులు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి పంట నష్ట పరిహారం ఇప్పించడంతో పాటు, సాధ్యమైనంత త్వరగా షార్ట్ షీట్ దాఖలు చేసి దోషులను కఠినంగా శిక్షించేలా పోలీసు అధికారులు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర్నుంచి దళితులపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దొంగతనం కేసుతో సంబంధం లేకపోయినా చీకటి గోపిని విచారణ పేరుతో తీసుకెళ్లి పోలీసులు చిత్రహింసలతో చంపినట్లు నేడు రుజువైందన్నారు. ఇతర పార్టీలు ప్రజా సంఘాలు నేడు గుంటూరులో చీకటి గోపి కుటుంబానికి మద్దతుగా నిలబడ్డాయన్నారు. పెదయాదర లో కూడా దళిత పేట లో నివసించే ప్రజలందరూ ఐకమత్యంగా ఉండి అండగా నిలబడితే ఎవరు ఏమీ చేయలేరు అన్నారు. బాధిత కుటుంబం ఊరికి కొంచెం దూరంగా ఉండటం వలన దోషుల బెదిరింపులతో మాధురి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారన్నారు. గ్రామస్తులు ఐకమత్యంగా కొన్నాళ్లపాటు మాధురి కుటుంబానికి రాత్రిపూట అండగా ఉంటూ వారి ఇంటి వద్ద బస చేయాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కు సంబంధించి ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారం కూడా త్వరితగతిన మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రముఖ న్యాయవాది కే వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ కేసులో బాధితులు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, రాజీ లకు పోకుండా ఉంటే దోషులకు కఠినంగా శిక్ష పడుతుంది అన్నారు. అవసరమైతే ఉచితంగా న్యాయసహాయం అందిస్తానని రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి చంద్రశేఖర్, బహుజన సమాజ్ పార్టీ నుంచి ఎస్.బాలాజీ, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు కొడాలి శర్మ, సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్లెం వెంకటేశ్వరావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, జిల్లా కమిటీ సభ్యులు టి చంద్రపాల్, అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం జిల్లా అధ్యక్షురాలు చిరువోలు విజయలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పవన్, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు రేమల్లె శరత్ బాబు, పట్టణ అధ్యక్షుల మిరియాల ఆనంద్ బెనర్జీ, సీఐటీయూ మచిలీపట్నం కన్వీనర్ చిరువోలు జయరావు, బాధిత కుటుంబానికి చెందిన పోనుగుమాటి మాధురి, ఏడుకొండలు పెదయాదార గ్రామానికి చెందిన కంచర్లపల్లి సుధారాణి, లింగం సుబ్బారావు, సిహెచ్ రామకృష్ణ తదితరులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం ముగిసిన అనంతరం ప్రజాసంఘాల నేతలు బాధితులను కూడ పెట్టుకుని మచిలీపట్నం డిఎస్పి శ్రీనివాసరావును కలిసి దోషులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నిర్మల హైస్కూల్‌లో ఘనంగా 50వ సైన్స్ ఫెయిర్

**విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనను పెంపొందించేందుకు ప్రదర్శనలు**

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

మచిలీపట్నంలోని నిర్మల హైస్కూల్‌లో 50వ సైన్స్ ఫెయిర్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు, NFSA బృందం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కృష్ణా జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలు, సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు.విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు పరిశీలన, పరిశోధన, సృజనాత్మక ఆలోచనా విధానాన్ని ప్రోత్సహించేందుకు సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. విద్యార్థులు తమ ప్రాజెక్టుల పనితీరు, వాటి ఉపయోగాలు, శాస్త్రీయ అంశాలను అతిథులకు వివరించారు. ప్రదర్శనలను పరిశీలించిన అతిథులు విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం సిస్టర్ సుధా సూసై మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పాఠ్యపుస్తక పరిజ్ఞానంతో పాటు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం తమ లక్ష్యమని తెలిపారు. సైన్స్ ఫెయిర్ వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు తమ ఆలోచనలను ఆచరణలో పెట్టే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. 50వ సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ప్రాజెక్టులు, శాస్త్రీయ నమూనాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ అడిషనల్ జనరల్ మేనేజర్ ఏ.ఈ. శ్రీనివాసరావు, నిర్మల ఇన్‌స్టిట్యూషన్స్ కౌన్సిలర్ రెవ. సిస్టర్ గిబి ఆంటోనీ, ఎంటీఎం పారిష్ ప్రీస్ట్ ఫాదర్ బి. ఆనంద్ బాబు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాభిమానులు పాల్గొని సైన్స్ ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు.





## బ్రాహ్మణ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**అర్చకుల గౌరవం పెంచి.. పారితోషికాలకు ప్రాధాన్యత ఇచ్చిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానిదే**

ప్రజాభూమి ప్రతినిధి మచిలీపట్నం

గురజాడ జయంతిని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు చైర్మన్ బుచ్చి రామ్ ప్రసాద్మచిలీపట్నం: ప్రముఖ సాహితీవేత్త, మహనీయుడు గురజాడ అప్పారావు జయంతిని ఈ నెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకునేలా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కె. బుచ్చి రామ్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.మచిలీపట్నంలోని బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణికుమార్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావే శంలో చైర్మన్ బుచ్చి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ, గురజాడ అప్పారావు వంటి మహనీయుడిని స్మరించుకోవడం ప్రతి తెలుగువాడికి గర్వకారణమని అన్నారు. తెలుగు సాహిత్యం, సమాజ చైత న్యానికి గురజాడ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రాహ్మణ సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత లభిస్తోందని చైర్మన్ తెలిపారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అర్చకుల సంక్షేమానికి, వారి సేవలకు తగిన గౌరవం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అర్చకుల పారితోషికం, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఆలయ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న అర్చకుల సేవలను ప్రభుత్వం గుర్తిస్తోం దని తెలిపారు.బ్రాహ్మణుల సంక్షేమం, అర్చకుల గౌరవం, యువతకు విద్య–ఉపాధి అవకాశాలు, ఆర్థిక అభివృద్ధి వంటి అంశాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని బుచ్చి రామ్ ప్రసాద్ అన్నారు. బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ద్వారా సమాజానికి మరింత విస్తృతంగా సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.గురజాడ అప్పారావు జయంతిని రాష్ట్ర ప్రజలందరూ ఘనంగా నిర్వహించి ఆయన సాహితీ, సామాజిక సేవలను స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణికుమార్, మచిలీపట్నం బ్రాహ్మణ సంఘ నాయకులు మోపర్తి సుబ్రహ్మణ్యం, వడ్లమాన్నటి మారుతీ దివాకర్, అంబటిపూడి సుబ్రహ్మణ్యం, నిమ్మగడ్డ శ్రీధర్, ప్రముఖ ఎన్నారై గొర్రెపాటి శ్రీనివాసచంద్ తదితరులు పాల్గొన్నారు.



## పూల వర్షాల నడుమ కొక్కిలిగడ్డలో విక్కుర్తికి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

**విద్యార్థులు, మహిళలను కరచాలనంతో ఆప్యాయంగా పలకరించిన విక్కుర్తి**

**కొక్కిలిగడ్డకు చెందిన టీం తారక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్యను దర్శించుకున్న విక్కుర్తి**





ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ నియోజక వర్గ ఇన్ ఛార్జ్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తరువా త తొలిసారిగా తమ గ్రామానికి వచ్చిన తమ ప్రియతమ నేత విక్కుర్తి వెంకట శ్రీనివాసరావుకు గ్రామస్తులు ప్రేమ, ఆప్యాయతలతో తీన్మార్ వాయిద్యాల నడుమ పూల వర్షాలతో ఘన స్వాగతం పలికిన ఘటన మోపిదేవి మండల పరిధిలోని కొక్కిలిగడ్డ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది.కొక్కిలిగడ్డకు చెం దిన టీం తారక్ తరపున వినాయక చవి తి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో గణపయ్య విగ్రహా న్ని ఏర్పాటు చేసి, పూజలు నిర్వహి స్తున్నారు. విగ్రహ కమిటీ ఆహ్వానం మేరకు విక్కుర్తి శ్రీనివాస్ శనివారం గణనాధున్ని దర్శించుకోవడానికి వచ్చా రు. మాన్యం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ దిడ్ల జానకీ రాంబాబు, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు కేశాని శివుడు ల పర్యవేక్షణలో తొలిసారిగా తమ గ్రామానికి వచ్చిన విక్కుర్తిని తీన్మార్ వాయిద్యాలు, పూల వర్షాల నడుమ మహిళలు మంగళ హారతులు పట్టగా, కాలినడకన వినాయకుని విగ్రహం వద్దకు చేరుకున్నారు. వినాయకునికి భక్తి శ్రద్ధలతో విక్కుర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు విక్కుర్తి శ్రీనివాస్, విక్కుర్తి రాం బాబు సోదరులను ఘనంగా సత్కరించారు.వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధనను విక్కుర్తి ప్రారంభించి, విద్యార్థులకు, గ్రామస్తులకు ఆహార పదార్థాలను స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి స్వయంగా వడ్డించారు.విక్కుర్తి శ్రీనివాస్ కార్యక్రమానికి వచ్చి, వెళ్లేటంత వరకు కార్యక్రమానికి వచ్చిన విద్యార్థులు, మహిళలు, చిన్నారులు, భక్తులను ప్రతి ఒక్కరినీ విక్కుర్తి చిరునవ్వుతో పలకరిస్తూ, కరచాలనం చేయడం విశేషం.కార్యక్రమాలలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నడకుదిటి జనార్ధనరావు, ఎంపీటీసీ సభ్యురాలు దిడ్ల రాణి, సిడిసి మాజీ చైర్మన్ రావి నాగేశ్వరరావు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, పిఎసిఎస్ చైర్మన్ కోనేరు నాగేశ్వరరావు, బొబ్బర్లంక గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొప్పలపూడి జగదీష్, మాజీ ఉప సర్పంచ్ ముమ్మనేని బాబురావు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు కొల్లి మురళీకృష్ణ, కేశాని శ్రీనివాసరావు, కంచర్ల శ్రీనివాసరావు, కేశాని రాజేష్, కేశాని ప్రభాకర్, కేశాని వెంకటరమణ లతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, విద్యార్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

# ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం స్వాధీనం ఏకపక్ష నిర్ణయం.

- నోటీసులిచ్చి అభ్యంతరాలు పరిగణంలోకి తీసుకోవాలి.
- ముందస్తు సమాచారం లేకుండా ఆలయాన్ని ఎలా స్వాధీనం చేసుకున్నారు.
- పత్రికా ముఖంగా అన్నా నోటిఫికేషన్ ఇచ్చారా?
- దేవదాయ శాఖ అధికారులు ఆలయం స్వాధీనంపై స్పష్టత ఇవ్వాలి.
- వైసిపి ఇంచార్జి పిల్లి సూర్య ప్రకాష్.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

ద్రాక్షారామంలో శ్రీ మాణిక్యంబ సమేత భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గల ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం దేవాదాయ శాఖ స్వాధీనంపై దేవాదాయ శాఖ చేపట్టిన చర్యలను వ్యతిరేకిస్తూ రామచంద్రపురం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ తోపాటు పలువురు వైసీపీ నాయకులు తప్పుపట్టారు. ఈ మేరకు శనివారం రామచంద్రపురం పట్టణంలో గల వైయస్సార్సీపీ కార్యాలయం నందు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖకు అప్పగించేందుకు డిప్యూటీ కమిషనర్ ప్రొసీడింగ్స్ జారీ చేయడంపై సమావేశంలో పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఆలయాన్ని స్వాధీనం చేసుకునే ముందు ఆలయ ట్రస్టీలకు కనీసం ముందస్తు సమాచారం ఇవ్వాల్సిన అవసరం లేదా? కనీసం నోటీసులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కనీసం పత్రికా ముఖంగా పేపర్ నోటిఫికేషన్ అయినా ఇచ్చారా? అలాగే ఆలయం ట్రస్టీలకు తమ వాదనను వినిపించే అవకాశం కల్పించారా? అనే విషయాలను దేవదాయ శాఖ అధికారులు స్పష్టం చేయాలని ఈసందర్భంగా కోరారు. ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే ఆలయాన్ని దేవాదాయ శాఖకు అప్పగించే ప్రక్రియ చేపట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దీనిపై దేవాదాయ శాఖ ఇప్పటికైనా స్పష్టమైన సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు. అలాగే రామచంద్రపురం ఎంపీపీ అంబటి భవాని , మాజీ సర్పంచ్ అనిశెట్టి రామకృష్ణ యండమూరి ఈశ్వరరావు తదితరులు మాట్లాడుతూ, ఆలయ స్వాధీన ప్రక్రియలో చట్టపరమైన అన్ని విధివిధానాలను అధికారులు పాటించారా లేదా అనే దానిపై స్పష్టత ఇవ్వాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ దేవాదాయ చట్టంలోని సెక్షన్ 6, 43, 44 మరియు వర్తించే ఇతర నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియను నిర్వహించారా?అని ప్రశ్నించారు. ఆలయ ఆదాయం, నిర్వహణ విధానం, ట్రస్టీల హక్కులు తదితర అంశాలను అధికారులు పూర్తిగా పరిశీలించారా ?అనే ప్రశ్నలకు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సమాధానం చెప్పాలని కోరారు. ఆలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకునే విషయంలో చట్టబద్ధత, పారదర్శకతతో పాటు సహజ న్యాయ సూత్రాలను పాటించారా లేదా అనే అంశంపై ఉన్న సందేహాలను అధికారులు నివృత్తి చేయాలని కోరారు. ట్రస్టీలకు ముందస్తు నోటీసులు ఇచ్చి, వారి అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని, చట్టబద్ధమైన విధివిధానాలను పూర్తిగా పాటించిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని వైసిపి ఇన్చార్జి సూర్యప్రకాష్ , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసందర్భంగా డిమాండ్ చేశారు.

# రైతు సమస్యలపై వైసీపీ ఆరోపణలు నిరాధారం: టీడీపీ

## చంద్రబాబు ముందుచూపుతోనే సాగునీటి సరఫరా - ముత్యాల బాబ్జి.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

రైతు సమస్యలపై వైఎస్సార్‌సీపీ చేస్తున్న విమర్శలకు చిత్తశుద్ధి లేదని, కూటమి ప్రభుత్వం వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తూ రైతులకు అండగా నిలుస్తోందని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి అన్నారు. శనివారం సాయంత్రం కొత్తపేట కాపు కళ్యాణ మండపం వద్ద గ్రామ టీడీపీ అధ్యక్షుడు వాసంశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ, రాష్ట్రంలో పట్టిసీమ, పురుషోత్తంపట్నం, వెలుగొండ వంటి ప్రాజెక్టుల ద్వారా ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సకాలంలో సాగునీరు అందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. యూరియా కొరతపై వస్తున్న ప్రచారం వాస్తవాలకు విరుద్ధమని, రైతు భరోసా కేంద్రాలు, సహకార సంఘాల ద్వారా అవసరమైన మేరకు ఎరువులు అందుబాటులో ఉంచామని చెప్పారు.



ప్రారంభంలో ఒకటి రెండు రోజులు ఏర్పడిన ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి సరఫరాను సక్రమంగా కొనసాగించిందని తెలిపారు. రైతులు వర్షపాతం, సాగునీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలని ప్రభుత్వం ముందుగానే సూచనలు చేస్తోందన్నారు. రీ-స్ట్రక్చర్డ్ వెదర్ బేస్డ్ క్రాప్ ఇన్సూరెన్స్ పథకం ద్వారా రైతులకు రక్షణ కల్పిస్తున్నామని చెప్పారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వరి, కొబ్బరి, కంద, కోకో, కూరగాయలు, పశుగ్రాస పంటలు సాగు చేస్తున్న రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు వర్షాభావ పరిస్థితులపై అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారని తెలిపారు. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు వార్షికంగా రూ.20 వేల సాయం అందించాలనే హామీ అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ధవళేశ్వరం ఆనకట్ట బ్యారేజ్ గేట్ల ఆధునీకరణకు కోట్ల రూపాయలు వెచ్చించి కాలువ చివరి భూముల వరకు నీరు చేరేలా చర్యలు తీసుకుంటోందని వివరించారు. రాష్ట్రంలో కరువు మండలాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలోనే ప్రభుత్వం ప్రకటన చేస్తుందన్న ముఖ్యమంత్రి వ్యాఖ్యలను స్వాగతిస్తున్నామని చెప్పారు.

**ఇసుక, మద్యం ఆరోపణలపై స్పందన**

ఇసుక, మద్యం అంశాలపై వైఎస్సార్‌సీపీ నేతలు చేస్తున్న ఆరోపణలను ముత్యాల బాబ్జి ఖండించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలను విస్మరించి ఇప్పుడు విమర్శలు చేయడం తగదన్నారు. నియోజకవర్గంలో ఎక్కడైనా మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఉంటే అధికారులకు తెలియజేయకుండా కేవలం ఆరోపణలకే పరిమితం కావడం సమంజసం కాదని అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో సానుకూల స్పందన ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కంఠశెట్టి శ్రీనివాసరావు, ధర్నాల రామకృష్ణ, బూసీ భాస్కరరావు, గనిశెట్టి వీరేష్, కడలి భీమేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ, ప్రభుత్వం మరియు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పై వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.

# తెలుగు సాహితీ వనంలో ఆలమూరుది చెరగని చరిత్ర

- ఉషశ్రీ, పోలాప్రగడ, పోతుకూచి వంటి మహోన్నత రచయితలకు పుట్టినిల్లు.
- యువ కవులు సాహితీ పరంపరను కొనసాగించడం అభినందనీయం.
- 'కడిమి పూలు' కవితా సంపుటి ఆవిష్కరణలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

తెలుగు సాహితీ రంగంలో ఆలమూరు గ్రామానికి ప్రత్యేకమైన స్థానం ఉందని, స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే ఎందరో కవులు, మహోన్నత రచయితలకు ఈ గ్రామం పుట్టినిల్లుగా నిలిచిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. నాటి నుంచి కొనసాగుతున్న సాహితీ పరంపరను నేటి యువ కవులు, రచయితలు కొనసాగించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆలమూరు గ్రామానికి చెందిన కవి గొడవర్తి శ్రీనివాస్ రచించిన 'కడిమి పూలు' కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం శనివారం గ్రామ దేవత రావులమ్మ ఆలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముఖ్య అతిథిగా హాజరై కవితా సంపుటిని ఆవిష్కరించారు. ఆలయ అర్చకులు వేదుల లక్ష్మణ శర్మ ఎమ్మెల్యేకు వేదాశీర్వచనం అందించి శేషవస్త్రంతో సత్కరించారు. అనంతరం ఆలమూరు మండల పరిషత్ కార్యాలయంలో 'కడిమి పూలు' కవితా సంపుటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలమూరు గ్రామం ఎన్నో దశాబ్దాలుగా సాహితీ, సాంస్కృతిక రంగాల్లో తనదైన ముద్ర వేసుకుందని అన్నారు. ఉషశ్రీ, పోలాప్రగడ, పోతుకూచి వంటి ప్రముఖ రచయితలతో ఆలమూరుకు ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తుచేశారు.'కడిమి పూలు' అంటే కదంబ పుష్పాలని, పురాణాల్లో కదంబ వనాలకు విశిష్టమైన ప్రాధాన్యం ఉందని ఎమ్మెల్యే వివరించారు. అలాంటి పేరుతో కవితా సంపుటిని తీసుకురావడం ఆనందదాయకమన్నారు. సంపుటిలోని 'ప్రజా రాజధాని అమరావతి', 'కాటన్ దొర', 'మా తల్లి గోదావరి' తదితర కవితలు సామాజిక, చారిత్రక, సాంస్కృతిక అంశాలను ప్రతిబింబిస్తున్నాయని పేర్కొంటూ గొడవర్తి శ్రీనివాస్‌ను అభినందించారు. ఆలమూరులో భవిష్యత్తులో మరిన్ని సాహితీ కార్యక్రమాలు నిర్వహించాలని, కవి గొడవర్తి శ్రీనివాస్ మరిన్ని మంచి రచనలు అందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజు, రచయితలు కృష్ణశ్రీ, డాక్టర్ ర్యాలి శ్రీనివాస్, డాక్టర్ చల్లా రవికుమార్, గౌరీ మల్లిక్, కూటమి నాయకులు, సాహితీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన నిత్యావసర ధరలను తగ్గించాలనీ ర్యాలీ, మానవహారం

ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం.



నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకూ పెరిగి పోతుండటంతో పేద, మధ్యతరగతి కుటుం బాలపై తీవ్ర భారం పడుతోందని, పెరిగిన ధరలను వెంటనే తగ్గించి రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులు అందించాలని ఐద్వా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో శనివారం రేకపల్లి జంక్షన్ నుంచి ర్యాలీ చేసి, మానవహారం నిర్వహించి, అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర నాయకురాలు సిహెచ్.రమణి మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య కుటుంబాలు కనీస ఆహారం కూడా తీసుకోలేని పరిస్థితికి చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశా రు. గుడ్డు ధర రూ.8కు చేరిందని, కందిపప్పు, చింతపండు, వంటనూనె, ఉల్లిపాయలు, కూర గాయల ధరలు పెరగడంతో మహిళలపై ఆర్థిక భారం మరింత పెరిగిందన్నారు. పెరిగిన ధరలను నియంత్రించడంతో పాటు రేషన్ షాపుల ద్వారా 14 రకాల సరుకులను అందించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల కారణంగా మహిళలు పౌష్టికాహారం తీసుకోలేక రక్తహీనత వంటి సమస్యలతో బాధపడుతున్నారని, ప్రభుత్వం వెంటనే ధరల నియంత్రణకు చర్యలు చేపట్టి పేదలకు అందుబాటులో నిత్యావసర సరుకులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కారం లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యురాలు పార్వతి, మండల కార్యదర్శి రమా దేవి, దారమ్మ, పులిబద్రమ్మ, మాజీ సర్పంచ్ గొర్రె శ్రీదేవి, అచ్చమ్మ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ప్రజా సేవకుల తరపున కళారూపాల ప్రచారం (పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఐ.వి.)

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను చైతన్యం చేయడానికి కళారూపాలను ఆయుధంగా ఉపయోగించి, ప్రజానాట్యమండలి పనిచేస్తుందని, పిఎన్ఎం పోలవరం జిల్లా కార్యదర్శి ఐ.వి. అన్నారు. సిహెచ్.సుబ్బారావు అధ్యక్షతన శనివారం జరిగిన వీఆర్పురం మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజా సేవకులుగా ఉండి, నీతి నిజాయితీగా, ప్రజల్లో మమేకమై పని చేస్తున్నటు వంటి నిస్వార్థపరులను, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించేందుకు ప్రజానాట్యమండలి, కళారూపాలు తయారుచేసి ప్రచారం చేస్తుందని, ఐ.వి. ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం మండల కార్యదర్శి సిహెచ్. పవన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు సోయం చినబాబు, ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సభ్యులు కారం కన్నారావు, ఆసు లక్ష్మయ్య, డి.అచ్యుతరావు, సున్నం నరసయ్య, శిరీష, వూకే రాజు, రామ్ చరణ్, సంజయ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




# గ్రామ కార్యదర్శి తల్లి అకాల మరణం పార్టీ శ్రేణులు శ్రద్ధాంజలి ..



ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

మండలంలోని కరకగూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కరక సాంబు తల్లి అకాల మరణం చెందరు ఈ విషయాన్ని తెలుసుకున్న మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి అని ఎల్లవేళలా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు యూనిట్ దాసరి నాగేశ్వరరావు బూత్ ఇంచార్జలు విజయ్ బోడ వెంకటేశ్వర్లు కరక సర్వేశ్వరరావు దన్నూరు శ్రీనివాసరావు తదితరులు వారి భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.

# హసన్ బాధలో అంగన్వాడి పోషణ మాస ఉత్సవాలు.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం హసన్ బాదలో అంగన్వాడీ పోషణ మాసోత్సవాలు 2026 సి.డి.పి.ఓ వి.వి.వరాహలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కన్వీనర్, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని,అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, మహిళలు మరియు చిన్నారుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు.చిన్నారుల ఆరోగ్యం,పోషణ,విద్య, అలాగే గర్భిణీలు, బాలింతలకు అందుతున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.గర్భిణీ స్త్రీలకు,తల్లి పిల్లలకు బాలామృతం,పోషణ ఆహార కిట్లు సతీష్ రావు చేతులమీదుగా అందజేశారు.అంగన్వాడీ సూపర్వైజర్ ఐ.కల్యాణి రిచ్ ప్రోటీన్,పోషణ,మై ప్లేట్ గురించి గర్భిణీ స్త్రీలకు,తల్లులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది పి. చంద్రకళ,కే.లక్ష్మి జ్యోతి, ఎన్.దుర్గజ్యోతి,పి.లక్ష్మి, ఏ.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.ఆరోగ్య సిబ్బంది ఏ.ఎన్.ఎం వెంకటరమణ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించగా ఏం.ఎల్.ఎచ్.పి లిదియా, జీ.ఎం.ఎస్.కే.నాగదేవి, ఆశా వర్కర్లు డి.పుష్పలత, పి.నాగలక్ష్మి ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి అనుభవంతో విద్యార్థుల్లో నైపుణ్య వికాసం




ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

జెడ్పీహెచ్ఎస్ గుటాల పాఠశాలలో రిటైల్, ఎలక్ట్రానిక్స్ వృత్తి విద్యా కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించేందుకు పారిశ్రామిక సందర్శన నిర్వహించారు. వొకేషనల్ ఉపాధ్యాయులు టి. లక్ష్మీ ప్రసన్న (ఎలక్ట్రానిక్స్), రవితేజ (రిటైల్) ఆధ్వర్యంలో విద్యార్థులను తాడిపూడి ఎత్తిపోతల పథకం, తాళ్లపూడి విక్టరీ బజార్‌కు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాఠ్యాంశాలకు సంబంధించిన అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించి, పరిశ్రమలు, వాణిజ్య రంగాల్లో అనుసరించే విధానాలపై అవగాహన పొందారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు సహకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. చంద్రశేఖర్, కోరాడ రాజరాజేశ్వరి ప్రోత్సాహం అందించగా, తెలుగు ఉపాధ్యాయులు రాజు, హిందీ ఉపాధ్యాయురాలు, స్కౌట్స్ అండ్ గైడ్స్ కెప్టెన్ పి. జయకుమారి సహకరించారు.విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు ప్రత్యక్ష అనుభవం, ప్రాక్టికల్ జ్ఞానం అందించే లక్ష్యంతో ఈ పారిశ్రామిక సందర్శన నిర్వహించినట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు.

# వడ్డిగూడెం వద్ద సాంప్రదాయంగా గణేశుని నిమజ్జన కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.



వడ్డిగూడెం గ్రామంలోని సాయిబాబా ఆలయం వద్ద ప్రతిష్టించిన విఘ్నేశ్వరునికి పూజలు చేసి శనివారం ఆ విగ్రహాన్ని భక్తులు సాంప్రదాయ బద్దంగా గణేశుని పాటలతో భజన పాటలు ఊరే గింపు నిర్వహించి అనంతరం శబరి గోదావరి సంఘము తీరం వద్ద నిమజ్జనం చేశారు. వినా యక చవితి నవరాత్రుల ముగింపుకు సూచికగా ఈ వేడుకను అత్యంత భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. స్వామివారికి ఇష్టమైన కుడుములు, మోదకాలు, పండ్లు నివేదించి, కర్పూర హారతి ఇచ్చారు. నవరాత్రులలో పూజ వేళ ఏవైనా తప్పులు దొర్లి ఉంటే క్షమించమని, మళ్లీ వచ్చే ఏడాది తమ విధికి రావాలని స్వామిని వేడుకన్నారు. పూజ పూర్తయిన తర్వాత, విగ్రహాన్ని ఉన్న స్థానం నుండి కొద్దిగా కదిలించి, స్వామివారికి వీడ్కోలు పలికే ప్రక్రియకు ఆరంభం చేసి, విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకువెళ్లే ముందు ఒక శుభ్రమైన వస్త్రంలో కొద్దిగా బియ్యం, బెల్లం, కాయిన్స్ (చిల్లర డబ్బులు) కట్టి స్వామివారి చెంత ఉంచారు. దీనిని ప్రయాణ ఖర్చుల (పొత్తం) రూపంలో భక్తులు భావిస్తారు. గణపతి బప్పా మోరియా, అగ్లే బరస్ తూ జల్దీ ఆ" (గణేశుడా.. వచ్చే ఏడాది మళ్లీ త్వరగా రా) అంటూ మంగళవాయిద్యాలు, భజన పాటాలతో ఊరేగింపుగా ఎంతో భక్తి శ్రద్ధలతో నిమజ్జన స్థలానికి రిక్షాను అందంగా అలంకరించి స్వామివారిని రిక్షా పై తీసుకువెళ్ళి నిమజ్జనం చేశారు.

ప్రజాభూమి

జనరల్ 14

ఆదివారం 20 సెప్టెంబరు 2026

# నిబంధనల మేరకే నూతన పింఛన్ల మంజూరు

**అర్హతల పరిశీలనలో ఎలాంటి ఉల్లంఘనలకు తావివ్వరాదు**
**అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు**
**...జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**

**ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ రూరల్:**



జిల్లాలో నూతనంగా దరఖాస్తు చేసుకున్న పింఛన్లను ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశిత అర్హతల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన వారికి మాత్రమే పింఛన్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు.విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు--2 కార్యాలయం నందు శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ నూతన పింఛన్లకు సంబంధించిన ఆన్లైన్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. దరఖాస్తుల నమోదు, అర్హతల పరిశీలన, సంబంధిత వివరాల నమోదు తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ, నూతన పింఛన్ల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తును నిర్దేశిత అర్హతలు, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుదారుల అర్హతలను సంబంధిత రికార్డులు, అందుబాటులో ఉన్న సమాచారంతో సరిచూసిన అనంతరం మాత్రమే తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. అర్హత లేని వ్యక్తులకు పింఛన్లు మంజూరు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అదే సమయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రయోజనాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పింఛన్ల మంజూరు ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనలను, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి ఉల్లంఘనలకు తావివ్వరాదని స్పష్టం చేశారు. నూతన పింఛన్లకు సంబంధించి సెప్టెంబర్ 21వ తేదీలోగా భౌతిక పరిశీలనను పూర్తి చేయాలని, అలాగే సెప్టెంబర్ 24వ తేదీలోగా తదుపరి ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువుల్లో ప్రక్రియ పూర్తయ్యేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పింఛన్ల మంజూరు ప్రక్రియలో పారదర్శకత, నిబంధనల అమలు, అర్హతల ఖచ్చితమైన నిర్ధారణకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో నిర్వహించే భౌతిక పరిశీలనను బాధ్యతాయుతంగా చేపట్టి, వాస్తవ పరిస్థితులను నిర్ధారించిన అనంతరం మాత్రమే తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారి కె ఆర్ ఎస్ ఆర్ రవికుమార్, పంచాయతీ కార్యదర్శి, ఆధార్ కోఆర్డినేటర్, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియాతో మహిళా ఉత్పత్తులకు విస్తృత మార్కెట్

**డిజిటల్ మార్కెటింగ్‌పై మహిళలకు అవగాహన కల్పించాలి**
**తీసుకోవాల్సిన జాగ్రత్తలు పైనా అప్రమత్తం చేయాలి**
**డీఆర్డీఏ సిబ్బందికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచన**
**ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ**



స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేస్తున్న ఉత్పత్తులకు విస్తృత మార్కెట్‌ను కల్పించడంతో పాటు, వారిలోని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను డిజిటల్ మార్కెటింగ్ వైపు ప్రోత్సహించేందుకు సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని డీఆర్డీఏ సిబ్బందికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. శనివారం ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి రైజ్ కేంద్రంలో 100 మంది డీఆర్డీఏ సిబ్బందికి సోషల్ మీడియా వినియోగం, డిజిటల్ మార్కెటింగ్‌పై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమంలో డా. ఎన్. అపర్ణ రామకృష్ణరావు (ప్రాజెక్ట్ హెడ్, ఎక్స్ ఎల్ ఆర్ ఐబి సీజీఈఐఎల్, న్యూఢిల్లీ), ఎం.శ్రావణి పాల్గొని సోషల్ మీడియాపై 360 డిగ్రీల కోణంలో అవగాహన కల్పించారు.



కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేస్తున్న ఆహార ఉత్పత్తులు, హస్తకళలు, సంప్రదాయ ఉత్పత్తులు, ఇతర వస్తువులను సోషల్ మీడియా వేదికల ద్వారా వినియోగదారులకు చేరువ చేయడం ద్వారా వారి వ్యాపార పరిధిని పెంచుకునే అవకాశం ఉందని... ఈ నేపథ్యంలో ఉత్పత్తుల నాణ్యత, ప్యాకేజింగ్, ఫొటోగ్రఫీ, ఉత్పత్తి వివరాల ప్రచారం, వినియోగదారులతో నేరుగా అనుసంధానం వంటి అంశాలపై డిజిటల్ వేదికలను వినియోగించుకునే విధానం పై మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు.

క్షేత్రస్థాయి సిబ్బందే డిజిటల్ మార్పుకు వారధి: శిక్షణ పొందిన సిబ్బంది కేవలం సోషల్ మీడియా వినియోగంపై అవగాహన కల్పించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో మహిళా సంఘాలతో కలిసి పనిచేస్తూ వారి ఉత్పత్తులను డిజిటల్ వేదికలపై ఎలా పరిచయం చేయాలి, వినియోగదారులను ఎలా చేరుకోవాలి, వ్యాపారాన్ని ఎలా విస్తరించుకోవాలి అనే అంశాలపై మార్గనిర్దేశం చేయాలన్నారు. ఈ క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పైనా అప్రమత్తం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు తమ ఉత్పత్తులను స్థానిక మార్కెట్లకే పరిమితం చేయకుండా, విస్తృత వినియోగదారుల వర్గానికి పరిచయం చేసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు అందుతున్న ఆర్థిక, వ్యాపార అవకాశాలకు డిజిటల్ మార్కెటింగ్ మరింత బలం చేకూర్చనుందని.. ఉత్పత్తుల విక్రయాలు పెరగడం ద్వారా మహిళల ఆదాయ అవకాశాలు మెరుగుపడటంతో పాటు, స్థానిక స్థాయిలో చిన్నతరహా వ్యాపారాలు అభివృద్ధి చెందేందుకు ఇది దోహదపడనుందన్నారు.
కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

# నందం రామారావును పరామర్శించిన ప్రముఖులు

**ప్రజాభూమి మచిలీపట్నం ప్రతినిధి**



సీనియర్ జర్నలిస్ట్, ఆంధ్రప్రభ దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్, నవలా రచయిత నందం రామారావును పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు శనివారం పరామర్శించారు. ఇటీవల ఆయన కుమార్తె నందం పద్మావతి (48) ఆకస్మికంగా మృతి చెందడంతో తీవ్ర విషాదంలో ఉన్న రామారావు కుటుంబాన్ని పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొనకళ్ల జగన్నాధరావు (బుల్లయ్య), టీడీపీ నేత బత్తిన దాసు రామారావును అయన అల్లుడు కుమ్మరి గుంట రమేష్, రామారావు కుమారుడు శ్రీనివాస్ (దూరదర్శన్) ని పరామర్శించారు. పద్మావతి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.అదేవిధంగా మచిలీపట్నం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) నందం రామారావును పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన వెంట 1వ డివిజన్ ఇన్‌చార్జి జోగి చిరంజీవి, గాజుల భగవాన్ తదితరులు కిట్టు వెంట వచ్చారు . ఈ సందర్భంగా రామారావు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కోరారు.నందం రామారావుతో ఉన్న సుదీర్ఘ జర్నలిస్టు, సాహిత్య అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ పలువురు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. పద్మావతి ఆకస్మిక మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రభ దినపత్రిక ఆర్ఎం పి. హరిబాబు, కృష్ణాజిల్లా బ్రాంచ్ మేనేజర్





కొండవీటి సురేష్, కృష్ణా బ్యూరో చీఫ్ అంగడాల రాంప్రసాద్, జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.





# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**-దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం పట్టణంలో ఆదివారం జరగనున్న వినాయక నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని బందోబస్తుకు కేటాయించిన పోలీసు సిబ్బందికి సూచించారు. శనివారం సాయంత్రం హిందూపురంలోని ఏఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో బందోబస్తు సిబ్బందితో సమావేశం నిర్వహించిన ఎస్పీ నిమజ్జన ఏర్పాట్లు, పోలీసుల విధులు, శాంతిభద్రతల పరిరక్షణపై దిశానిర్దేశం చేశారు. వినాయక నిమజ్జనం సందర్భంగా పట్టణంలో భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రద్దీ ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు, శోభాయాత్ర మార్గాలు, నిమజ్జన ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. విధులకు కేటాయించిన ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. నిమజ్జన బందోబస్తు కోసం 8 మంది డీఎస్పీలు, 33 మంది సీఐలు, 47 మంది ఎస్ఐలు సహా మొత్తం 982 మంది పోలీసు సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. శోభాయాత్ర సాగే మార్గాల్లో రద్దీని నియంత్రించడంతోపాటు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, చిన్న సమస్య కూడా పెద్దదిగా మారకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. వినాయక విగ్రహాల శోభాయాత్ర సందర్భంగా నిర్వాహకులు పోలీసు శాఖ సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ తెలిపారు. శోభాయాత్రలో డీజేలు, అధిక శబ్దం, రెచ్చగొట్టే నినాదాలకు తావులేకుండా చూడాలని సూచించారు. భక్తి, క్రమశిక్షణతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించేలా నిర్వాహకులతో సమన్వయం చేసుకోవాలని సిబ్బందికి చెప్పారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వాహనాల రాకపోకలను నియంత్రించాలని ఎస్పీ ఆదేశించారు. శోభాయాత్ర మార్గాల్లో అవసరమైన చోట్ల బారికేడ్లు ఏర్పాటు చేసి, ప్రజలు, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని సూచించారు. అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గమనించాలని ఆదేశించారు. సామాజిక మాధ్యమాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా, మత విద్వేషాలను రెచ్చగొట్టేలా పోస్టులు, వీడియోలు, సందేశాలు ప్రచారం చేసే వారిపై నిఘా ఉంచాలని తెలిపారు. వదంతులు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు నిమజ్జన కార్యక్రమంలో ఇబ్బందులు పడకుండా పోలీసు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎస్పీ పేర్కొన్నారు. ఎక్కడైనా అవాంఛనీయ పరిస్థితులు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి, పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు తోడ్పడాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ కె.వి. మహేష్, సీఐలు అబ్దుల్ కరీం, ఆంజనేయులు, జనార్దన్, ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు

**- రూ.70 వేలతో గణేష్ లడ్డూను సొంతం చేసుకున్న సింగారెడ్డి వినోద్ రెడ్డి**

**ప్రజాభూమి, వేంపల్లె**



స్థానిక పట్టణంలో గత ఆరు రోజులుగా వినాయక చవితి ఉత్సవాలను భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులు గణనాథున్ని భక్తిశ్రద్ధలతో కొలుస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో మండపాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటుండటంతో పండుగ సందడి నెలకొంది. ఉత్సవాల్లో భాగంగా గాండ్లవీధిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద లడ్డూ వేలం నిర్వహించారు. ఈ వేలంలో సింగారెడ్డి వినోద్ రెడ్డి రూ.70 వేలకు గణేష్ లడ్డూను దక్కించుకున్నారు. లడ్డూ వేలం కార్యక్రమం భక్తులు, స్థానికుల సమక్షంలో పోటాపోటీగా ఉత్సాహ భరితంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సింగారెడ్డి జయరామి రెడ్డి, జయచంద్రా రెడ్డి, జ్యోతిరెడ్డి, రమేష్ రెడ్డి, శివకృష్ణా రెడ్డి(బుజ్జి), ఆదిత్య రెడ్డి, సాయికృష్ణా రెడ్డి, జయశంకర్ రెడ్డి తదితర కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. లడ్డూ వేలంలో పాల్గొని గణేష్ స్వామి ప్రసాదాన్ని సొంతం చేసుకోవడం పట్ల కుటుంబ సభ్యులు, భక్తులు, స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. గణేష్ విగ్రహాలను భక్తులు ప్రత్యేక అలంకరణలతో ఊరేగింపుగా తీసుకెళ్లి నందిపల్లి సమీపంలోని చెరువు వద్ద నిమజ్జనాలు చేశారు. నిమజ్జానాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ టి.నరసింహులు తన సిబ్బందితో కలిసి నిమజ్జనం జరిగే ప్రాంతంలో పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాలు జరిగేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహిస్తూ పోలీసులకు సహకరించాలని సీఐ పలువురు భక్తులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు